అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శనివారం 29-4-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 118 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు | వెల : 6.50

వదల బొమ్మాళీ వదలా..!

- పౌరులపై జాతీయ ఇంటెలిజెన్స్ గ్రిడ్ (నాట్‌గ్రిడ్) నిఘా..!
- కేంద్ర హోంశాఖ డేగ కన్ను..



వివరాలు 2లో



సీఎం సభాస్థలికి నిప్పు

మణిపూర్‌లో ముఖ్యమంత్రి పర్యటనకు ముందే ఘటన

- అడవుల్ని నాశనం చేస్తున్నారంటూ గిరిజనుల ఆగ్రహం
- అదుపు తప్పిన పరిస్థితి.. ఆంక్షలు విధింపు
- ఇంటర్నెట్ సస్పెండ్.. 144 సెక్షన్ అమలు
- బీరెన్ సింగ్ కార్యక్రమం వాయిదా

వివరాలు 5లో



ఫిర్యాదు అందకపోయినా..

ద్వేషపూరిత ప్రసంగాలపై కేసులు నమోదు చేయండి

- రాష్ట్రాలు, యూటీలను ఆదేశించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : దేశంలో ద్వేషపూరిత ప్రసంగాల విషయంలో భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఫిర్యాదు అందకపోయినా.. కేసులు నమోదు చేయాలని ఆయా రాష్ట్రాలను, కేంద్ర పాలిత ప్రాంతాల(యూటీ)ను ఆదేశించింది. ద్వేషపూరిత ప్రసంగాలపై న్యాయస్థానం ...5లో



ఆచరణలోకి ఆకాంక్ష..

తెలంగాణ కొత్త సచివాలయం

- రేపు రాష్ట్ర ప్రజలకు అంకితం
- రూ.1000 కోట్లకు చేరిన వ్యయం..?
- ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వ కొత్త సచివాలయం సాకారమైంది. ఎన్ని అవాంతరాలు ఎదురైనా, కేంద్రంలోని మోడీ సర్కార్ నిరంతరం సహాయ నిరాకరణ చేస్తున్నా అడుగులు తడబడకుండా ముందుకు సాగారు. ప్రజా పరిపాలనా సౌధానికి సీఎం కేసీఆర్ ఊపిరిలూదారు. కొత్త సచివాలయ నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. తన ఆకాంక్షను నేరవేర్చుకున్నారు. రాష్ట్ర గౌరవాన్ని మరింత ఇనుమడింపజేసేలా నిర్మించిన నూతన కార్యక్షేత్రం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. దాదాపు రూ. 1000 కోట్ల వ్యయంతో సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఈ నెల 30న ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా ప్రారంభం కానుంది. అదే రోజు నుంచి కొత్త సచివాలయంలో ప్రభుత్వం పరిపాలన సాగించనుంది. ప్రజలకు ...5లో

వారం రోజుల్లో ఇండ్ల పట్టాల పంపిణీ

ప్రక్రియను పూర్తి చేయండి : మంత్రి వర్గ ఉపసంఘం ఆదేశాలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జీవో నంబర్ 58, 59 కింద ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. వారం రోజుల్లో ప్రక్రియను పూర్తి చేసి మంత్రులు, ఎమ్మెల్యేల ద్వారా పట్టాలను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ...5లో

చిన్న పరిశ్రమలకు

గడ్డుకాలం

చేయూత నివ్వని మోడీ సర్కార్

- కేంద్ర ప్రోత్సాహకాల్లో నిరాశ
- భారీగా ఎంఎస్ఎంఈల రిజిస్ట్రేషన్లు రద్దు



కార్పొరేట్లు కోట్లు కొల్లగొట్టి విదేశాలకు పరారవుతున్నా మోడీ ప్రభుత్వంలో చలనం కనిపించటంలేదు. మేడిన్ ఇండియా,మేకిన్ ఇండియా ఇలా పేర్లు మారుస్తూ కాలాన్ని దాటేస్తోంది. సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమలకు మాత్రం కేంద్రం చేయూత నివ్వటంలేదు. కరోనాకు ముందే కాదు.. కరోనా తర్వాత కూడా చిన్నపరిశ్రమలు మరింతగా చితికిపోతున్నాయి. ఎంతో మేథోశక్తి ఉండి కూడా తమ సంస్థలను నడుపుకోలేక మూసివేసుకోవాల్సిన దుస్థితి. కేంద్రంలోని బీజేపీ సర్కారు ప్రోత్సాహకాల విషయంలో అదిగో..ఇదిగో అంటూ మభ్యపెడుతోంది. యువపారిశ్రామిక వేత్తల్ని నిరాశ పరుస్తోంది. దీంతో.సుమారు 70వేలకు పైనే ఎంఎస్ఎంఈలు రద్దు చేసుకున్నాయి.



హైదరాబాద్ : దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్నాయి. చిన్న పరిశ్రమలను పెద్ద మనస్సుతో చూస్తున్నామని.. భారీగా ప్రోత్సాహకాలు ఇస్తున్నామని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో చెబుతున్న మాటలు నీటి మూటలుగానే మిగులుతోన్నాయి. వెంటాడుతోన్న మందగమనం భయాందోళనలు, ఆర్థిక ఇబ్బందులకు తోడు ప్రభుత్వ ప్రోత్సాహకాలు నిరాశజనకంగా ఉండటంతో వేలాది సంస్థలు మూత పడుతున్నాయి. దేశంలో 6.3 కోట్లకు పైగా మంది ఎంఎస్ఎంఈలపై ఆధారపడి జీవిస్తున్నారు. జీడీపీలో ఈ రంగం దాదాపు 33 శాతం మద్దతును అందిస్తోంది. దేశంలోని మొత్తం శ్రామికశక్తిలో 23 శాతం మందికి ఉపాధిని కల్పిస్తోంది. ఇంత ప్రాధాన్యత కలిగిన ఎంఎస్ఎంఈలకు చేయూత నివ్వకుండా కేంద్ర ప్రభుత్వం మొండి చెయ్యి చూపిస్తోందని పలు గణంకాలు స్పష్టం చేస్తున్నాయి.

ఎంఎస్ఎంఈల రిజిస్ట్రేషన్, ఆర్థిక మద్దతును అందించడానికి వీలుగా కేంద్రం 2020 జులైలో ఉద్యమ్ పోర్టల్‌ను ప్రారంభించింది. ఇది ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ), వస్తు సేవల ...5లో

ఉద్యమ్ పోర్టల్ నుంచి రిజిస్ట్రేషన్ల ఉపసంహరణలు ఆందోళన కలిగించే అంశమని భారత ఎంఎస్ఎంఈ ఫోరమ్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. కార్పొరేట్ కంపెనీలు చిన్న సంస్థలను తొక్కేస్తున్నాయని, ప్రమాదపుటంచునకు

తొక్కేస్తున్న కార్పొరేట్ సంస్థలు



నెట్టివేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాలసీలు పెద్ద కంపెనీలకే అనుకూలంగా ఉన్నాయన్నారు. యూనిట్లు, యాజమాన్యంలో మార్పునకు తోడు ప్రభుత్వం నుంచి పెద్ద ప్రయోజనాలు లేకపోవడంతో అనేక సంస్థలు తమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసుకుంటున్నాయని ప్రైమస్ పార్ట్‌నర్స్ కో-ఫౌండర్ కనిష్క్ మహేశ్వరి పేర్కొన్నారు. సమస్యలను గుర్తించి ఈ రంగాన్ని అభివృద్ధి చేయడానికి నిర్థిష్ట జోక్యం చాలా అవసరమన్నారు.

బీజేపీ పప్పులుడకవ్

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో కలిసి పని చేస్తాం

- సీట్లపై ఇంకా నిర్థిష్ట నిర్ణయాలు జరగలేదు
- మీడియాతో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రంలో బీజేపీ నిరుత్సాహంలో ఉన్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం నాడిక్కడ హరికిషన్ సింగ్ సుర్జీత్ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో ప్రస్తుత రాజకీయ పరిస్థితి చాలా స్పష్టంగా ఉందని అన్నారు. కొంత ప్రభుత్వ వ్యతిరేకత ఉన్నప్పటికీ బీఆర్ఎస్ ఆధిక్యంలో ఉందని, ప్రధాన ప్రత్యర్థిగా కాంగ్రెస్ రెండో స్థానంలో ఉన్నదని వివరించారు. ఎన్ని వేషాలు వేసినా, ఎన్ని కుట్రలు చేసినా, వందల కోట్ల ఆశలు చూపినా బీజేపీ పెరిగే అవకాశం కనబడటం లేదని అన్నారు. దీంతో బీజేపీ పూర్తిగా నిరుత్సాహంలో ఉందని, ప్రధాని మోడీ, అమిత్ షా, నడ్డా ఎన్ని పర్యటనలు చేసినా ఆశించిన స్థాయిలో బీజేపీలో చేరికలు లేవని అన్నారు. పైగా ఇప్పుడు అసంతృప్తితో బయటకెళ్లే నాయకులు కూడా కాంగ్రెస్, ఇతర పార్టీల్లో చేరుతున్నారే తప్ప, బీజేపీ వైపు చూసే పరిస్థితి లేదని అన్నారు. రాబోయే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో కూడా సీపీఐ(ఎం), సీపీఐలతో కలిసి పని చేస్తానని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారని, అయితే సీట్లు, ఎవరు ఎక్కడ పోటీ చేయాలనేదానిపై నిర్థిష్టంగా నిర్ణయాలు జరగలేదని అన్నారు. సీట్లనేవి ఒకరు ఇచ్చేవి, మరొకరు తీసుకొనేవి కావని, బలా బలాలను బట్టే సీట్ల పంపకం జరుగుతుందని తాము ఆశిస్తున్నామని అన్నారు. అటువంటి అవగాహన తమకు, బీఆర్ఎస్ నేతలకు ఉందని స్పష్టం చేశారు.

సమస్యలు పరిష్కారం కాకపోతే జూన్‌లో పోరాటం

రాష్ట్రంలో బీజేపీకి వ్యతిరేకంగా బీఆర్ఎస్‌తో స్నేహం చేస్తున్నప్పటికీ, పొత్తుకు కూడా అవకాశం ఉన్నప్పటికీ, కొన్ని అంశాల్లో వాగ్ధాన భంగం జరుగుతోందని విమర్శించారు. పోడు ...5లో



నిరుద్యోగుల భవిత ప్రశ్నార్థకం

యువకుల బలిదానాలకు విలువ లేదు

- ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ఇప్పటికే తనపై132 కేసులు : నిరుద్యోగ నిరసన సభలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి

నవతెలంగాణ - నల్లగొండ

ఎన్నికల ముందు ఇచ్చిన నోటిఫికేషన్‌తో కొంత మందికైనా ఉద్యోగాలు వస్తాయని భావిస్తే.. ప్రశ్నపత్రాల లీకేజీలతో నిరుద్యోగుల భవిత ప్రశ్నార్థకమైందని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అమరులైన ...2లో

ఎన్‌ఎఫ్‌పీఈ గుర్తింపురద్దు

రైతుల ఆందోళనకు సాయం చేసినందుకు కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ నిర్ణయం

- బీజేపీ అనుబంధ బీఎంఎస్ ఫిర్యాదుతోనే ఈ చర్యలు
- సంఘాల రద్దును ఖండించిన సీఐటీయూ
- ప్రయివేటీకరణను వ్యతిరేకించినందుకే సంఘాల రద్దు :యూనియన్ నేతలు

వివరాలు 2లో..



మనుధర్మంలో శూద్రుల స్థానమెక్కడ..?

ప్రమాదంలో భారత రాజ్యాంగం
రిజర్వేషన్లకు బీజేపీ ఎసరు

ఆ పార్టీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై దాడులు

ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతున్న మోడీ

ఫూలే, అంబేద్కర్ జన జాతరల సందర్భంగా నవతెలంగాణతో కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ

ముఖాముఖీ

'ఆర్ఎస్ఎస్ డైరెక్షన్‌లో దేశాన్ని పాలిస్తున్న బీజేపీ...బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని తీసుకొచ్చేం దుకు పన్నాగాలు పన్నుతున్నది. కానీ, ఆ మనుధర్మ శాస్త్రంలో శూద్రుల స్థానమెక్కడుందో బీజేపీ పెద్దలు చెప్పగలరా..? ఆ విషయాన్ని సూటిగా చెప్పటానికి వారు జంకుతున్నారు. ఓట్లకు విఘాతం వాటిల్లకుండా సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. డబులింజన్ సర్కార్లు ఇప్పటికే ఆ విధానాలను అమలు చేస్తున్నాయి. దీంతో పలు రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ తరగతులపై నిత్యం దాడులు, అత్యాచారాలు, అఘాయి త్యాలు, లైంగిక వేధింపులు, గృహదహనాలు కొనసాగుతూనే ఉన్నాయి. పురాతన కాలంనాటి ఆచారాలు, అలవాట్లు ఆధునిక కాలంలోనూ ఆచరించా లంటూ బీజేపీ నేతలు, మతోన్మాదులు ఉద్బోది స్తున్నారు. ప్రజలపై ఒత్తిడి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఫూలే, అంబేద్కర్ జయంతుల సందర్భంగా 'మనువాదాన్ని మట్టు బెడదాం.. రాజ్యాంగాన్ని కాపాడుకుందా' మంటూ ఈనెల 15 నుంచి 30 వరకు సామాజిక సంఘాల ఆధ్వర్యంలో జన జాతరలను నిర్వహి స్తున్నారు. ఈ సందర్భంగా నవతెలంగాణ ప్రతినిధి **ఎస్ వెంకన్నకు** కేవీపీఎస్ అధ్యక్షులు **జాన్‌వెస్లీ** ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులోని ముఖ్యంశాలు..



జనజాతర్ల ఉద్దేశం ఏంటి?

మనువాద విధానాలతో సామాజిక న్యాయాన్ని సమాధి చేసేందుకు బీజేపీ పాలకులు ప్రయత్నిస్తున్నారు. రాజ్యాంగ హక్కులను వారు కాలరాస్తున్నారు. మహానుభావులు ఫూలే, అంబేద్కర్ పోరాట స్ఫూర్తికి భిన్నంగా మోడీ సర్కార్ తన విధానాలను అమలు చేస్తున్న నేపథ్యంలో కేవీపీఎస్, గిరిజన సంఘం, వృత్తి సంఘాలు, ఆవాజ్ ఆధ్వర్యంలో ఈనెల 15 నుంచి 30 వరకు జన జాతరలు నిర్వహించా లని నిర్ణయించాం. మనువాద విధానాలను ఎండగట్టడమే ఈ జాతరల ఉద్దేశం. రాజ్యాంగ విలువలను నిర్వీర్యం చేసి, దాని స్థానంలో మనుస్మృతిని ప్రవేశపెట్టేందుకు బీజేపీ ...5లో

ఐ అండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్‌గా

కోరెం అశోక్‌రెడ్డి

రాష్ట్రంలో పలువురు ఐఏఎస్‌ల బదిలీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలశాఖ ప్రత్యేక కమిషనర్‌గా 2014 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి కోరెం అశోక్‌రెడ్డి నియమితులయ్యారు. ఆయన ఇప్పటి వరకూ ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు వద్ద ఓఎస్డీగా సేవలందించారు. ఆయనతోపాటు మరో నలుగురు ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ సీఎస్ శాంతి కుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న బి.గోపీని సీసీఎల్‌ఏ కార్యదర్శిగా, వనపర్తి అదనపు కలెక్టర్ ఆశిశ్ సంగ్వాన్‌ను సీసీఎల్‌ఏ ప్రత్యేక అధికారిగా నియమించారు. ఇప్పటి వరకూ సీసీఎల్‌ఏ కార్యదర్శిగా ఉన్న కే హైమావతి, ప్రత్యేక అధికారి ఎమ్.సత్య శారద దేవీలను జీఏడీకి రిపోర్టు చేయాలంటూ జీవోలో పేర్కొన్నారు.

బిజినెస్

ఎల్ఐసీ కొత్త ఛైర్మన్‌గా సిద్ధార్థ మొహంతి



న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) నూతన ఛైర్మన్‌గా సిద్ధార్థ మొహంతి నియమితులయ్యారు. ఈ దిగ్గజ ప్రభుత్వ రంగ బీమా సంస్థకు ఆయన 2024 జూన్ 29 వరకు సేవలందించనున్నారు. ఆ తర్వాత జూన్ 2025 వరకు ఎల్ఐసీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనగనున్నారు. 2025 జూన్‌లో పదవీ విరమణ చేయనున్నారు. ఎల్ఐసీలో నలుగురు ఎండిల్లో ఒకరైన సిద్ధార్థ మొహంతిని ఇటీవల తాత్కాలిక ఛైర్మన్‌గా నియమించింది. తాజాగా ఆయనకు పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

సిద్ధార్థ ఎల్ఐసిలో చేరక ముందు ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్‌లో ఎండిగా ఉన్నారు. 2021 ఫిబ్రవరిలో ఎల్ఐసిలో ఎండిగా చేరారు. 1985లో ఎల్ఐసి డైరెక్ట్ రిక్రూట్ ఆఫీసర్‌గా తన కెరీర్‌ని ప్రారంభించారు. మూడు దశాబ్దాల నుంచి అనేక హోదాల్లో పని చేసిన విశేష అనుభవం కలిగి ఉన్నారు. పొలిటికల్ సైన్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్. అలాగే న్యాయశాస్త్రంలో పట్టాతో పాటు, బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో పీజీ చేశారు.

మహిళల స్టార్టప్‌లకు బ్రిటానియా మద్దతు



హైదరాబాద్ : బ్రిటానియా మేరీ గోల్డ్ మై స్టార్టప్ సీజన్ 4.0లో 10 మంది మహిళా ఔత్సాహిక వేత్తలకు కోటి రూపాయల సీడ్ ఫండ్‌ను అందించినట్టు ఆ సంస్థ తెలిపింది. మహిళలు వ్యాపారాలను ప్రారంభించేందుకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల సాయం చేసినట్టు పేర్కొంది. ఈ సీజన్‌లో 20 లక్షలకు పైగా ఔత్సాహిక మహిళలు ఆసక్తిని కనబర్చారని తెలిపింది. వ్యాపార నైపుణ్యాల శిక్షణా కార్యక్రమంతో ఇప్పటి వరకు 80,000 మంది సభ్యులకు శిక్షణ ఇచ్చినట్టు వెల్లడించింది.

బీఎల్‌డీసీ ఫ్యాన్లపై ఓరియంట్ దృష్టి



న్యూఢిల్లీ : సికె బిర్లా గ్రూప్‌లో భాగమైన ఓరియెంట్ ఎలక్ట్రిక్ లిమిటెడ్ బీఎల్‌డీసీ టెక్నలాజీ శ్రేణీ ఫ్యాన్ల అమ్మకాలపై అధికంగా దృష్టి కేంద్రీకరించినట్లు ఆ సంస్థ తెలిపింది. వినియోగ దారులకు ఇంధన సామర్థ్యం కలిగిన, అత్యంత అందుబాటు ధరల్లోని పరిష్కారాలను అందించాలనే లక్ష్యంతో వీటిని విడుదల చేసినట్లు పేర్కొంది. సాధారణ ఫ్యాన్లతో పోలిస్తే ఓరియెంట్ యొక్క 5 స్టార్ రేటెడ్ బీఎల్‌డీసీ ఫ్యాన్లు 50 శాతం వరకూ తక్కువ విద్యుత్‌ను వినియోగించుకుంటాయని ఓరియెంట్ ఎలక్ట్రిక్ ఎండీ, సీఈఓ రాజన్ గుప్తా తెలిపారు.

స్విగ్గీలో ప్రతీ ఆర్డర్‌పై అదనపు ఛార్జీ

ముంబయి : ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ ప్రతీ ఆర్డర్‌పై ప్లాట్‌ఫామ్ ఫీజు పేరుతో కొత్తగా అదనపు ఛార్జీ వసూలు చేయాలని నిర్ణయించింది. విలువతో సంబంధం లేకుండా ప్రతి ఆర్డర్‌పై అదనంగా రూ.2 రుసుం వసూలు చేయనుంది. ప్రస్తుతానికి బెంగుళూరు, హైదరాబాద్ నగరాల్లో ఇది అమల్లోకి వచ్చింది. త్వరలోనే ఇతర ప్రాంతాలకూ విస్తరించే అవకాశం ఉందని తెలుస్తోంది. స్విగ్గీ ప్రతీ రోజు 15 లక్షల పైగా ఆర్డర్లను డెలివరీ చేస్తోంది. దీంతో ప్రతీ వినియోగదారుడిపై రూ.2 వసూలు చేసిన రోజుకు అదనంగా రూ.30 లక్షల ఆదాయం సమకూరనుంది. ఫుడ్ డెలివరీలు తగ్గడం, దీర్ఘకాలంలో నగదు నిల్వలు పెంచుకోవడానికి ఈ నిర్ణయం దోహదం చేయనుందని ఆ సంస్థ భావిస్తోంది.

నినాదాలు కాదు...విధానాలు మారాలి

- వ్యవసాయ ఉత్పత్తుల సదస్సులో మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న కేంద్ర ప్రభుత్వ హామీ నినాదానికే పరిమితమైందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. కేంద్రం తన విధానాలను మార్చుకోవాలని కోరారు. పంటల మార్కెటింగ్ అనేది రైతులకు ఇబ్బందికరంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం హైదరాబాద్ ఫిక్కీ ఆడిటోరియంలో 'వ్యవసాయ, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి అవకాశాలు–తెలంగాణ' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో మంత్రి మాట్లాడారు. అత్యధిక మందికి ఉపాధి కల్పించే వ్యవసాయ రంగానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. అందుకే సాగునీరు, కరెంటు, రైతుబంధుతో వ్యవసాయరంగానికి అండగా నిలిచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విశ్వవిద్యాలయ వీసీ నీరజా ప్రభాకర్, టీఎస్టీపీసీ జేఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, ఫిక్కీ ప్రెసిడెంట్ అనిల్ అగర్వాల్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మీలా జయదేవ్, వైస్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్ సింఘాల్ తదితరులు ఉన్నారు.

17న షెడ్యూల్ ప్రకారమే లైబ్రరియన్ పరీక్ష : టీఎస్‌పీఎస్సీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ విద్య, సాంకేతిక విద్యలో లైబ్రరియన్ పోస్టుల భర్తీ కోసం వచ్చేనెల 17న కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష (సీబీఆర్టీ) పద్ధతిలో షెడ్యూల్ ప్రకారమే నిర్వహించనున్నట్టు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) స్పష్టం చేసింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యాశాఖ పరిధిలో ఇంటర్ కమిషనరేట్‌లో 40, సాంకేతిక విద్యాశాఖలో 31 కలిపి మొత్తం 71 లైబ్రెరియన్ పోస్టుల భర్తీకి గతేడాది 31న నోటిఫికేషన్‌ను విడుదల సంగతి తెలిసిందే. ఈ పోస్టులకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు ష్ష్ష్.ంజూంష.స్త్రశీఙ.ఱఅ వెబ్‌సైట్ నుంచి పరీక్ష ప్రారంభానికి వారం రోజుల ముందు నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

లాటిన్ అమెరికాలో బలపడుతున్న చైనీస్ యువాన్

బలహీనపడుతున్న అమెరికన్ డాలర్



నెల్లూరు నరసింహారావు

డాలర్, యూరోలపైన ప్రపంచవ్యాప్తంగా విశ్వాసం సన్నగిల్లుతున్న స్థితిలో చైనా నుంచి అర్జెంటీనా చేసుకుంటున్న దిగుమతులకు చేయవలసిన చెల్లింపులను ఆ దేశ యువాన్‌లో చేస్తున్నది. ఈ ఏర్పాటు ఇరు దేశాలకూ లాభసాటిగా ఉంది. అర్జంటీనా అమెరికన్ డాలర్‌ను ఉపయోగించటం మానేసి చైనా నుంచి చేసుకునే దిగుమతులకు యువాన్‌లో చెల్లించటానికి అంగీకరించింది. దేశానికి అవసరమైన సరుకులను, వనరులను దిగుమతి చేసుకోవటానికి యువాన్ నిధులను నిర్వహించవలసి ఉంటుందని అర్జెంటీనా ఆర్థిక మంత్రి సర్గియో టోమస్ మస్సా తెలిపారు. ఏప్రిల్ నెలలోనే చైనా నుంచి చేసుకున్న ఒక బిలియన్ డాలర్ల విలువైన దిగుమతులకు యువాన్‌లో చెల్లించింది అర్జెంటీనా. సగటున నెలకు చైనా నుంచి 790 మిలియన్ డాలర్ల విలువైన సరుకులను అర్జెంటీనా దిగుమతి చేసుకుంటోంది.

ఎంతోకాలంగా చైనా, అర్జెంటీనా దేశాలమధ్య స్నేహ పూర్వక సంబంధాలున్నాయి. గత సంవత్సరం అర్జెంటీనా అధ్యక్షుడు అల్బర్టో ఫెర్నాండెజ్ చైనాలో పర్యటించినప్పుడు ఇరు దేశాలమధ్య ఒక సహకార ఒప్పందం కుదిరింది. పాక్‌లాండ్ దీవులపైన అర్జెంటీనాకు బ్రిటన్‌తో ఘర్షణ జరిగినప్పుడు చైనా అర్జెంటీనాను సమర్థించింది. అర్జెంటీనా 'ఒకే చైనా' నియమానికి మద్దతు పలుకుతోంది. కాబట్టి వాణిజ్యంలో యువాన్‌లో చెల్లింపులు ఇరుదేశాల మధ్య నెలకొన్న స్నేహ సంబంధాలను ప్రతిబింబిస్తున్నాయి.

లాటిన్ అమెరికాలో మెర్కోసుర్‌గా పిలవబడే సదరన్ కామన్ మార్కెట్ దేశాల అంతర్జాతీయ వాణిజ్యంలో బ్రెజిల్ తరువాత అర్జెంటీనా డాలర్‌ను వీడి యువాన్‌లో లావాదేవీలు జరుపుతున్నది. డాలరు మారకపు విలువ నిలకడ లేకుండా కొనసాగుతుండగా యువాన్ ప్రాబల్యం రోజురోజుకూ పెరుగుతున్నది. చారిత్రకంగా అమెరికా రాజకీయాలకు, ఆర్థిక వ్యవస్థకు ఆధీన పాత్రను పోషించిన ఈ మెర్కోసుర్ దేశాలు డాలర్ ఆధిపత్య క్షేత్రం నుంచి బయట పడుతున్నాయి. ఈ గ్రూపులోని మూడు దేశాల జనాభా దాదాపు 30 కోట్లు, ఈ దేశాల స్థూల జాతీయోత్పత్తి 2 ట్రిల్లియన్లు. 2023 మార్చిలో విడుదలైన సమాచారం ప్రకారం 2010లో అసలు మొదలే కాని యువాన్ చెల్లింపుల వ్యవస్థ ఈ ప్రాంత విదేశీ చెల్లింపులలో 48 శాతంగా ఉంది. ఇదే కాలంలో 83శాతంగా వున్న డాలర్ చెల్లింపులు 47 శాతానికి తగ్గిపోయాయి. అర్జెంటీనా అమెరికా డాలర్ ఆధిపత్యం నుంచి బయటపడటం, అమెరికా రాజకీయ ప్రాబల్యం నుంచి బయట పడటం సమాంతరంగా జరుగు తున్నాయి. విదేశీ మారక ద్రవ్య నిధుల లేమి కారణంగా ఏర్పడిన అర్జెంటీనా ఆర్థిక సంక్షోభం అంతర్జాతీయ ద్రవ్యనిధికి చేయవలసిన చెల్లింపులకు సంబంధించిన తగవుతో తీవ్రతరమైంది. అర్జెంటీనా యువాన్‌కు మార టంతో అర్జెంటీనా కేంద్ర బ్యాంకుపై ఒత్తిడి తగ్గింది. దీనితో అర్జెంటీనా ఇక ఏ మాత్రం కీలుబొమ్మగా ఉండదని అమెరికాకు అర్థమౌతుంది. అంతే కాకుండా అంతర్జాతీయ ద్రవ్య నిధితో అర్జెంటీనా తీసు కున్న అప్పును తిరిగి చెల్లించటానికి చేసుకోవల సిన ఒప్పందంపైన జరిగే చర్చల్లో అర్జెంటీనా ఒత్తిడికి గురికావలసిన అవసరం ఉండదు.

> అంతర్జాతీయ ఫైనాన్షియల్ మార్కెట్‌లో చైనీస్ యువాన్ బలంగా ఉంది. చైనీస్ కరెన్సీకి విశ్వసనీయ కరెన్సీగా పేరుంది. 1997లో ఆసియా దేశాలలో ఆర్థిక సంక్షోభం సంభవించినప్పుడు చైనా తన కరెన్సీ విలువను తగ్గించలేదు(డీవ్యాల్యు చెయ్యలేదు). దానితో ఆసియా దేశాలు ఆర్థిక సంక్లిష్టత నుంచి బయటపడటానికి చైనా మద్దతు పలికినట్టయింది. వర్తమానంలో అర్జెంటీనా, చైనా ఆర్థిక వ్యవస్థలు పరస్పర పూర్వకం(కాంప్లిమెంటరీ)గా ఉన్నాయి. ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలు విస్తరిస్తున్నకొద్దీ నిలకడలేని దాలరు మారకపు విలువ ప్రమాదం నుంచి బయటపడటానికి యువాన్ ఉపయోగ పడుతుంది. అదే సమయంలో యువాన్ అంతర్జాతీయ కరణ మరింతగా బలోపేతం అవుతుంది.

ఇలా అర్జెంటీనా తన చెల్లింపులను చైనీస్ యువాన్‌కు మార్చటంవల్ల అమెరికా డాలర్‌పై ఆధార పడటం తగ్గటమే కాదు అప్పు ఇవ్వటానికి అంతర్జాతీయ ద్రవ్యసంస్థ విధించే కఠిన నియమ నిబంధనలలో కూడా గణనీయమైన మార్పు వస్తుంది. రోజురోజుకూ అంతర్జాతీయంగా డాలర్ బలహీనపడుతుండగా అమెరికా ప్రాబల్య ప్రాంతమైన లాటిన్ అమెరికాలో చైనా పెట్టుబడులు పెరుగుతున్నాయి. గత రెండు దశాబ్దాలతో పోలిస్తే రిజర్వ్ కరెన్సీగా డాలర్ 2022లో 10రెట్లు తగ్గింది. దీనికి కారణం వివిధ దేశాలు తమ వాణిజ్య లావాదేవీలను ద్వైపాక్షిక కరెన్సీలలో చేసుకోవటమే. మారకం చేసుకోగలిగిన మొత్తం ప్రపంచ కరెన్సీ రిజర్వులో 2021లో 55 శాతం వున్న డాలర్ వాటా 2022లో 47 శాతానికి తగ్గింది. 2023లో డాలర్ వాటా మరింతగా పతనం అవుతుంది. ఇలా డాలర్ ఆధిపత్య పతనంతో పాటుగా అంతర్జాతీయ రాజకీయాలలో అమెరికా ఆధిపత్యం కూడా పతనం అవుతుంది.

వదల బొమ్మాళీ వదలా..!

జాతీయ ఇంటెలిజెన్స్ గ్రిడ్ (నాట్‌గ్రిడ్) వ్యక్తులపై నిఘా..!

- కేంద్రహోంశాఖ డేగ కన్ను..





రాజకీయ ప్రత్యర్థులను టార్గెట్ చేయటానికి పెగాసెస్ స్పైవేర్‌తో నిఘా పెట్టింది..ఇపుడు దేశ ప్రజలపై నిఘా కోసం ప్రత్యేక టూల్ ను సిద్ధం చేస్తోంది. ఇప్పటికే మత విద్వేష భావాలతో భారత్‌లో విభజన రాజకీయాలకు మోడీ ప్రభుత్వం ఆజ్యం పోస్తోంది. సామాజిక వర్గాలకు చేయూత నిచ్చే ఎన్నో స్వచ్ఛంధసంస్థలకు వచ్చే నిధులనూ ఆపేసింది. ఇంతటితో ఆగకుండా ఇపుడు జనం వేసే ప్రతి అడుగునూ డేగ కన్నులా పసిగట్టాలను కుంటోంది. దీనికోసం కేంద్రహోంశాఖ జాతీయ ఇంటెలిజెన్స్ గ్రిడ్ (నాట్ గ్రిడ్) ద్వారా నిఘా చర్యలకు సన్నద్ధమవుతోంది. దీన్ని రాజకీయ మేధావులు, సామాజికవేత్తలు తప్పుబడుతున్నారు.

న్యూఢిల్లీ : విమానాశ్రయాలు, రైల్వేలు, పాన్ రికార్డులు, బ్యాంకులు, పాస్‌పోర్టులు, క్రైమ్, క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ (సీసీటీఎన్ఎస్), టెలికం సర్వీస్ ప్రొవైడర్లు, వాహనాల రిజిస్ట్రేషన్ డేటా, జాతీయ జనాభా పట్టిక (ఎన్‌పీఆర్), ఓపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్ (ఓఎస్ఐఎన్‌టీ),కార్పొరేట్ వివరాలు, ఇలా మరే ఇతర వివరాలైనా సరే, రియల్ టైమ్ సమాచారాన్ని తీసుకోవడం ద్వారా వ్యక్తుల, ఇతర సంస్థలపై నిఘాను పెంచడానికి జాతీయ ఇంటెలిజెన్స్ గ్రిడ్ (నాట్‌గ్రిడ్) సిద్ధంగా వున్నదని ప్రముఖ ఆంగ్ల దినపత్రిక తన వార్తా కథనంలో పేర్కొంది.

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నాట్‌గ్రిడ్ అభివృద్ధిపరిచిన కేంద్రీకృత డేటాబేస్, ఆర్థిక, ప్రభుత్వ వ్యవహారాలలో ఒక వ్యక్తి లేదా కంపెనీ యొక్క అన్ని డిజిటల్ వివరాలను తీసుకుంటోంది. ఎక్కడన్నా అనుమానాస్పద లావాదేవీలను గుర్తించగల లక్షణాన్ని కూడా ఇది అంతర్గతంగా కలిగివుందని ఆ వార్తాపత్రిక పేర్కొంది. ప్రయివేట్, ప్రభుత్వ, అధికార డేటాను ఉపయోగించి జరిపే ఈ నిఘా కార్యకలాపాలు రెండు దశల్లో అమలవుతాయి. మొదటి దశలో నాట్‌గ్రిడ్, సమాంతర టెలికం కంపెనీలతో, ఎన్నికల కమిషన్, ఎయిర్‌లైన్స్ డిజిటల్ డేటాబేస్‌లతో ఏకీకృతమవుతుంది. వీటిమధ్య సంబంధాలు నెలకొన్న తర్వాత, ఒక వ్యక్తి లేదా సంస్థకు సంబంధించిన పూర్తి, సమగ్ర వాస్తవిక సమాచారాన్ని 39 కేంద్ర, రాష్ట్ర సంస్థలకు నాట్‌గ్రిడ్ అందచేయ గలుగుతుంది.

పాన్ రికార్డులు, క్రెడిట్ కార్డు వివరాలతో సహా బ్యాంక్ సదుపాయాలు, పాస్‌పోర్టులు, కంపెనీ వివ రాలు, రైల్వే సరుకు రవాణా, ఇమ్మిగ్రేషన్, వాహనాల రిజిస్ట్రేషన్, ఎన్‌పీఆర్ డేటా ఇవన్నీ ఇప్పటికే ఒక క్లిక్‌తో కేంద్ర, రాష్ట్ర సంస్థలకు అందుబాటులో వున్నాయి. ఇక రెండవ దశలో, డేటా విశ్లేషకులు, ఫేస్‌బుక్, ట్విట్టర్ వంటి వెబ్ బేస్డ్ అప్లికేషన్లను సమన్వయ పరిచి, సంపూర్ణమైన డిజిటల్ సమాచారాన్ని జాతీయ భద్రతా ప్రయోజనాలకు అందించ గలుగుతారని ఆ వార్తా కథనం పేర్కొంది. కేవలం అధీకృత ప్రభుత్వ కస్టమర్‌కు మాత్రమే ఈ డేటా అందుబాటు లో వుంటుందని అధికారులు చెబుతున్నారు.

'కామ్రేడ్‌గా నా జీవితం'

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యురాలు కెకె శైలజ పుస్తకం
- కమ్యూనిస్టుల జీవితం పూల బాట కాదు : పినరయి విజయన్



న్యూఢిల్లీ : కమ్యూనిస్టుల జీవితం ఎప్పుడూ పూల బాట కాదనీ, ముళ్లను తొలగించి కష్టాలను అధిగమించడం ద్వారానే ముందుకు వెళ్లగలమని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. శుక్రవారం నాడిక్కడ కేరళ హౌస్‌లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యురాలు, కేరళ మాజీ ఆరోగ్య శాఖ మంత్రి కెకె శైలజ రచించిన 'మై లైఫ్ యాజ్ ఏ కామ్రేడ్' పుస్తకాన్ని విడుదల చేసిన అనంతరం పినరయి విజయన్ మాట్లాడారు. ఒకవైపు ప్రజల సమస్యలకు పరిష్కారాలు వెతకడం సవాలు, మరోవైపు కమ్యూనిస్టు ఆలోచనలను రూపుమాపేందుకు ఇతర ప్రపంచ శక్తుల దాడిని ఎదుర్కొనే సవాళ్ల మధ్యే కమ్యూనిస్టుగా ఎదుగుతున్నాడని తెలిపారు. రాజకీయ కార్యకర్తల ఆత్మకథలు కేవలం జీవిత గాధలు కావని, ఇది దేశ చరిత్రకు, ప్రజలకు దగ్గరగా ఉంటుందని అన్నారు. ఈ పుస్తకం చరిత్రకు, వర్తమానానికి అద్దం పట్టిందని అభివర్ణించారు. మశూచి విజృంభిస్తున్నప్పుడు రోగులకు పాలిచ్చేందుకు ముందుకొచ్చిన వ్యక్తి శైలజ అమ్మమ్మ ఎంకె కళ్యాణిని అని కొనియాడారు. కోవిడ్ మహమ్మారిపై పోరాటంలో మనవరాలు శైలజ ముందంజలో ఉన్నారని కితాబిచ్చారు. పార్టీ నిర్మాణ వ్యవహారాల్లో చూపిన నాయకత్వ పటిమే ఆమెకు మంత్రి పదవి దక్కేందుకు దోహదపడిందని ముఖ్యమంత్రి అన్నారు.

నిరుద్యోగుల భవిత ప్రశ్నార్థకం

(మొదటిపేజీ తరువాయి)

వేల మంది యువకుల బలిదానాలకు కేసీఆర్ ప్రభుత్వంలో విలువ లేకుండా పోయిందన్నారు. యువత ఆశలన్నీ అడియాశలయ్యాయన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో నిరుద్యోగ నిరసన సభ నిర్వహించారు. అంతకుముందు మహాత్మా గాంధీ యూనివర్సిటీలో విద్యార్థులను కలిశారు. అనంతరం మర్రిగూడ బైపాస్ నుంచి వేలాది కార్యకర్తల నడుమ గడియారం సెంటర్ వరకు పాదయాత్ర నిర్వహించారు. గడియారం వద్ద ఏర్పాటు చేసిన సభలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ప్రభుత్వ అసమర్థత వల్లే టీఎస్ పీఎస్సీ ప్రశ్నపత్రాలు లీకయ్యాయని ఆరోపించారు. 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ఆవిర్భావం నాటికీ 1.07 లక్షల ఉద్యోగ ఖాళీలున్నాయని ఏడాదిలోనే భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి చెబితే నిరుద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. ఆ తర్వాత రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్టు బిశ్వాల్ కమిటీ నివేదిక ఇచ్చిందని చెప్పారు. పదో తరగతి, టీఎస్ పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారాన్ని కప్పిపుచ్చుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పోరాటంతో ఎట్టకేలకు లీకేజీ వ్యవహారంపై విచారణ చేపట్టిందని తెలిపారు. దొంగతనం చేసినోళ్లను పట్టుకోవాలని డిమాండ్ చేస్తే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నానని తనకు నోటీసులిచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ఇప్పటికే తనపై 132 కేసులు పెట్టారని.. అయినా తలవంచనని స్పష్టంచేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏడాదిలోపే 2 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడుతున్నప్పుడు చదువుకున్న నిరుద్యోగ యువకుల వయస్సు 25 ఏండ్లు అని ఇప్పుడు వారి వయస్సు 35 దాటిందన్నారు. వారిలో చాలా మందికి ఇప్పటివరకు ఉద్యోగాలు లేకపోవడంతో వివాహం చేసుకోలేకపోయారని చెప్పారు. నలగొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హామీ ఇచ్చిన మేరకు తెలంగాణలోని 30 లక్షల మంది నిరుద్యోగ యువకులకు ఒక్కొక్కరికి రూ.1.60 లక్షల నిరుద్యోగ భృతి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాలను భద్రంగా ఉంచడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. పదో తరగతి పేపర్ లీక్ చేశారనే ఆరోపణతో అరెస్టయి జైలుకు పంపబడిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మరుసటి రోజే బయటకు వచ్చారని చెప్పారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా నిరసన తెలిపిన యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ సభ్యులను మాత్రం వారం రోజులపాటు జైల్లో ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో బీఆర్ఎస్, బీజేపీకి చాలా విషయాల్లో స్నేహపూర్వక అవగాహన ఉందనే విషయం బట్టబయలైందన్నారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ ఘటనకు సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం నుంచి కేటీఆర్‌ను తప్పించాలని డిమాండ్ చేశారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేసి కొత్త బోర్డును నియమించాలని డిమాండ్ చేశారు. ముస్లింలకు కాంగ్రెస్ నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించిందని గుర్తుచేశారు. ముస్లిం రిజర్వేషన్ కోటాను 12 శాతానికి పెంచుతామని బీఆర్ఎస్ హామీ ఇచ్చి నేటికీ చేయలేదని విమర్శించారు. మరోవైపు బీజేపీ ముస్లిం రిజర్వేషన్లను తొలగిస్తామని చెబుతుందన్నారు. ముస్లింలు ఎటువైపు ఉండాలో నిర్ణయించుకోవాలని కోరారు.

మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమంతరావు మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో ప్రజలు, విద్యార్థులు, యువత వచ్చే ఎన్నికల్లో 12కి 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే.. రాష్ట్రంలో 90 సీట్లను గెలుచుకోవచ్చని అన్నారు. ఈ సభలో మాజీ మంత్రి పుష్పలీల, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బొలుగురి వెంకటేష్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, చెవిటి వెంకన్న, అనిల్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జీలు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్య డిగ్రీలతోనే బంగారు భవిత

- వర్క్‌షాప్‌లో ఉన్నత విద్యామండలి ఛైర్మెన్ లింబాద్రి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



సంప్రదాయ డిగ్రీ కోర్సులకు నైపుణ్యాలను జోడిస్తే, మార్కెట్‌లో తిరుగులేని ఉపాధి లభిస్తుందని, తద్వారా విద్యార్థులకు బంగారు భవిత ఉంటుందని ఉన్నత విద్యా మండలి ఛైర్మెన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి అన్నారు. ఈ దిశగానే రాష్ట్రంలో స్కిల్ ఆధారిత డిగ్రీ కోర్సులకు శ్రీకారం చుట్టాలని నిర్ణయించామని వివరించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే నైపుణ్య ఆధారిత డిగ్రీ కోర్సులను కొన్ని కాలేజీల్లో ప్రవేశపెట్టబోతున్నట్టు చెప్పారు. ఉన్నత విద్యామండలి, సెంటర్ ఫర్ రీసెర్చ్ స్కీమ్స్ అండ్ పాలసీస్ (సీఆర్ఐఎస్‌పీ) సంయుక్తంగా 'ఉన్నత విద్యలో పారిశ్రామిక నైపుణ్యాల ఏకీకృత విధానం'పై శుక్రవారం హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ)లో వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా లింబాద్రి మాట్లాడుతూ సాధారణ డిగ్రీ కోర్సులను నైపుణ్యాలతో అందించే దిశగా కేంద్రం కొన్ని స్కిల్ కోర్సులను అందుబాటులోకి తేవాలని భావిస్తోందని చెప్పారు. ఈ నేపథ్యంలో వర్క్‌షాపులో నిపుణులతో చర్చించామని వివరించారు. కోర్సులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, పరిశ్రమల్లో నైపుణ్యాలు పొందే వెసులుబాటు అవకాశాలు, బోధన ప్రణాళికలో తేవాల్సిన మార్పులపై నిపుణులు తమ అభిప్రాయాలను వెల్లడించారని అన్నారు. వచ్చేనెల ఒకటో తేదీన ఈ కోర్సులకు సంబంధించి మరోసారి భేటీ అవ్వాలని నిర్ణయించామని చెప్పారు. ఆ సమావేశంలో కార్యాచరణ చేపట్టాలని తీర్మానిం చామని అన్నారు. ఈ కార్యక్రమం లో విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, భారత ప్రభుత్వ విద్యా శాఖ మాజీ కార్యదర్శి ఆర్ సుబ్ర మణ్యం, రిటైర్డ్ ఐఏఎస్ వివిఎల్‌వి ఎస్ఎస్ సుబ్బారావు, ఓయూ వీసీ డి రవీందర్, ఎస్‌యూ వీసీ ఎస్ మల్లేశ్, ఎంజీయూ వీసీ సిహెచ్ గోపాల్‌రెడ్డి, తెలంగాణ మహిళా వర్సిటీ వీసీ ఎం విజ్జు లతతోపాటు స్కిల్ డెవలప్‌మెంట్‌కు చెందిన విద్యారంగ నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

మార్పు కోసం నర్సుల నాయకత్వం

ఐఎన్‌సీ వార్షిక నివేదిక విడుదల

హైదరాబాద్ : మార్పు కోసం నర్సుల నాయకత్వం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్టు ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ (ఐఎన్ సీ) తెలిపింది. ఐఎన్‌సీ 2021-22 వార్షిక నివేదికను విడుదల చేసింది. ఆ ఏడాది చేపట్టిన వివరాలను వెల్లడించింది.



రైతుల ఆందోళనకు సాయం చేసినందుకు ఎన్ఎఫ్‌పీఈ గుర్తింపు రద్దు

నవతెలంగాణ–న్యూఢిల్లీ బ్యూరో

రైతుల ఆందోళనకు ఆర్థిక సాయం చేశారనే కారణంతో దేశంలోని మెజారిటీ తపాలా ఉద్యోగుల మద్దతు ఉన్న ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్(ఏఐపీఈయూ), నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ (ఎన్ఎఫ్‌పీఈ)ల గుర్తింపును కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. రైతుల నిరసనలకు సాయం చేయడంతో పాటు సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) సాయం, సీపీఐ(ఎం) కార్యాలయం నుంచి పుస్తకాలు కొనుగోలు చేసి నందుకు ఈ రెండు సంఘాల గుర్తింపును రద్దు చేసింది. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (సర్వీస్ అసోసియేషన్ గుర్తింపు) రూల్స్–1993 ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ తెలిపింది. బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనుబంధ కార్మిక సంఘం బీఎంఎస్ పోస్టల్ సంఘం భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (బీపీఈఏ) ఫిర్యాదుతోనే ఈ చర్యలు తీసుకుందని విమర్శలు వెల్లువెత్తు న్నాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని సీఐటీయూ ఖండించింది. 1920లో కలకత్తాలో ఏర్పాటైన ఏఐపీఈయూ, దేశంలోని పురాతన యూనియన్‌లలో ఒకటి. ఎన్ఎఫ్‌పీఈ అనేది ఏఐపీఈయూతో సహా ఎనిమిది పోస్టల్ ఉద్యోగుల సంఘాలతో అనుబంధంగా ఉన్న రంగంలో అతిపెద్ద సమాఖ్య.

2021 మార్చి 31న రైతు ఉద్యమానికి రూ.30 వేలను ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ గ్రూప్ 'సి' ఖాతా నుంచి చెల్లించినట్టు కేంద్ర ప్రభుత్వం ఆరోపిస్తోంది. రాజకీయాలకతీతంగా రైతుల ఆందోళనకు సహాయ సహకారాలు అందించాలన్న సమాఖ్య వాదనను ప్రభుత్వం అంగీకరించలేదు. ఫెడరేషన్, దాని అనుబంధ సంస్థలు రూ.4,935 ఖర్చుచేసి సీపీఐ(ఎం) నుంచి పుస్తకాలు కొనుగోలు చేశాయని, సీఐటీయూకి రూ.50 వేలు విరాళంగా ఇచ్చాయని ప్రభుత్వం ఆరోపించింది.ఇదిలా ఉండగా దాదాపు రూ.17 లక్షల కోట్ల విలువైన ఆర్థిక సేవల వ్యాపారాన్ని కలిగి ఉన్న పోస్టల్ శాఖ కార్యకలాపాలను ప్రయివేటీకరించేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను ఎన్ఎఫ్‌పీఈ ప్రతిఘటించడంతో కేంద్రం వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఇటీవల ఉద్యోగులు సమ్మెకు దిగారు. పదేండ్ల క్రితం, ఉద్యోగుల మధ్య జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో 75 శాతం ఓట్లతో ఎన్ఎఫ్‌పీఈ ఆమోదించబడింది. అపుడు బీఎంఎస్ సంస్థకు ఐదు శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. వచ్చే ఏడాది మళ్లీ ప్రజాభిప్రాయ సేకరణ జరగనుండగా, ఈ సమయంలో సంస్థాగత కార్యకలాపాలను ముగించే లక్ష్యంతో కేంద్రం ఈ చర్య తీసుకున్నట్టు ఎన్ఎఫ్‌పీఈ ప్రధాన కార్యదర్శి పికె మురళీధరన్ విమర్శించారు. పోస్టల్ శాఖలోని నాలుగున్నర లక్షల మంది ఉద్యోగుల్లో మూడు లక్షల మందికి పైగా ఉద్యోగుల మద్దతు ఎన్ఎఫ్‌పీఈకి ఉంది. సైద్ధాంతిక స్థానం ఆధారంగా సంస్థ తీసుకునే ఏ నిర్ణయానికైనా ఉద్యోగుల మద్దతు ఉంటుంది. ఇది బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన సాంప్రదాయ సంఘమని పేర్కొన్నారు. ఇటీవలి ప్రభుత్వ నిర్ణయాలపై సంఘం అన్ని స్థాయిల్లో గట్టిగా పోరాడుతోందని మురళీధరన్ అన్నారు. 1960వ దశకంలో రెండుసార్లు, తరువాత ఎమర్జెన్సీ సమయంలో సంఘం (అప్పటి ఎన్ఎఫ్‌పీటీఈ)ని ప్రభుత్వం ఉపసంహరించుకుంది. కానీ చాలా మంది ఉద్యోగులు సంస్థకు తిరిగి వచ్చారు.

పనికిమాలిన కారణాలతో గుర్తింపు రద్దు సీఐటీయూ

నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ (ఎన్ఎఫ్‌పీఈ), ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూని యన్ గ్రూప్–సీ గుర్తింపును పనికిమాలిన కారణాలతో రద్దు చేసిన ప్రతీకార చర్యలను సీఐటీయూ ఖండించింది. ఈ మేరకు శుక్రవారం సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ ప్రకటన విడుదల చేశారు. తపాలా శాఖలో మెజారిటీ యూనియన్ (70శాతం ఉద్యోగుల మద్దతు) అయిన ఎన్ఎఫ్‌పీఈకి గుర్తింపును ఉపసంహరించుకున్న ఆర్ఎస్ఎస్–బీజేపీ ప్రభుత్వ తీవ్ర ప్రతీకార కార్మిక వ్యతిరేక చర్యను ఖండిస్తోందని అన్నారు. విధ్వంసకర, కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికులు, ఉద్యోగుల పోరాటం చేయకుండా ఉండేందుకు ఇవి ప్రభుత్వం చేపట్టిన క్రూరమైన చర్యలు తప్ప మరొకటి కాదని పేర్కొన్నారు. ఈ చర్యలను మానుకోవాలని అన్నారు. రైతాంగం వంటి తోటి శ్రామిక ప్రజలకు సంఘీభావం తెలియజేయడమే కాకుండా, ఇప్పుడు ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను ఎన్ఎఫ్‌పీఈ తీవ్రంగా ప్రతిఘటిస్తోందని అన్నారు. తపాలా, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వం చేస్తున్న ఇటువంటి ప్రతీకార చర్యలకు వ్యతిరేకంగా నిర్వహించే నిరసన పోరాటాలకు సీఐటీయూ సంపూర్ణ మద్దతునిస్తుందని తెలిపారు. కార్మిక సంఘాల హక్కులపై ప్రభుత్వం చేస్తున్న ఇటువంటి ప్రేరేపిత దాడికి వ్యతిరేకంగా శ్రామిక ప్రజలు తమ గళాన్ని వినిపించాలని పిలుపునిచ్చారు. ఎన్ఎఫ్‌పీఈ, ఏఐపీఈయూలపై ప్రతీకారాత్మకమైన గుర్తింపు రద్దు ఉత్తర్వును బేషరతుగా ఉపసంహరించుకోవాలని ప్రభుత్వం, పోస్టల్ శాఖను సీఐటీయూ డిమాండ్ చేస్తుందని అన్నారు.

దళిత బంధుపై బీఆర్ఎస్ బందిపోట్ల దాడి

- మానవతారాయ్ ఆగ్రహం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

దళిద బంధుపై బీఆర్ఎస్ బందిపోట్లు దాడి చేస్తున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మానవతారాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పథకం లబ్ధిదారుల నుంచి లక్షలు వసూలు చేస్తున్నారంటూ సీఎం స్వయంగా అంగీకరించారని గుర్తు చేశారు. తమ ఎమ్మెల్యేలు అవినీతి చేస్తుంటే, గుడ్డిగా కండ్లు మూసుకుని సీఎం కాపాడుతున్నారని ఆరోపించారు. అవినీతి పరుల ఎమ్మెల్యేల జాబితాను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయలో కేసీఆర్, మద్యం కమీషన్లలో కవిత, భూ కుంభ కోణంలో కేటీఆర్ దోచుకుంటే, ఆ పార్టీ ఎమ్మెల్యేలు దొరికిన కాడికి దోచుకుంటున్నారని ఆరోపించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారకొండ వెంకటేష్ మాట్లాడుతూ దళితబంధులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతున్నా సీఎం ఎందుకు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

నూతన సచివాలయంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన డీజీపీ

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

ఈ నెల 30న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నూతన సచివాలయం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో అక్కడ భద్రతా ఏర్పాట్లను రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ శుక్రవారం పరిశీలించారు. ఆయన వెంట నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్, టీఎస్ఎస్‌పీ బెటాలియన్స్ అదనపు డిజి స్వాతి లక్రా, రాష్ట్ర శాంతి భద్రతల విభాగం అదనపు డీజీ సంజయ్ జైన్, నగర ట్రాఫిక్ అదనపు పోలీసు కమిషనర్ సుధీర్ బాబు తదితర ఉన్నతాధికారులున్నారు. నూతన సచివాలయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞా నంతో కూడిన భద్రతా ఏర్పాట్లను ఈ సందర్భంగా డీజీపీ పరిశీలించారు.

ముఖ్యంగా సీఎం చాంబర్ మొదలుకుని వివిధ విభాగాలు, బ్లాక్ లను ఆయన తిరిగి చూశారు. ముఖ్యంగా వీవీఐపీలు వచ్చే మార్గం మొదలుకుని సామాన్య విజిటర్స్ వచ్చే మార్గాల్లో ఏర్పాటుచేసిన సెక్యూరిటీ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.


సంపాదకీయం

ఆ తీర్పుపై నీళ్లు..!

కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు యాభయ్యేండ్లు పూర్తిచేసుకున్న సందర్భమిది. 1973 ఏప్రిల్ 24న వెలువడిన ఈ తీర్పు మన న్యాయ వ్యవస్థలోనే కాదు, ఆధునిక భారత చరిత్రలోనే అత్యంత కీలకమైనదీ, విశిష్టమైనదీను. ఈ యాభైయేండ్లలో ఈ దేశ న్యాయ, శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలలో ఏ సమస్య వచ్చినా ఈ తీర్పు ప్రస్తావన తప్పనిసరిగా మారడం తెలిసిందే. ఎందుకంటే భారత రాజ్యాంగానికి రక్షణ కవచం లాంటి తీర్పు ఇది. అందుకే దీనికి అంతటి

> ఉన్న అధికారాన్ని నిలబెట్టుకోవాలన్నా, కొత్త చోట అధికారంలోకి రావాలన్నా బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని తెగనాడటం నిత్యకృత్యమైంది. దీనిలో భాగమే మొన్న ప్రధాని సివిల్ సర్వీస్ అధికారుల మీటింగ్‌లో ప్రతిపక్షాలపై, వారి ప్రభుత్వాలపై చేసిన బహిరంగ దాడి. భారత రాజ్యాంగానికీ, దానికి రక్షణ కవచంలా నిలిచే సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పుకూ తూట్లు పొడుస్తూ, వాటిని పురాతత్వ అంశాలుగా మార్చజూస్తున్నారు.

ప్రాధాన్యత. ప్రత్యేకించి నేడు భారత రాజ్యాంగానికీ, ప్రజాస్వామ్యానికీ మున్నెన్నడూ ఎరుగని ప్రమాదకరమైన సవాళ్ళు ఎదురవుతున్న సమయంలో ఈ తీర్పు, ఈ సందర్భం మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. కానీ మన రాజకీయ వ్యవస్థలో గానీ, మీడియాలోగానీ ఈ సందర్భానికి తగిన చోటే లేకపోవడం ఓ విషాదం. అయితే, మన రాజకీయ పార్టీల ధ్యాసంతా ఓట్లు, సీట్ల చుట్టే పరిభ్రమిస్తున్నందున, మీడియాలో ప్రధాన భాగం ఏలినవారి స్తోత్రాలాపనలోనే తీరికలేకుండా తరిస్తున్నందున ఇదేమీ అంతగా ఆశ్చర్యం కలిగించకపోవచ్చు. కానీ ఈ తీర్పు వెలుగులో మన వర్తమానాన్ని పరిశీలించడం, ఈ దేశ భవిష్యత్తును నిర్మించుకోవడం పౌరులుగా మన బాధ్యత.



తీర్పు పూర్వాపరాల్లోకి వెళితే... 1969లో నాటి కేరళ ప్రభుత్వం భూసంస్కరణల చట్టాన్ని అమలులోకి తెచ్చింది. ఇందులో భాగంగా కేశవానంద భారతికి చెందిన మఠం ఆధీనంలోని 400 ఎకరాల భూమిలో 300 ఎకరాలు స్వాధీనం చేసుకుని పేదలకు పంచింది. దీనిని సవాలు చేస్తూ, ఇది భారత రాజ్యాంగం కల్పించిన పౌరుల వ్యక్తిగత ఆస్తిహక్కుకు భంగం కలిగించే చర్యగా ఆరోపిస్తూ కేశవానంద భారతి సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ వేశారు. ఈ కేసులో కేశవానంద భారతికి ఓటమే ఎదురైంది. ఆ సమయంలో ఇలాంటివే ఇతర అనేక కేసులపై ధర్మాసనం సుదీర్ఘ విచారణ జరిపింది. ఆస్తిహక్కు, సమానత్వపు హక్కు, మత స్వాతంత్రపు హక్కులంటే ఏమిటో విస్తృతంగా చర్చించింది. అన్నిటికీ మించి శాసన, న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థల విధివిధానాల గురించీ, పార్లమెంటు రాజ్యాంగ సవరణలు చేపట్టవచ్చా లేదా అన్న అంశం గురించి లోతైన విశ్లేషణ చేయటమే కాదు, వీటన్నిటిపై ఈ తీర్పు తిరుగులేని స్పష్టత నిచ్చింది. లౌకిక, ప్రజాస్వామిక, గణతంత్ర స్వభావాలు రాజ్యాంగ మౌలిక స్వరూపాలని పునరుద్ఘాటించింది. ఈ తీర్పు ప్రకారం... పరిస్థితులకు అనుగుణంగా పార్లమెంటు రాజ్యాంగ సవరణలు చేపట్టవచ్చు. కానీ పీఠికలో పేర్కొన్న రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే హక్కు పార్లమెంటుకు కూడా లేదు. పౌర స్వేచ్ఛకు, వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగించరాదు. భారతదేశం సమాఖ్య వ్యవస్థ. అధికారం ఒకే చోట కేంద్రీకృతం కాకూడదు. కనుక రాష్ట్రాలు, కేంద్రానికి మధ్య జరిగిన స్పష్టమైన అధికార విభజనను పాటించాలి. న్యాయ వ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీయకూడదు. అంతిమంగా సమస్త వ్యవస్థలూ రాజ్యాంగానికి లోబడే పనిచేయాలని ఈ తీర్పు నిర్దేశించింది.

కానీ నేడు జరుగుతున్నదేమిటి? ఈ దేశ లౌకిక స్ఫూర్తిని దెబ్బతీస్తూ, చరిత్రను వక్రీకరిస్తూ పాఠ్యాంశాలనే మార్చేస్తున్న వైనాన్ని మనం చూస్తున్నాం. విదేశీ వలస పాలన నుంచి విముక్తి కలిగించిన జాతీయోద్యమాన్ని పక్కనపెట్టి విదేశీయుల దండయాత్రల గురించి చెపుతారట. రాజ్యాంగం నిర్దేశించిన శాస్త్రీయ భావాలకు స్వస్తి చెప్పి మనుస్మృతిని బోధిస్తారట. జాతీయవాదం ముసుగులో "ఒకే దేశం ఒకే ప్రజ" అనే విధానంతో భిన్నత్వంలో ఏకత్వమనే వైవిధ్యభరితమైన ఈ దేశ పునాదులనే సమాధి చేస్తారట. ఇప్పటికే "ఒకే దేశం - ఒకే పన్ను, ఒకే దేశం - ఒకే విధానం" అంటూ కేంద్రం ఏకపక్షంగా రాష్ట్రాల అధికారాలను ఒక్కటొక్కటిగా స్వాధీనం చేసుకుంటున్న తీరును గమనిస్తూనే ఉన్నాం. ఇది చాలదన్నట్టు గవర్నర్ల వ్యవస్థను అడ్డుపెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వాలకు మోకాలడ్డుతూ సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న ఘటనలనేకం మన కండ్లముందే జరిగిపోతున్నాయి.

ప్రధానీ, ఆయన మంత్రివర్గ సహచరులూ న్యాయవ్యవస్థ మీదా, జడ్జీల మీద బహిరంగంగా 'దాడి'కి తెగబడటం నేడొక నిష్ఠూర సత్యం. ఉన్న అధికారాన్ని నిలబెట్టుకోవాలన్నా, కొత్త చోట అధికారంలోకి రావాలన్నా బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని తెగనాడటం నిత్యకృత్యమైంది. దీనిలో భాగమే మొన్న ప్రధాని సివిల్ సర్వీస్ అధికారుల మీటింగ్‌లో ప్రతిపక్షాలపై, వారి ప్రభుత్వాలపై చేసిన బహిరంగ దాడి. భారత రాజ్యాంగానికీ, దానికి రక్షణ కవచంలా నిలిచే సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పుకూ తూట్లు పొడుస్తూ, వాటిని పురాతత్వ అంశాలుగా మార్చజూస్తున్నారు. ఈ కుతంత్రాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఖండించాలి. లేదంటే ఈ దేశమే మిగలదని పౌర సమాజం గ్రహించాలి.

ఢిల్లీలో కదం తొక్కిన కార్మిక, కర్షకులు


టీ.కే. రాజ్యలక్ష్మి

"ముప్పై ఐదేండ్లుగా నేనొక అంగన్‌వాడీ కార్మికురాలిని. ఇతర ప్రభుత్వోద్యోగులవలె ప్రభుత్వం మమ్ముల్ని 60ఏండ్లకు పదవీవిరమణ చేయిస్తుంది. కానీ ప్రభుత్వోద్యోగులకు ఇచ్చే హోదా, జీతం మాత్రం ఇవ్వదు. వృద్ధాప్యంలో మమ్ములెవరు చూస్తారు? మోడీ ప్రభుత్వం 370ఆర్టికల్‌ను రద్దుచేసి, మమ్ముల్ని కేంద్రప్రభుత్వ పరిధిలోకి తెచ్చింది, కానీ మా జీతాల్ని మాత్రం పెంచలేదు. మా సమస్యల్ని ప్రభుత్వానికి వినిపిద్దామని ఇక్కడికి వచ్చామని "కాశ్మీర్‌లోని కుల్గాం ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ స్కీమ్(ఐసీడీఎస్)వర్కరైన పర్వీనా చెప్పింది. కుల్గాం జిల్లాలోని ఒక బ్లాక్ అంగన్‌వాడీ యూనియన్‌కు ఆమె అధ్యక్షురాలు. ప్రభుత్వ పథకాల కింద చేసే అన్నిరకాల పనులకు ఆమె గౌరవ వేతనంగా నెలకు రూ.4100 పొందుతుంది. ఆమె ఏప్రిల్ 6వ తేదీన తమ సమస్యల్ని ప్రభుత్వానికి వినిపించాలని రైతులు, కార్మికులతో కలిసి ఢిల్లీలోని రామ్ లీలా మైదాన్‌కి వచ్చింది. ఢిల్లీ ఎండల్ని సైతం లెక్క చేయకుండా వారొచ్చారు.

ఆ నిరసన ప్రదర్శన ప్రభుత్వం ముందు కొన్ని డిమాండ్లనుంచింది. అవి: నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయాలి, విద్యుత్తు సవరణ బిల్లును రద్దు చేయాలి,

> వ్యవసాయ కార్మికులకు ఇంతవరకు కనీస వేతనం కన్నా తక్కువ కాని వేతనాన్ని ప్రకటించలేదు. రాష్ట్ర ప్రభుత్వాలు అంతంత మాత్రం అమలు జరిపే వాటి వంతులను ప్రకటించాయి. వాటి అమలుకు హామీ ఇచ్చే ఎలాంటి చర్య లేదు. కొన్ని రాష్ట్రాల్లో ఉపాధి చట్టం కింద పనిచేసే వారికిచ్చే వేతనాలు వ్యవసాయ కార్మికులకిచ్చే కనీస వేతనాల కంటే తక్కువగా ఉన్నాయి. వ్యవసాయ కూలీలకిచ్చే వేతనాల విషయంలో కూడా రాష్ట్రాల మధ్య చాలా తేడాలున్నాయి. కేరళలో రూ.700 లేదా ఆపైన ఉంటే, బీహార్‌లో రూ.170 మాత్రమే చెల్లిస్తున్నారు. స్వాతంత్ర్యం సాధించిన 75ఏండ్ల తరువాత కూడా భారతదేశంలో కేంద్రం సమగ్రమైన చట్టాన్ని తేలేదు.

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం కింద చేసే పనిని 200పని దినాలకు పెంచాలి, నెలకు రూ.10 వేలు సార్వత్రిక పెన్షన్ ఇవ్వాలి, నెలకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలి, ఒప్పంద పని విధానాన్ని రద్దు చేయాలి, స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా పెట్టిన పంట పెట్టుబడికి, సగం పెట్టుబడిని కలిపే ఫార్ములా ప్రకారం చట్టబద్ధమైన కనీస మద్దతు ధరను కల్పించాలి అనేవి డిమాండ్లు. ఆల్ ఇండియా కిసాన్ సభ(ఏఐకేఎస్), సీఐటీయూ, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘాలు పై డిమాండ్లతో పాటు సార్వత్రిక ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని, వివాదాస్పద అటవీహక్కు చట్టసవరణల్ని విరమించుకోవాలని కూడా డిమాండ్ చేశాయి.

శ్రమజీవులైన పారిశ్రామిక కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు సమస్యల సాధనకు ఐక్యతను చాటడం చారిత్రాత్మకమని ఉపన్యాసకుల్లో ఒకరైన ప్రముఖ ఆర్థికవేత్త ప్రభాత్ పట్నాయక్ అన్నారు. "ఉత్పాదక వర్గాలైన ఈ శ్రామిక వర్గాలు నయా ఉదారవాదం చేతుల్లో ఘోరంగా దెబ్బ తిన్నాయని" ఆయనన్నారు.

రూ.4000 మాకే మాత్రం సరిపోవు, నెలకు 26వేలకు తక్కువ వేతనాన్ని మేం ఒప్పుకునే ప్రసక్తే లేదని ప్రదర్శనలో కార్మికులు నినదించారు. వారిలో ఐసీడీఎస్ సహాయకులు, ఆశా పథకం కింద పనిచేసే ఆరోగ్య కార్మికులు, మధ్యాహ్న భోజనపథకం కింద పనిచేసే కార్మికులున్నారు. ఒక కోటికి పైగా ఉన్న ఈ "స్కీంవర్కర్లు" మంచి వేతనాలు, సామాజిక భద్రతతో తమను శాశ్వత కార్మికులుగా గుర్తించాలని గత అనేక సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నారు.

దేశ నలుమూలల నుండి ఎంతో క్రమశిక్షణతో, శ్రేణి తప్పకుండా దేశ రాజధానిలోని రామ్ లీలా గ్రౌండ్ వరకు జరిగిన ఈ ప్రదర్శనలో భాగస్వాములైన కార్మికుల్ని చూసి ఒక పోలీస్ అధికారి ప్రశంసలు కురిపించాడు. ఒకరోజు ముందే ట్రాఫిక్ పోలీసులు రూట్ మార్చిన విషయాన్ని ప్రతిరోజూ వచ్చిపోయే ప్రజలకు తెలియజేశారు. కానీ ఈ ప్రదర్శనలో దాదాపుగా 70వేలకు పైగా భాగస్వాములైన కార్మికులు ఢిల్లీ నగరవాసులకు ఎలాంటి అసౌకర్యం కలిగించలేదు.

2018 తరువాత రామ్ లీలా మైదానంలో నిర్వహించిన అతిపెద్ద భారీ ప్రదర్శన ఇది. తమ సమస్యల్ని ఢిల్లీకి తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్ని ప్రజాసంఘాలు నిర్ణయం చేసినప్పుడే అంటే సెప్టెంబర్ 2022లోనే ఈ ప్రదర్శనకు సమీకరణ ప్రారంభమైంది. మూడు వ్యవసాయ చట్టాల ఉపసంహరణకు దారి తీసిన రైతుల నిరసనలు విజయవంతం కావడం ఈ కార్యక్రమానికి ప్రేరణ అని నిర్వాహకులు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా శ్రామిక ప్రజల్లో గూడుకట్టుకుని ఉన్న అసంతృప్తి వ్యక్తీకరణకే ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నామని ఏఐకేఎస్ ఉపాధ్యక్షుడు, రైతుల నిరసనలకు నాయకత్వం వహించిన సంఘం 'సంయుక్త కిసాన్ మోర్చ' లో ప్రముఖ వ్యక్తి, పశ్చిమబెంగాల్ నుండి గతంలో లోక్‌సభకు ఎన్నికైన హన్నన్ మొల్లా అన్నారు.

ఈ ప్రదర్శనలో దాదాపు 20వేలకు పైగా వ్యవసాయ కార్మికులు వారిలో ఎక్కువ మహిళలు హాజరయ్యారు. వ్యవసాయ కూలీలకు, ఉపాధి హామీ చట్టం కింద పనిచేసే కూలీల వేతనాల చెల్లింపులు, వారి పని దినాల తగ్గింపు ప్రధానమైన సమస్య అని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్ అన్నాడు. పురుషులు కష్టమైన పనుల కోసం వలస వెళ్తుంటే, మహిళలు వ్యవసాయపనుల్లో నిమగ్నమవుతున్నారు. ఈ రంగంలో ఈ పనిని చేసే మహిళల సంఖ్య పెరుగుతోంది. ఇది విద్యారంగానికి సంబంధించిన వర్గాల్లో కూడా ఒక పెద్ద చర్చగా ఉందని ఆయన అన్నాడు. ప్రభుత్వం 200పని దినాలకు, రోజుకు రూ.600 లేదా అంతకంటే ఎక్కువ వేతనానికి హామీ ఇవ్వాలని అన్ని సంఘాల నేతలు ఏకగ్రీవంగా డిమాండ్ చేస్తున్నారు. ఉపాధి హామీ చట్టం కింద పనిచేసే వారికి ఆన్‌లైన్ హాజరు విధానం విధింపు, ప్రజాపంపిణీ వ్యవస్థ కింద ఆధార్‌తో అనుసంధానం చేయబడిన డైరెక్ట్ బెనిఫిట్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్ చెల్లింపుల విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సింగ్ అభిప్రాయపడ్డాడు. ప్రభుత్వ సేవల ప్రయివేటీకరణ పెరుగుతుండటంతో దళితులు వెనక్కి నెట్టివేయబడి, ప్రభుత్వ సేవలకు దూరమవుతున్నారని, వ్యవసాయ కార్మికుల్లో దళితులే అధిక సంఖ్యాకులని కూడా సింగ్ అన్నాడు.

వ్యవసాయ కార్మికులకు ఇంతవరకు కనీస వేతనం కన్నా తక్కువ కాని వేతనాన్ని ప్రకటించలేదు. రాష్ట్ర ప్రభుత్వాలు అంతంత మాత్రం అమలు జరిపే వాటి వంతులను ప్రకటించాయి. వాటి అమలుకు హామీ ఇచ్చే ఎలాంటి చర్య లేదు. కొన్ని రాష్ట్రాల్లో ఉపాధి చట్టం కింద పనిచేసే వారికిచ్చే వేతనాలు వ్యవసాయ కార్మికులకిచ్చే కనీస వేతనాల కంటే తక్కువగా ఉన్నాయి. వ్యవసాయ కూలీలకిచ్చే వేతనాల విషయంలో కూడా రాష్ట్రాల మధ్య చాలా తేడాలున్నాయి. కేరళలో రూ.700 లేదా ఆపైన ఉంటే, బీహార్‌లో రూ.170 మాత్రమే చెల్లిస్తున్నారు. స్వాతంత్ర్యం సాధించిన 75ఏండ్ల తరువాత కూడా భారతదేశంలో కేంద్రం సమగ్రమైన చట్టాన్ని తేలేదు. "ఇది అన్ని పెద్ద డిమాండ్లలో ఒకటి. కమిటీలను రూపొందించారు, కొన్ని ప్రయివేటు బిల్లుల్ని కూడా ప్రవేశపెట్టారు. కానీ వ్యవసాయ కార్మికులకు ఒక కేంద్ర వేతన చట్టాన్ని ముందుకు తెచ్చేందుకు ఎలాంటి చర్యలు చేపట్టడంలేదని" విక్రమ్ సింగ్ అన్నాడు.

పట్టించుకోని ప్రభుత్వాలు

ప్రదర్శనలో భాగస్వాములైన వారితో ఫ్రంట్ లైన్ పలకరించిన వారిలో బీహార్‌లోని బేగుసరాయ్‌కి చెందిన వ్యవసాయ కార్మికుడు సురేష్ పాశ్వాన్, పని ఉంటే బీహార్‌లో ఎక్కడైనా రూ.100-150 మధ్య కూలీ వస్తుందని చెప్పాడు. "బీహార్‌లో 22లక్షల ఎకరాల భూమి ఉంది. దానికి



సమానంగా వ్యవసాయ కార్మికులున్నారు. నితీష్ కుమార్ ప్రభుత్వం భూసంస్కరణలకు సంబంధించిన నివేదిక గురించి ఏమీ చేయలేదు, ఆ భూసంస్కరణల ద్వారానే తమకు పట్టాలిస్తామని చెప్పారని" పాశ్వాన్ అన్నాడు. బీహార్ భూసంస్కరణలపై డీ.బంధోపాధ్యాయ నివేదికను పాశ్వాన్ ప్రస్తావించాడు. పిప్రా దొద్రాజ్ పంచాయతీలో భూమిలేని 500 కుటుంబాలు 2010-12 నుండి క్షేత్రవాసాల్లో నివాసం ఏర్పాటు చేసుకున్నారు. కానీ 2019లో బుల్డోజర్‌తో అన్ని కుటుంబాల్ని వెళ్ళగొట్టారు, ఆ భూమి అలానే ఉంది. దానిని ఒక జమీందారు సాగుచేస్తున్నాడని పాశ్వాన్ చెప్పాడు.

మాధేపురకు చెందిన సంజయ్ శ్రీ రజత్ ది కూడా ఇలాంటి పరిస్థితే. "మాకు 100రోజుల పని దినాలు లేవు. ఉపాధి హామీ చట్టం కింద జరిగే పనుల్లో మానవ శ్రమకు బదులుగా జేసీబీ యంత్రాలను ఉపయోగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం చాలా పెద్దపెద్ద మాటలు మాట్లాడుతూ, పెద్దపెద్ద వాగ్దానాలు చేస్తుంది. మాకు పని దొరకడానికి పరిశ్రమలు లేవు. నూనె లీటర్ రూ.200లు. మేమేం తినాలి? మమ్ముల్ని ఎవరు కాపాడుతారు?" అని సంజయ్ అన్నాడు.

> ఇంత పెద్ద ప్రదర్శనను కూడా ప్రధాన స్రవంతిలోని మీడియా పరిగణలోకి తీసుకోలేదు. ఇదే ఒకవేళ రాజకీయ నాయకుని ప్రసంగం ముఖ్యంగా పాలక ప్రభుత్వానికి చెందిన నాయకునిదైతే టీవీ ఛానెళ్లు రోజంతా ప్రసారం చేసేవి. మన కార్యక్రమానికి సంబంధించి వారికి సమయం లేదేమోనని కుల్గాంకు చెందిన ఐసీడీఎస్ వర్కర్ పర్వీనా వ్యాఖ్యానించింది. ప్రభుత్వం మా బాధల్ని ఆలకించకుంటే మేము మళ్ళీ మళ్ళీ ఇక్కడికి వస్తామని ఆమె చెప్పింది.

ప్రభుత్వం కనీస మద్దతు ధరను ప్రకటించకుండా, పంట సేకరణకు హామీ ఇవ్వకుంటే, రైతులు పంటల్ని ఉత్పత్తి చేయకుండా నిలిపి వేస్తారని ఘజియాబాద్‌కు చెందిన రైతు బ్రజేష్ అన్నాడు. "మాకు ప్రభుత్వం రెండు వేల రూపాయలు ఇస్తుంది, (ప్రధానమంత్రి కిసాన్ యోజన కింద ఇచ్చే దానాన్ని ఉదహరిస్తూ) మా నుండి 20 వేల రూపాయలు తీసుకుంటుందని" ఆయన అన్నాడు. ఫెర్టిలైజర్లు, గ్యాస్ సిలిండర్ల ధరలు విపరీతంగా పెరిగాయి. ఏడు సంవత్సరాల క్రితం ఒక కేజీ పొటాష్‌ను రూ.700కు విక్రయించారు ఇప్పుడది రూ.1700. గ్యాస్ సిలిండర్ ధర రూ.1130కు పెరిగింది. కాబట్టి పీఎం కిసాన్ యోజన కింద ఇచ్చే డబ్బుకు అర్థం లేకుండా పోయిందని ఆయన అన్నాడు.

చెరుకు రైతుల వెతలు

చెరుకు రైతులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం గడచిన నాలుగు సంవత్సరాల్లో చెరుకుకు ఫెయిర్ అండ్ రెమ్యునరేటివ్ ప్రైస్ (ఎఫ్ఆర్‌పి)ను కేవలం రూ.70 మాత్రమే పెంచిందని వారంటున్నారు. పెట్టుబడి పెరిగింది కాబట్టి ప్రభుత్వం క్వింటా చెరుకుకు రూ.500 లేదా టన్ను చెరుకుకు రూ.5000 చెల్లించాలని వారన్నారు. ప్రస్తుతం ఎఫ్ఆర్‌పి ప్రకారం ఒక టన్ను చెరుకు రూ.2820లు మాత్రమే. చెరుకు మిల్లుల యాజమాన్యాలు రైతులకు చెల్లించాల్సిన డబ్బులు సరిగా చెల్లించడంలో కూడా ఎప్పుడూ వెనకబడిపోయాయని చెరుకు రైతు, హర్యానా రాష్ట్ర కిసాన్ సభ నాయకుడు బల్వంత్ సింగ్ అన్నాడు. రైతులు ఆందోళన చేపట్టిన సందర్భంలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయి. కొన్ని కో-ఆపరేటివ్ షుగర్ మిల్లులున్నాయి. కాని వాటిని ప్రయివేటు కంపెనీలకు అప్పజెప్పే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఫ్రంట్ లైన్‌తో చెప్పాడు.

ఇంత పెద్ద ప్రదర్శనను కూడా ప్రధాన స్రవంతిలోని మీడియా పరిగణలోకి తీసుకోలేదు. ఇదే ఒకవేళ రాజకీయ నాయకుని ప్రసంగం ముఖ్యంగా పాలక ప్రభుత్వానికి చెందిన నాయకునిదైతే టీవీ ఛానెళ్లు రోజంతా ప్రసారం చేసేవి. మన కార్యక్రమానికి సంబంధించి వారికి సమయం లేదేమోనని కుల్గాంకు చెందిన ఐసీడీఎస్ వర్కర్ పర్వీనా వ్యాఖ్యానించింది. ప్రభుత్వం మా బాధల్ని ఆలకించకుంటే మేము మళ్ళీ మళ్ళీ ఇక్కడికి వస్తామని ఆమె చెప్పింది.

("ఫ్రంట్ లైన్" సౌజన్యంతో)
అనువాదం:బోడపట్ల రవీందర్, 9848412451



పిల్లలతో ఇలా గడపండి...

ప్రియమైన తల్లితండ్రులారా!

పాఠశాలలకు వేసవి సెలవులు వచ్చాయి. గత పదినెలలుగా మీ పిల్లల్ని చక్కటి పౌరులుగా తీర్చిదిద్దడానికి మా శాయశక్తులా కష్టపడ్డాం. పిల్లలు పాఠశాలకు రావడానికి తహతహలాడేలా చేయడంలో విజయం సాధించామని చెప్పుకునే స్థాయికి చేరుకున్నాం. రాబోయే రెండు నెలలు, తల్లిదండ్రులుగా మీరు, పిల్లల సంరక్షకులుగా వారితో గడుపుతారు. పిల్లల్ని తీర్చిదిద్దడానికి కొన్ని ఉపయోగపడే కొన్ని చిట్కాలు మీతో పంచుకుంటున్నాము. వారి సెలవులు ఆనందంగా, ఉపయుక్తంగా ఉండడానికి ఉపయోగపడతాయని భావిస్తున్నాము.

1. రోజూ రెండు పూటలా వారితో కలిసి భోజనం చేయండి. వారికి రైతులు పడే కష్టాలను వివరించండి. ఎంత శ్రమిస్తే పంట చేతికి వస్తుందో తెలియచేయండి. పదార్థాలు వృథా చెయ్యకుండా తర్ఫీదు ఇవ్వండి.

2. వాళ్ళు తిన్న భోజనం ప్లేటు వాళ్ళే ఎత్తడం, కడుక్కోవడం నేర్పించండి. వాళ్లకు శ్రమ విలువ తెలుస్తుంది. పని విలువ అర్థమవుతుంది. మనపని మనం చేసుకోవడం నామోషీ కాదని తెలుస్తుంది.

3.పిల్లల్ని వంటింట్లోకి రానివ్వండి. వంటపనుల్లో పెద్దలకు సహాయం చేయనివ్వండి. వాళ్ళ సలాడ్స్ వాళ్లనే చేసుకోనివ్వండి.

4. ప్రతిరోజూ ఐదు కొత్త ఆంగ్ల పదాలు, ఐదు కొత్త తెలుగు పదాలు, సామెతలూ నేర్చుకునేటట్టు చూడండి.

5. మీ ఇంటి చుట్టుపక్కల వారితో పరిచయం చేసుకోమనండి. వాళ్ళతో ఒక అనుబంధం ఏర్పడనివ్వండి.

6. అమ్మమ్మ, బామ్మ, తాతగార్లతో కొన్నిరోజుల పాటు గడపనివ్వండి. పెద్దవారితో ఒక చక్కటి అనుబంధం ఏర్పడనివ్వండి. పెద్దవారి ప్రేమా భిమానాలు, అనుభవాలు, అలాగే వారు చెప్పే కథలు వారికి చాలా ఉపయోగం.

7.మీ పిల్లల్ని మీరు పనిచేసే చోటుకు తీసుకెళ్లండి. అక్కడ రోజూ మీరెంత కష్టపడి పనిచేస్తున్నారో చూస్తారు, అంతేకాకుండా... మీ కష్టార్జితపు విలువ కూడా వారికి తెలుస్తుంది.

8. రకరకాల వ్యాపారాలుండే బజార్లకు లేదంటే, వారం వారం జరిగే సంతకు తీసుకెళ్లండి. జాతర ఉంటే చూపించండి.

9. వాళ్ళతో మొక్కలు నాటించడం, మొక్కలను సంరక్షించడం... లాంటి పనులు చేయించండి. పెరట్లో కానీ కుండీలలో కానీ విత్తనాలు నాటించండి. వాళ్లకు రకరకాల చెట్ల గురించి, వాటి ప్రాముఖ్యత గురించి తెలియచేయండి. వృక్షాలు మనందరి జీవితాల్లో అంతర్భాగం అనే అవగాహన ఏర్పరచండి.

10. మీ చిన్ననాటి అనుభవాలను వారికి తెలియచేయండి. మీ కుటుంబ చరిత్ర గురించి అవగాహన కల్పించండి.

11. పిల్లలు సెలవురోజుల్లో పూర్తిగా ఇంట్లోనే ఉండకూడదు, బయటకెళ్ళి ఆడుకోవాలి. అలా ప్రోత్సహించండి. పిల్లలు ఆటల్లో గాయపడడం సహజం, అలాగే ఆటలాడితే మురికిగా అవ్వడం కూడా సాధారణం. కోప్పడకండి, వాళ్ళకి నొప్పి తెలియనివ్వండి. అస్తమానం సోఫాల్లో, కుర్చీల్లో కూర్చుంటే, లేదా బెడ్డమీద పడుకొని ఉంటే... బద్ధకస్తులుగా తయారవుతారు.

12. పెంపుడు జంతువులను పెంచుకోనివ్వండి.

ఈ లేఖ చదివాక అలాంటి మంచి విద్యాబుద్ధులు నేర్పించే పాఠశాలలోనే మన పిల్లల్ని చదివించాలి అనిపిస్తోందికదా!

(కేరళలోని ఒక పాఠశాల వేసవి సెలవులు ప్రకటిస్తూ తల్లిదండ్రులకు రాసిన లేఖ ఇది)

-సేకరణ: వెలిశెట్టి నారాయణరావు



'తప్పని తీర్పు'

ఒకడి రెక్కను వేరొకడు విరిచి
సొంత లెక్కన ఎగరేసు కెళితే
తన ఆస్తి హక్కుగ దోచి దాస్తే
రాజ్య బంధం కలిసి నిలిస్తే
అదే... అదే కదా కేపిటలిజం

దోచి నోళ్ళవి లెక్క తీసి
హక్కు ఎలా దక్కెనంటే
ఉన్న - లేని వర్గ చీలిక
సమాజాన తథ్యమవద
కష్ట ఫలికై పోరు లెగవద

రాజకీయం మలినమైతే
వర్గాల మధ్యే ఘర్షణైతే
అల్ప వర్గం ఓడిపోదా
అసంఖ్యాకులు గెలిచి రారా
అదే కదా శ్రముల పాలన

రెక్క చిందిన చెమట చుక్క
లెక్క తప్పక నోటి కందితే
ఎవడి కష్టం వాడు బొక్కే
రాజ్య లక్ష్యం శ్రమ పక్షమైతే
అదే... అదే కదా సోషలిజం
ఇది తప్పని సామాజిక తీర్పు

- ఉన్నం వెంకటేశ్వర్లు

మే డే స్ఫూర్తితో హక్కుల సాధనకు ఉద్యమించాలి...

"శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనే లేదు" అన్నారు.. ప్రముఖ అభ్యుదయ కవి శ్రీశ్రీ. శ్రమకు మించిన ఆయుధం లేదు. శ్రమశక్తి లేనిదే దేశం అభివృద్ధి చెందదు. అందుకే శ్రమను గుర్తించాలి, గౌరవించాలి. శ్రమ సంస్కృతిని అలవర్చుకోవాలి. కొన్ని పురాణ గాథల వల్ల కొన్ని రోజులు పండుగలుగా మారాయి. కొన్ని జాతీయ సంఘటనలు ఆయా సమాజాలకు పర్వదినాలు అయ్యాయి. కొందరు మహనీయులు... తమ ధైర్య సాహసాలను ప్రదర్శించి, తమ రక్తాన్ని చిందించి కొన్ని రోజులను చారిత్రాత్మక రోజులుగా మార్చారు. మేడే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. చికాగో నగరంలోని కార్మికశక్తి అద్వితీయమైన పోరాటం ద్వారా రక్తతర్పణం చేసి, తమ హక్కులను సాధించుకున్న దినం. తమ దేశంలో ఉండే కార్మిక వర్గానికే కాకుండా... ప్రపంచానికి అంతటికీ ఒక కొత్త వెలుగును అందించిన చిరస్మరణీయమైన దినం. కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్న పరిస్థితుల్లో "మేమూ మనుషులమే. మా శక్తికి కూడా కొన్ని పరిమితులుంటాయి. ఈ చాకిరీ చేయడం ఇక మా వల్ల కాదు..." అని పనిముట్లు కింద పడేసి, పోరాటంలో నిలిచి, చివరకు తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించిన చికాగో పోరాటం అజరామరం. 8గంటల పని, 8గంటల విశ్రాంతి, 8గంటల రిక్రియేషన్.. ఈ పోరాటం ద్వారా సాధించుకున్న అత్యంత విలువైన ఫలితాలు.


వరగంటి అశోక్
9493001171

పారిశ్రామిక విప్లవం వల్ల సరుకుల ఉత్పత్తి పెరిగి, యజమానుల మధ్య పోటీ ఎక్కువైంది. పరిశ్రమలు పెట్టుబడిదారుల చేతుల్లో ఉండడం వల్ల.. అధిక ఉత్పత్తి కోసం కార్మికులపై ఒత్తిడి పెంచి, అదనపు పని చేయించుకోవడం పరిపాటిగా మారింది. ఇది క్రమంగా శ్రమదోపిడీకి దారి తీసింది. పెట్టుబడిదారులు ఆర్థికంగా బలపడుతున్న సమయంలోనే. శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మికవర్గంలో చైతన్యం, సామాజిక స్పృహ పెరుగుతూ వచ్చాయి. ఇది సంఘటితశక్తిగా మారి శ్రమదోపిడీ నుండి విముక్తి కోసం పెట్టుబడిదారులపై తిరగబడడం మొదలైంది. ఈ పోరాటాల ఫలితంగా కార్మికుల హక్కుల రక్షణకు, సౌకర్యాల కల్పనకు పెట్టుబడిదారులు ఒప్పుకోక తప్పలేదు. ఈ తిరుగుబాట్లు కొన్నిచోట్ల బలహీనంగా, మరికొన్ని చోట్ల బలంగా ఉన్నప్పటికీ ప్రపంచంలో చాలా చోట్లకు విస్తరించాయి. 1805 సంవత్సరంలో గ్లాస్గోలోని నేత కార్మికులు వేతనాల పెంపు కోసం తిరగబడ్డారు. 1811లో నాటింగ్ హాంలో 'మెషిన్ బ్రేకర్' ఉద్యమం ఉధృతంగా సాగింది. 1812 సంవత్సరంలో స్కాట్లాండ్లోని చేనేత కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. 1837లో అమెరికాలోని ఫిలడెల్ఫియాలో పనిగంటల తగ్గింపు కోసం కార్మికులు పోరాటం సాగించారు. 1862 సంవత్సరంలో కలకత్తాలోని హౌరా రైల్వే స్టేషన్ లోని కార్మికులు నిర్ణీత పని గంటల కోసం సమ్మె చేశారు. ఇవన్నీ కార్మిక ఉద్యమానికి మచ్చుతునకలు మాత్రమే. 18, 19 శతాబ్దాలు ప్రపంచమంతా ఉధృతంగా సాగిన కార్మిక పోరాటాలకు ఆనవాళ్ళుగా నిలిచాయి. మే ఒకటి 1886 నాడు చికాగో నగరంలో 40వేల మంది కార్మికులు సమ్మె మొదలుపెడితే, మే 3 నాటికి వారి సంఖ్య లక్ష మందికి చేరుకుంది. ఈ సమ్మె ఉధృతమైన సమయంలో పారిశ్రామిక సంస్థల యజమానులు పోలీసుల సాయం కోరారు. హే మార్కెట్ వద్ద జరిగిన పోలీసు కాల్పుల్లో 8మంది కార్మికులు అసువులు బాశారు, 40మంది గాయపడ్డారు. వారిలో కూడా తదనంతరం ఏడుగురు చనిపోయారు. ఈ సమ్మెకు కారణం కార్మిక నాయకులేనని వారిపై నింద వేసి, హత్యా నేరం మోపి, ఉరిశిక్షను అమలు చేశారు, పోరాటాన్ని అణచివేయాలని చూశారు. ఈ ఉదంతంతో చికాగో ఉద్యమానికి ప్రపంచవ్యాప్తంగా మద్దతు లభించింది. అనేక దేశాల్లో ఈ హత్యాకాండను నిరసిస్తూ, నిరసనలు వెల్లువెత్తాయి. ఎట్టకేలకు ప్రభుత్వం దిగివచ్చి కార్మికుల డిమాండ్‌లకు ఒప్పుకొంది. 8గంటల పని సాధించబడింది. చికాగో



కాల్పుల్లో మరణించిన కార్మిక అమరవీరుల త్యాగానికి సంకేతంగా... ప్రతి సంవత్సరం మే 1న ఎర్రజెండా ఎగురవేసి, నివాళులు అర్పించడం, వారి త్యాగాన్ని శ్లాఘించడం జరుగుతున్నది.

వీరోచిత చికాగో పోరాట ఫలితంగా కార్మిక ఉద్యమాలు ప్రపంచమంతటా విస్తరించాయి. అనేక దేశాల్లో తమ హక్కుల సాధన కోసం కార్మికులు యజమానులపై తిరగబడ్డారు. సమ్మెలు, పికెటింగ్‌ల ద్వారా కార్మికశక్తిని సంఘటితం చేయబడింది. ఫలితంగా కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం, శ్రమదోపిడీ నియంత్రణ కోసం కార్మిక చట్టాల రూపొందించబడ్డాయి. కార్మికుల పనికి తగిన కనీస వేతనాల చెల్లింపు, పని వేళలు 8గంటలకు కుదింపు, కార్మికుల ఆరోగ్యం, భద్రతకు భరోసాగా నిలవడం, వివక్ష లేకుండా చూడడం, కార్మికులను తొలగించే సందర్భంలో కఠినమైన నిబంధనలు పాటించడం, బాల కార్మిక వ్యవస్థను రూపుమాపడం తదితర అంశాలపై ప్రభుత్వాలు నిర్దిష్టమైన చట్టాలు చేసి, వాటి అమలుకు పూనుకున్నాయి.

అయితే... ప్రపంచ వ్యాప్తంగా నేడు కార్మిక చట్టాల అమలుపై దాడి జరుగుతోంది. పెట్టుబడిదారులకు మేలు చేసే ఉద్దేశంతో కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తున్నారు. పోరాటాల ఫలితంగా సాధించబడిన కార్మికుల హక్కులను కాలరాసే ప్రయత్నాలు చేస్తున్నారు. భారతదేశంలో కూడా జూలై 1, 2022 నుండి అమలుచేయ తలపెట్టిన నూతన కార్మిక చట్టాల వల్ల కార్మికులకు తీరని నష్టం వాటిలనున్నది. 50శాతం బేసిక్ పే ఉండాలని చెబుతున్న నిబంధన వల్ల కార్మికుని చేతికి వచ్చే నెల జీతం తగ్గనున్నది. సేవింగ్స్, ప్రావిడెంట్ ఫండ్ పేరుతో కార్మికుల వేతన మినహాయింపులు పెంచి, తద్వారా వచ్చే డబ్బులను కార్పొరేట్ సంస్థల చేతిలో పెట్టే కుట్రలు జరుగుతున్నాయి. పని గంటల పెంపు, ఓవర్ టైం డ్యూటీల వల్ల కార్మికుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. కార్మికులను తొలగించే నిబంధనలను సరళీకృతం చేసే కుతంత్రాలు జరుగుతున్నాయి.

కార్మికుల హక్కుల సాధన కోసం సాగిన మహోజ్వలిత చికాగో పోరాట స్ఫూర్తితో నేడు ఉద్యమించవలసి ఉన్నది. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం పరితపిస్తున్న ప్రభుత్వాలపై పోరాటం సాగించవలసి ఉన్నది. 'మేం ఉద్యోగులం, మేం

> కార్మికుల హక్కుల సాధన కోసం సాగిన మహోజ్వలిత చికాగో పోరాట స్ఫూర్తితో నేడు ఉద్యమించవలసి ఉన్నది. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం పరితపిస్తున్న ప్రభుత్వాలపై పోరాటం సాగించవలసి ఉన్నది. 'మేం ఉద్యోగులం, మేం ఉపాధ్యాయులం, మేము కార్మికులం కాము' అనే భావన నుండి బయటపడి శ్రమశక్తితో, మేధోశక్తితో సరుకులను, జ్ఞానాన్ని అభివృద్ధి చేసే శ్రామికులమైన మనమంతా కార్మికులమే... అని గుర్తెరిగి, ఒకరికొకరు అండగా నిలవాలి. కార్మిక చట్టాల రక్షణ కోసం చేసే పోరాటాలలో ఉద్యోగులు సైతం పాల్గొనాలి. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేసే ఉద్యమాలలో కార్మికులు కూడా సంఘటితమవ్వాలి.

ఉపాధ్యాయులం, మేము కార్మికులం కాము' అనే భావన నుండి బయటపడి శ్రమశక్తితో, మేధోశక్తితో సరుకులను, జ్ఞానాన్ని అభివృద్ధి చేసే శ్రామికులమైన మనమంతా కార్మికులమే... అని గుర్తెరిగి, ఒకరికొకరు అండగా నిలవాలి. కార్మిక చట్టాల రక్షణ కోసం చేసే పోరాటాలలో ఉద్యోగులు సైతం పాల్గొనాలి. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేసే ఉద్యమాలలో కార్మికులు కూడా సంఘటితమవ్వాలి. శ్రమశక్తిని కించపరిచేలా వ్యవహరిస్తున్న పాలకుల దుశ్చర్యలను ఎదిరించి నిలబడాలి. శ్రమ దోపిడీకి గురవుతున్న ఐటీ రంగంలోని ఉద్యోగులు, కాంట్రాక్ట్ - ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కూడా కార్మిక వర్గ పోరాటాలలో మిళితం చేయాలి, వారికి కూడా పోరాట ఫలాలు అందేలా చూడాలి. సంఘటిత - అసంఘటిత రంగ కార్మికులు, ప్రభుత్వ - ప్రయివేటు ఉద్యోగులు, ఐటి - కాంట్రాక్ట్ - ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరూ ఒకే గొడుగు కిందకు చేరి, పోరాటాలను నిర్మించి, హక్కుల సాధన కోసం ఉద్యమించినప్పుడే కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాస్తున్న ఈ పాలకుల్లో అలజడి మొదలవుతుంది.

ప్లాస్టిక్ వస్తువులను వాడుతున్నారా?

❑ రకరకాల ఆకృతుల్లో, కంటికి ఇంపుగా అందాన్ని ఇస్తున్నాయని ఈ వస్తువులను వాడుతున్నాం. కానీ వీటి వల్ల దీర్ఘకాలిక వ్యాధులకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి.

❑ వేడి పదార్థాలను ప్లాస్టిక్ డబ్బాల్లో వేయడం శ్రేయస్కరం కాదు. మనకు



తెలిసినా కంగారులోనో, ప్రత్యామ్నాయాలు లేకనో వేసేస్తుంటాం. దాని వల్ల ఇప్పుడు ముప్పులేకపోయినా భవిష్యత్తులో క్యాన్సర్, ఎండోక్రైన్ సమస్యలకు దారితీస్తుంది. అందుకే లంచ్, టిఫిన్ బాక్సులు సిరామిక్ లేదా స్టీల్‌వి వాడటం మంచిది.

❑ పిల్లలు రంగులకు, ఆకృతులకు ఎక్కువగా ఆకర్షితులవుతారు. వారికి స్టీల్ డబ్బాలు నచ్చవు. అలాంటప్పుడు ప్యాకింగ్ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ఆహార పదార్థాలను చల్లార్చిన తర్వాతే ప్యాక్ చేయాలి.

❑ ప్లాస్టిక్ సీసాలు, డబ్బాలు ఎండకి ఎంత దూరంగా ఉంచితే అంతమంచిది. ఇవి ఎండకి ప్రభావితమై విష రసాయనాలను విడుదల చేస్తాయి. చెక్కతో చేసి లోపల సెరామిక్ కోటింగ్ ఉన్న లంచ్ బాక్సులు మార్కెట్లో విరివిగా దొరుకుతున్నాయి. వాటిని వాడితే ఆరోగ్యానికి ఆరోగ్యం, పర్యావరణానికి రక్షణగానూ ఉంటుంది.

మితిమీరిన గారం వద్దు



పిల్లల పెంపకంలో ప్రేమ, కోపం, గారాబం, క్రమశిక్షణ.. ఏదైనా ఓ పద్ధతిలో సాగాలి. దేనిలోనూ అతి కూడదు అంటున్నారు నిపుణులు. లేదంటే వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావాలు తప్పనిసరి అని హెచ్చరిస్తున్నారు.

❑ పిల్లలపై ప్రేమ చూపాలి. అలాగని అది హద్దులు దాటి మితిమీరిన గారంగా మారకూడదు. చాలామంది తల్లిదండ్రులు చిన్నారులు కోరగానే తెచ్చివ్వాలనుకుంటారు కానీ దాని వెనుక గల కష్టాన్ని మాత్రం తెలియనివ్వరు. కొందరైతే పిల్లలతో ఎక్కువ సమయం గడపలేకపోతున్నామన్న అపరాధ భావనతో కోరిందల్లా ఇస్తుంటారు. ఇదే అలవాటుగా మారితే.. 'అడిగితే చాలు.. ఏదైనా అమ్మానాన్న తెచ్చిస్తా'రనే భ్రమలోకి వెళ్లిపోతారు. తీరా ఏదైనా దక్కకపోతే భరించలేరు. తీవ్ర ఒత్తిడికి లోనవుతారు. కాబట్టి చిన్నప్పటి నుంచే అవసరాన్ని బట్టే కొనివ్వడం అలవాటు చేయాలి. కష్టం విలువ తెలిసేలా చూడాలి.

❑ మన పిల్లల ప్రవర్తన మనకు కాక ఇంకెవరికి బాగా తెలుస్తుంది? వాళ్లు చేస్తున్నది తప్పని తెలిసినా గారాబం చేయొద్దు. దాంతో తప్పు చేసినా పర్లేదనే ధోరణిలోకి వెళ్లిపోతారు. అమ్మానాన్నల అతి ప్రేమను అలుసుగా తీసుకొని మంచీచెడూ తేడా తెలియకుండా నచ్చింది చేసుకుంటూ వెళ్లిపోతారు. ఈ తీరు వారిని చెడు మార్గంలోకి నెట్టగలదు. భవిష్యత్తులో సమస్యలకీ దారి తీయొచ్చు. అలాగని ప్రతిసారీ తీవ్రంగా దండిచాలనీ ఏమీలేదు. మృదువుగా అయినా గట్టిగా చెప్పాల్సిందే. అప్పటికి బాధపడినా మంచీ చెడూ విచక్షణ తెలుస్తుంది.

❑ కొందరు అమ్మానాన్న 'మా చిన్నతనంలో ఇలా ఉండేది' అంటూ అతి క్రమశిక్షణ ప్రదర్శించాలి అనుకుంటారు. అంతా వారి భవిష్యత్తు కోసమనే అనుకుంటారు. కానీ.. ఈ తీరు పిల్లలను స్వేచ్ఛ లేదనుకొనేలా చేస్తుంది. ఇంట్లో అమ్మానాన్న కోరుకున్నట్లే ప్రవర్తించినా, బయట తమకి నచ్చినట్లు నడుచుకుంటారు. ఒక్కోసారి చెడు మార్గాలకీ ఆకర్షితులవుతారు. ముఖ్యంగా తల్లిదండ్రులపై ద్వేషాన్ని పెంచుకొనే ప్రమాదం ఉంది. ఈతరం పిల్లల ధోరణి, ఆలోచన వేరు. పాత పద్ధతుల్లో సాగాలనుకోవద్దు. వాళ్ల ఆలోచనలు, అభిప్రాయాలు తెలుసుకుంటూ మనమూ మారాలి. కఠినత్వానికి కాక మృదువైన ప్రవర్తనకి ప్రాధాన్యమివ్వాలి. అప్పుడే ఏది చెప్పినా సానుకూలంగా తీసుకుంటారు. ఆరోగ్యంతోపాటు ఆనందకర వాతావరణంలో పెరగగలుగుతారు.

మద్యం సేవించడం ఈ రోజుల్లో సర్వసాధారణమైన అయిపోయింది. ఇంట్లో ఏదైనా శుభకార్యం జరిగినా, ఎవరైనా చనిపోయినా, ఏది జరిగినా మద్యం తీసుకోవల్సిందే. ఇలా అప్పుడప్పుడు సందర్భాన్ని బట్టి మద్యం తీసుకునే వారు కొందరుంటే రోజూ అదే పనిగా తాగేవారు చాలా మంది ఉన్నారు. మొదట సరదా కోసం మొదలై, తర్వాత అదే అలవాటుగా మారిపోతుంది. వారికి తెలియకుండానే దానికి బానిసలై పోతున్నారు. దాని నుండి బయటపడటం అత్యంత కష్టమై పోతుంది. మరికొందరైతే మద్యం మత్తులో తమ జీవితాలనే నాశనం చేసుకుంటున్నారు. ఇలాంటి వారి వల్ల వారిపై ఆధారపడిన వారి జీవితాలు కూడా నాశనం అవుతున్నాయి. అలాంటిదే ఇప్పుడు మనం ఐద్వా అదాలత్ ద్వారా తెలుసుకోబోతున్న నిఖిత సమస్య.



మత్తుతో జీవితం చిత్తు

ఇప్పుడు నిఖితకు 26 ఏండ్లు. ఇంత చిన్న వయసులోనే జీవితం మొత్తం చూసేసినట్టుగా మాట్లాడుతుంది. ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇప్పుడు మళ్ళీ గర్భవతి. పెండ్లికి ముందు నిఖిల్‌కు మద్యం సేవించే అలవాటు ఉంది. కానీ అది నిఖిత దగ్గర దాచి పెట్టారు. 'ఏదో అప్పుడప్పుడు సరదా కోసం స్నేహితులు బలవంత చేస్తే కొంచెం తీసుకుంటాడు' అని చెప్పారు. పెండ్లికి రెండు రోజుల ముందు నిఖిత కుటుంబ సభ్యులకు నిఖిల్ మద్యం తీసుకుంటాడని, ఉద్యోగం కూడా ఏమీ లేదని తెలిసింది. అదే విషయం కూతురికి చెప్పి పెండ్లి రద్దు చేయిద్దామన్నారు నిఖిత తల్లిదండ్రులు. కానీ దానికి ఆమె ఒప్పుకోలేదు.

"నేను నిఖిల్‌ని మార్చుకుంటాను. పెండ్లి రెండు రోజుల ముందు ఆపేస్తే కుటుంబం పరువు పోతుంది" అని పెండ్లి చేసుకుంది. పెండ్లి అయిన నెల రోజులు ఇద్దరూ చాలా సంతోషంగా ఉన్నారు. కుటుంబ సభ్యులు కూడా నిఖిత తన భర్తను మార్చుకుంది అనుకున్నారు. కానీ ఆ జంట సంతోషం ఎక్కువ కాలం నిలవలేదు. అతను మెల్లమెల్లగా తాగడం మొదలుపెట్టాడు. "తాగడం మానేస్తాను అని నాకు మాట ఇచ్చావు కదా! మళ్ళీ ఇప్పుడు ఎందుకు తాగుతున్నావు" అని అడిగింది.

"నా స్నేహితులు బలవంతం చేస్తే తాగాను, వాళ్ళు వద్దని ఎంత చెప్పినా వినలేదు. వాళ్ళతో నా స్నేహం కట్ చేస్తాను. వాళ్ళ వల్ల మనకు గొడవలు రావడం నాకు ఇష్టం లేదు. నిజంగా నన్ను నమ్ము, నా కోసం మీ వాళ్ళందరినీ వదులుకొని వచ్చావు. నిన్ను జాగ్రత్తగా చూసుకోవడం నా బాధ్యత. పెండ్లి రోజే నిన్ను బాగా చూసుకుంటానని మీ అమ్మానాన్నలకు మాట ఇచ్చాను" అన్నాడు. అంత నమ్మకంగా చెప్పిన భర్త మాటలను నమ్మింది.

ఇలా తాగిన ప్రతి సారి ఏదో ఒకటి చెప్పడం, అది విని నిఖిత నమ్మడం. ఇది వారి రోజు వారి దినచర్యగా మారిపోయింది. పాప పుట్టింది. బాధ్యత పెరగడంతో ఇప్పుడైనా భర్త మారతాడనుకుంది. కానీ అప్పటి నుండి 'ఎందుకు తాగుతున్నావు' అని అడిగితే కొట్టడం మొదలు పెట్టాడు. ఇంట్లో భార్యా, భర్త, పాప మాత్రమే ఉండే వారు. ఇలా ప్రతి చిన్న విషయానికి కొట్టడం, దాంతో నిఖిత అలిగి పుట్టింటికి వెళ్ళడం. కొన్ని రోజులు చూసిన ఇరు కుటుంబాల పెద్దలు కూర్చొని మాట్లాడుకున్నారు.

కొన్ని రోజులు వాళ్ళు నిఖిత అత్తగారింట్లో ఉంటే మంచిదని నిర్ణయించారు. అక్కడే ఏదైనా పని చేసుకొని బతకమన్నారు. అలాగే బిడ్డతో పాటు ఆ జంట ఊరికి వెళ్ళింది.

అక్కడకు వెళ్ళినా నిఖిల్‌లో ఏ మాత్రం మార్పు రాలేదు. ఈలోగా రెండో పాప పుట్టింది. నిఖిల్‌ని ఉద్యోగం నుండి తీసేశారు. తాగొచ్చి ఉద్యోగం చేస్తానంటే ఎవరు ఒప్పుకుంటారు. అయినా ఎంత

> "నా స్నేహితులు బలవంతం చేస్తే తాగాను, వాళ్ళు వద్దని ఎంత చెప్పినా వినలేదు. వాళ్ళతో నా స్నేహం కట్ చేస్తాను. వాళ్ళ వల్ల మనకు గొడవలు రావడం నాకు ఇష్టం లేదు. నిజంగా నన్ను నమ్ము, నా కోసం మీ వాళ్ళందరినీ వదులుకొని వచ్చావు. నిన్ను జాగ్రత్తగా చూసుకోవడం నా బాధ్యత. పెండ్లి రోజే నిన్ను బాగా చూసుకుంటానని మీ అమ్మానాన్నలకు మాట ఇచ్చాను"

చెప్పినా వినేవాడు కాదు. దాంతో ఇద్దరు పిల్లల్ని తీసుకుని నిఖిత హైదరాబాద్‌లోని తల్లిదండ్రుల వద్దకు వచ్చేసింది.

ఆమె వచ్చిన ఆరు నెలలకు నిఖిల్ వచ్చి "నువ్వు నన్ను వదిలేసి వచ్చావు. నీవు లేకుండా నేను వుండలేను. ఇప్పుడు పూర్తిగా మారిపోయాను. అస్సలు తాగడం లేదు. నువ్వు నాతో ఉంటే చాలు ఇంక నాకు ఏమీ వద్దు. నీవు లేకపోతే నేను తాగి తాగి పిచ్చివాడిని అవుతాను. ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వు" అంటూ వేడుకున్నాడు.

నిఖిత కూడా సరే అని ఒప్పుకుని వెళ్ళింది. కొన్ని రోజులు బాగానే ఉన్నారు. మళ్ళీ ఏమైందో తెలియదు తాగడం మొదలుపెట్టాడు. ఈసారి ఇద్దరి తల్లిదండ్రులు వాళ్ళని పట్టించుకోలేదు. "మేము చెప్తే వినకుండా అతని మాటలు నమ్ముతున్నావు" అని అందరూ నిఖితనే తిట్టడం మొదలు పెట్టారు. దాంతో ఆమెకు ఏం చేయాలో అర్థం కాలేదు. తెలిసిన బంధువుల సహ కారంతో తన సమస్య పరిష్కరించుకునేందుకు ఐద్వా అదాలత్‌కు వచ్చింది.

లీగల్‌సెల్ సభ్యులు నిఖిల్‌ని పిలిపించారు. అతను లోపలికి వస్తుంటే విపరీతమైన మందు వాసన. దాంతో సభ్యులు అతన్ని రేపు ఉదయం తాగకుండా రమ్మని చెప్పి పంపించేశారు. లీగల్‌సెల్ వాళ్ళు చెప్పిన ప్రకారం నిఖిల్ తర్వాత రోజు తాగకుండా వచ్చాడు. "ఎందుకు నువ్వు ఇలా తాగుతున్నావు? దీని వల్ల నీతో పాటు నీ భార్య పిల్లలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. ఇది నీ జీవితానికి మంచిది కాదు. వెంటనే నువ్వు తాగుడు మానుకోకపోతే నీకే కష్టం. ఇక నీ భార్య నీతో రాలేనంటుంది. నీ తల్లిదండ్రులు నిన్ను వదిలేశారు. నీ భార్య కూడా వదిలేస్తే ఇక ఎవ్వరూ నిన్ను పట్టించుకోరు. నువ్వు రోడ్డుపైన బతకాల్సి వస్తుంది" అంతే..

"నాకు ఆరోగ్యం బాగోలేదు మేడం, కడుపులో నొప్పిగా ఉంటుంది. అందుకే మందు తాగుతున్నాను. ఇది తాగితే తగ్గిపోతుంది. తాగకపోతే మళ్ళీ కడుపులో నొప్పి వస్తుంది. అందుకే పొద్దున లేచినప్పటి నుండి రాత్రి పడుకునే వరకు తాగుతాను" అని చెప్పాడు.

దానికి లీగల్‌సెల్ సభ్యులు... "ముందు నువ్వు ఆస్పత్రికి వెళ్ళు. కడుపులో నొప్పి వస్తే తాగాల్సింది ఈ మందు కాదు. దానికి మందులు డాక్టర్లు ఇస్తారు. అంతే గానీ నీవు మద్యం తీసుకుంటే నీ సమస్య ఇంకా ఎక్కువవుతుంది కాని తగ్గదు" అని చెప్పారు.

దాంతో నిఖిత భర్తను తీసుకుని ఆస్పత్రికి వెళ్ళింది. అక్కడ అన్ని రకాల పరీక్షలు చేసి మద్యం తాగడం మానుకోకపోతే చాలా కష్టమని చెప్పారు. నిఖిత వెంటనే భర్తను రీహాబిటేషన్ సెంటర్‌లో చేర్పించింది. ఆ సెంటర్లోనే అతను ఆరు నెలలు ఉన్నాడు. అక్కడి నుండి వచ్చిన తర్వాత నిఖిల్ మందు తాగడం పూర్తిగా మానేశాడు. ఇప్పుడు భార్యాభర్తలిద్దరూ ఉద్యోగం చేసుకుంటున్నారు. ముగ్గురు పిల్లల్ని వాళ్ళ అమ్మమ్మ చూసుకుంటుంది.

మద్యానికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. అది ఒక్కసారి మన జీవితంలోకి వచ్చిందంటే ఇక అంతే. ఏది మంచి ఏది చెడు అనే ఆలోచన కూడా మన మెదడుకు ఎక్కదు. సమాజం, కుటుంబం

> నిఖిత భర్తను తీసుకుని ఆస్పత్రికి వెళ్ళింది. అక్కడ అన్ని రకాల పరీక్షలు చేసి మద్యం తాగడం మానుకోకపోతే చాలా కష్టమని చెప్పారు. నిఖిత వెంటనే భర్తను రీహాబిటేషన్ సెంటర్‌లో చేర్పించింది. ఆ సెంటర్లోనే అతను ఆరు నెలలు ఉన్నాడు. అక్కడి నుండి వచ్చిన తర్వాత నిఖిల్ మందు తాగడం పూర్తిగా మానేశాడు.

తాగుబోతులను ఎంతగా ద్వేషిస్తుందో నిత్యం చూస్తూనే ఉంటాము. చూస్తూ చూస్తూ అలాంటి ఘోరమైన పరిస్థితుల్లోకి వెళ్ళకపోవడం అందరి జీవితాలకు మంచిది.

– వరలక్ష్మి, 9948794051

సీఎం సభాస్థలికి నిప్పు

ఇంఫాల్ : మణిపూర్‌లో ఆ రాష్ట్ర సీఎం పాల్గొనాల్సిన ఒక కార్యక్రమానికి సంబంధించిన వేదికకు కొందరు దుండగులు నిప్పు పెట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్ షెడ్యూల్ ప్రకారం చురాచంద్‌పూర్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉన్నది. అలాగే, జిమ్ మరియు క్రీడా సౌకర్యాన్ని ప్రారంభించాల్సి ఉన్నది. అయితే, ముఖ్యమంత్రి రాకకు ముందే ఆయన పాల్గొనాల్సిన వేదికను కొందరు ధ్వంసం చేసి నిప్పంటించారు. వేదిక లోపల ఉన్న కుర్చీలు, ఇతర ఆస్తులను దుండగులు ధ్వంసం చేశారు. కొత్తగా నిర్మిస్తున్న జిమ్‌కు సంబంధించిన క్రీడా పరికరాలకు సైతం ఆందోళనకారులు నిప్పంటించారు.వెంటనే రంగంలోకి దిగిన స్థానిక పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టారు. అప్పటికే వేదిక లోపల ఉన్న వందలాది కుర్చీలు అగ్నికి ఆహుతయ్యాయి. అయితే, పరిస్థితి అదుపు తప్పటంతో చురాచంద్‌పూర్ యంత్రాంగం జిల్లాల్లో భద్రతను కట్టుదిట్టం చేసింది. అయినప్పటికీ అక్కడ టెన్షన్ వాతవరణమే నెలకొన్నది. అయితే, ఇండీజినియస్ ట్రైబల్ లీడర్స్ ఫోరమ్ నేతృత్వంలోనే ఈ దాడి ఘటన చోటు చేసుకున్నట్టు తెలిసింది. రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం నిర్వహించే రిజర్వ్ మరియు రక్షిత అటవీ , చిత్తడి నేలల సర్వేను ఈ ఫోరమ్ వ్యతిరేకిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం చర్చిలనూ కూలగొట్టిందని ఫోరమ్ ఆరోపించింది. సాక్షాత్తూ సీఎం పాల్గొనాల్సి ఉన్న వేదికకే దుండగులు నిప్పు పెట్టడం, హింస చెలరేగడంతో రాష్ట్ర పోలీసులు అప్రమత్తమయ్యారు. చురాచంద్‌పూర్‌లో ఆంక్షలు విధించారు. ఇంటర్నెట్ సేవలను తాత్కాలికంగా నిలిపివేశారు. 144 సెక్షన్‌ను విధించారు. ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో సీఎం పర్యటన వాయిదాపడింది.

బీజేపీ పప్పులుడకవ్

(మొదటిపేజీ తరువాయి)

భూములు, కార్మికులకు కనీస వేతనాల జీవో, ఇండ్ల స్థలాలకు పట్టాలు, మధ్యతరగతి ఉద్యోగులు, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, పీఆర్సీ, ఆర్టీసీ ఉద్యోగులు, కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యలు వంటి వాటిపై రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతి అందజేస్తామని అన్నారు. అప్పటికీ పరిష్కారం కాకపోతే, జూన్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ(ఎం) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కాంగ్రెస్‌తో పాటు అన్ని లౌకిక పార్టీలతో కలిసి బీజేపీకి వ్యతిరేకంగా పోరాడడానికి తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. పోడు భూముల సమస్యపై కాంగ్రెస్‌తో కలిసి పని చేశామని, అయితే బీజేపీని ఎదుర్కోవడానికి ఆ పార్టీ ఐక్యంగా లేదని అన్నారు. మునుగోడులో కాంగ్రెస్ తమను సంప్రదించిందని, కానీ అక్కడ కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తే బీజేపీకి అవకాశం ఇచ్చినట్లు అయ్యేదని పేర్కొన్నారు. ఉత్తర భారత దేశంలో చాలా ప్రాంతాల్లో బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఉందని అక్కడ తాము కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తామని అన్నారు.

బీసీ కుల గణన చేపట్టాలి

ముస్లిం రిజర్వేషన్ రద్దు చేసి, బిసిలకు పెంచుతామని అమిత్ షా చేసిన ప్రకటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బీసీ రిజర్వేషన్ అమలకు బిసి జనాభా లెక్కల తీయాలని పార్లమెంట్‌లో అన్ని పార్టీలు డిమాండ్ చేస్తున్నాయని, కానీ బీసీ ప్రధాని ఉన్నప్పటికీ ఆ డిమాండ్‌ను నెరవేర్చటం లేదని విమర్శించారు. నిజంగా బీసీలపై ప్రేముంటే, జనగణన ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. జనగణనలో కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. ముస్లింలు, బీసీల మధ్య చిచ్చు రేపే బదులు, బీసీ జనగణన చేపట్టి రిజర్వేషన్లు ప్రకటించాలని హితవు పలికారు.

ఫిర్యాదు అందకపోయినా..

(మొదటిపేజీ తరువాయి)

ఆందోళన వ్యక్తం చేసింది. వీటిని తీవ్ర నేరంగా పరిగణించింది. ఇవి దేశంలోని లౌకికత్వంపై ప్రభావాన్ని చూపుతాయని వెల్లడించింది. ద్వేషపూరిత ప్రసంగాల కేసులను నమోదు చేయకపోతే దానిని కోర్టు ధిక్కారంగా పరిగణిస్తామని సుప్రీంకోర్టు హెచ్చరించింది. కులం, మతం, ప్రాంతంతో సంబంధం లేకుండా ఎవరూ చట్టాన్ని ఉల్లంఘించకూడదని తెలిపింది. గతేడాది అక్టోబర్‌లో ద్వేషపూరిత ప్రసంగాలపై ఆందోళన వ్యక్తం చేసిన సర్వోన్నత న్యాయస్థానం నేరస్థులపై సుమోటోగా చర్యలు తీసుకోవాలని ఢిల్లీ, యూపీ, ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. తాజాగా న్యాయస్థానం ఈ ఆర్డర్ పరిధిని పొడిగించింది. తదుపరి విచారణను వచ్చేనెల 12కు వాయిదా వేసింది.

మనుధర్మంలో శూద్రుల స్థానమెక్కడ..?

(మొదటిపేజీ తరువాయి)

సర్కార్ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టటమే మా ప్రధాన లక్ష్యం. బడుగు బలహీన వర్గాల హక్కులకు సమాధి కట్టేందుకు ప్రయత్నిస్తున్న బీజేపీ పన్నాగాలను ప్రజల్లోకి తీసుకుపోవటమే ముఖ్యమైన కర్తవ్యం. బీసీ కుల గణను చేపట్టకుండా కేంద్రం కాలయాపన చేస్తున్నది.

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులు, మహిళలపై 300 శాతం మేర దాడులు, దౌర్జన్యాలు, లైంగికదాడులు పెరిగాయి. మరో పక్క మోడీ సర్కార్ పేదలపై విపరీతమైన భారాలు మోపుతున్నది. జన జాతరల ద్వారా వీటన్నింటినీ ప్రజలకు విడమరిచి చెపుతున్నాం.

మనువాదం దేశానికి ప్రమాదమా?

నూటికి నూరుపాళ్ల సమాజానికి అది మహా ప్రమాదమే. ప్రతి ఒక్కరూ మార్పును కోరుకుంటారు. అది సమాజ పురోగమనానికి ఉపయోగ పడాలి. బీజేపీ మాత్రం మనుధర్మం ద్వారా చాతుర్వర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తూ కుల ధర్మాన్ని యధాతథంగా ఉంచేందుకు ప్రయత్నిస్తున్నది. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వద్దనీ, మనుధర్మమే ఉండాలని ఆర్ఎస్ఎస్ ముఖ్యులు హెడ్గేవార్, గోల్వాల్కర్ చెప్పిన విషయాన్ని ఆ పార్టీ తూ.చా.తప్పకుండా అమలు చేస్తున్నది. అంతకు ముందు సావర్కర్ చెప్పింది కూడా అదే. వారి అజెండానే నేడు బీజేపీ ముందుకు తీసుకెళ్తున్నది. కులాన్ని బట్టి చదువులు, ఆస్తులు, శిక్షలు ఉండాలన్నదే మనుధర్మం ఉద్దేశం. ఇలా చేయడమంటే దేశాన్ని మళ్లీ వెనక్కి తీసుకుపోవడమే కదా! ఎన్ని మతాలున్నా, ఎన్ని వైరుధ్యాలున్నా ప్రజలందరూ ఐక్యంగా జీవిస్తున్న దేశంలో మతచిచ్చు పెట్టి లబ్ధి పొందేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నది.

బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్లను ఎత్తివేస్తున్నదనే ప్రచారంలో నిజముందా?

దేశంలోని కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ గద్దలు, ప్రయివేటు వారికి కట్టబెట్టటం ద్వారా మన ఆర్థిక సారభౌమత్వాన్ని మోడీ ప్రభుత్వం దెబ్బతీస్తున్నది. ప్రభుత్వ రంగాన్నంతా అమ్మేశాక ఇక రిజర్వేషన్లను ఎక్కడ అమలు చేస్తారు..? ఇది ఒక పెద్ద కుట్ర.

మరో పక్క రాష్ట్రాల హక్కులను హరించటం ద్వారా బీజేపీ సమాఖ్య వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నది. సామాజిక న్యాయం విషయంలోనూ ఉల్లంఘనలు కొనసాగుతున్నాయి. దేశంలో రోజురోజుకీ మహిళలపై, దళితులపై దాడులు పెరిగిపోతున్నాయి.వీటిని అడ్డుకోవాల్సిన అవసరం ఉంది. జన జాతర్ల సందర్భంగా ప్రయివేటు రంగంలో రిజర్వేషన్ల అవసరాన్ని గుర్తింపజేస్తున్నాం.

చిన్న పరిశ్రమలకు గడ్డుకాలం

(మొదటిపేజీ తరువాయి)

పన్ను నెట్‌వర్క్ (జీఎస్టీఎన్)తోనూ అనుసంధానమై ఉంటుంది. ఉద్యమ్ పోర్టల్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు దేశంలో దాదాపు 73,576 ఎంఎస్ఎంఈలు తమ రిజిస్ట్రేషన్లను రద్దు చేసుకున్నాయి. ఈ విషయాన్ని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) శాఖ సహాయ మంత్రి భాను ప్రతాప్ సింగ్ వర్మ ఇటీవల స్వయంగా రాజ్యసభకు లిఖితపూర్వంగా తెలిపారు.

మంత్రి ఇచ్చిన వివరాల ప్రకారం.. మొత్తం 1,57,89,528 ఎంఎస్ఎంఈలు పోర్టల్‌లో నమోదయ్యాయి. ఇందులో దాదాపు 1,52,18,776 యూనిట్లు సూక్ష్మ, 4,60,858 చిన్న, 41,078 మధ్య తరహా పరిశ్రమలు ఉన్నాయి. ఇందులో రిజిస్టర్ అయిన ఆయా సంస్థలు కోట్లాది మందికి ఉపాధిని కల్పిస్తున్నాయి. ఎక్కువగా తయారీ, సేవా రంగాల్లోని సంస్థలు ఉన్నాయి. ఇవి మూలధన లభ్యత సవాళ్లను ఎదుర్కొంటున్నాయి.

ఎంఎస్ఎంఈలు అధికంగా రద్దు, ఉపసంహరించుకున్న వాటిలో మహారాష్ట్ర టాప్‌లో ఉంది. ఆ రాష్ట్రం నుంచి 17,574, తమిళనాడు 6,570, ఉత్తరప్రదేశ్ 6,265, గుజరాత్ 6,115, రాజస్థాన్ 5,260 చొప్పున లైసెన్స్‌లు రద్దు అయ్యాయి. ఎంఎస్ఎంఈలు పెద్ద సంస్థల డిమాండ్లను తీర్చడానికి నిరాకరిస్తే వాటితో కలిసి పనిచేయమని బెదిరిస్తున్న దాఖలాలు ఉన్నాయి. 2022-23 బడ్జెట్‌లో మోడీ సర్కార్ ఎంఎస్ఎంఈ రంగానికి దాదాపు రూ.22,140 కోట్ల కేటాయింపులు చేసింది. ఇంతక్రితం ఏడాదితో పోల్చితే 42 శాతం అదనం అయినప్పటికీ.. వాటిని వ్యయం చేయడంలో, మద్దతును అందించడంలో విఫలం అయ్యిందనే తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ఆర్థిక వ్యవస్థకు దన్నుగా ఉన్న ఎంఎస్ఎంఈలకు మద్దతును ఇవ్వడం ద్వారా దేశ వృద్ధికి దోహదం చేయవచ్చని నిపుణులు సూచిస్తున్నప్పటికీ.. ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం గమనార్హం.

వారం రోజుల్లో ఇండ్ల పట్టాల పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)

సూచించింది. శుక్రవారం హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌లో మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఉపసంఘం సమావేశంలో సీఎస్ శాంతి కుమారి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్‌తో పాటు మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదలకు ఇండ్ల స్థలాల పంపిణీ అంశంపై సబ్ కమిటీ చర్చించింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు, ఏయే జిల్లాలో ఎన్ని పట్టాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయో గుర్తించి, జాబితాను సిద్ధం చేయాలని సీసీఎల్ఏను ఆ కమిటీ ఆదేశించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ పట్టాలు అందేలా చూడాలని స్పష్టం చేసింది. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిశీలించి, పంపిణీకి సిద్ధం చేయాలని ఆదేశించింది. జిల్లా కలెక్టర్లు రోజువారీగా సమీక్షలు నిర్వహించి, ప్రక్రియ వేగవంతం చేయాలని స్పష్టం చేసింది. దరఖాస్తు చేసుకున్న పేదలకు హక్కులు కల్పించి, వారి జీవితాల్లో ఆనందం నింపాలన్నదే సీఎం కేసీఆర్ ఆకాంక్ష అని పేర్కొంది. ఆ దిశగా అందరూ కృషి చేసి, అర్హులైన వారికి ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనం చేకూర్చాలని అభిప్రాయపడింది.

ఆచరణలోకి ఆకాంక్ష..

(మొదటిపేజీ తరువాయి)

అందుబాటులోకి తేస్తూ వారికి అంకితం చేయనుంది.

తెలంగాణ ప్రజల పాలనాకేంద్రంగా సీఎం కేసీఆర్ 2019, జూన్ 27న కొత్త సెక్రటరియేట్ భవనానికి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఇండో-పర్షియన్ నిర్మాణశైలిలో అత్యాధునిక హంగులతో నూతన భవనాన్ని తీర్చిదిద్దారు. రాష్ట్ర హైకోర్టు తరహాలోనే సచివాలయంపై డోమ్‌లు నిర్మించారు. రెండు డోమ్‌లపై జాతీయ చిహ్నాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. మొత్తం 34 డోమ్‌లను ఏర్పాటు చేశారు. సచివాలయానికి ముందు, వెనుక భాగాల్లో ఏర్పాటు చేసిన డోమ్‌లు అత్యంత ఎత్తయినవి. సుమారు 165 అడుగుల ఎత్తున ఉన్న డోమ్‌లపై జాతీయ చిహ్నాలను ఏర్పాటు చేయడంతో సుదూర ప్రాంతంనుంచి కూడా ఇవి స్పష్టంగా కనిపిస్తున్నాయి. రెండు గుమ్మటాలపై ఏర్పాటు చేసిన జాతీయ చిహ్నాలైన మూడు సింహాలతో దేశభక్తి, ఆత్మగౌరవ పతాకలా సచివాలయం తళుకులీనుతున్నది. ఇందులో నీటి సరఫరా కోసం హైడ్రో న్యూమాటిక్ వ్యవస్థ సైతం అందుబాటులో ఉంది. ఓవర్ హెడ్ ట్యాంక్‌ను అత్యవసర సమయాల్లో మాత్రమే ఉపయోగించేలా తగిన ఏర్పాట్లున్నాయి. వర్షపునీటిని స్టోర్ చేసేందుకు సంపునూ నిర్మించారు. భవనంపై పడిన నీటిచుక్కకూడా వధాకాకుండా అవి సంపులోకి చేరేలా చేసి జలసంరక్షణ ప్రాధాన్యతకు సచివాలయాన్ని మార్గదర్శిలా తీర్చిదిద్దినట్టు రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మీడియాను తోడ్కెళ్లి నూతన సచివాలయ పరిసరాలు, భవనంలోని మొదటి అంతస్థులోని రెండు శాఖలకు చెందిన ఛాంబర్లను చూపించారు. అనంతరం హోంమంత్రి మహ్మద్ మహమూద్ అలీ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, డీజీపీ అంజనీకుమార్, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్,ఎమ్మెల్యేలు కొత్త సెక్రటరియేట్‌ను సందర్శించారు.

కట్టిపడేసే డోమ్‌లు, ఫౌంటెన్లు

సచివాలయ ప్రాంగణంలో రెండు భారీ ఫౌంటెన్లను ఏర్పాటు చేశారు. 28 అడుగుల ఎత్తు, 58 అడుగుల వెడల్పుతో రెడ్ శాండ్‌స్టోన్‌తో వీటిని నిర్మించారు. హిందూ, దక్కనీ, కాకతీయ నిర్మాణ శైలుల మేళవింపుగా ఈ భవనాన్ని డిజైన్ చేశారు. నిజామాబాద్‌లోని కాకతీయుల కాలంనాటి నీలకంఠేశ్వర స్వామి ఆలయం, వనపర్తి రాజప్రాసాదాల్లోని శైలుల ఆధారంగా డోమ్‌లను తీర్చిదిద్దారు. గుజరాత్‌లోని సలంగ్‌పూర్ హనుమాన్ దేవాలయ నిర్మాణ శైలిని కూడా గుమ్మటాల్లో వాడారు. బయటివైపు ఆకర్షణీయంగా కనిపించే తాపడాలన్నీ ఎర్ర ఇసుకరాతితో, మధ్యలోని బురుజు రాజస్థాన్‌లోని ధోల్‌పూర్ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన ఇసుకరాతితో నిర్మించినట్టు అధికారులు చెప్పారు. ప్రఖ్యాత ఆర్కిటెక్ట్‌లు అయిన డాక్టర్ ఆస్కార్, పొన్ని కాన్సెసావోలు డిజైన్ చేశారని ఇంజినీర్ ఇన్ చీఫ్ ఐ.గణపతిరెడ్డి తెలిపారు.

గ్రీన్ కాన్సెప్ట్ విధానంలో నిర్మాణం

నూతన సచివాలయాన్ని గ్రీన్ కాన్సెప్ట్ విధానంలో నిర్మించారు. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చే విధంగా డిజైన్ చేశారు. చుట్టూ గదులు, మధ్యలో ఖాళీ స్థలం ఉంచారు. మొత్తం ఎనిమిది ఎకరాల స్థలాన్ని పచ్చదనం కోసం కేటాయించారు. పచ్చికతోపాటు మొక్కలను కూడా నాటారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో గ్రంథాలయాన్ని నిర్మిస్తున్నారు. తెలుగుతల్లి ఫ్లై ఓవర్‌వైపు 2,500 చదరపు అడుగుల విస్తీర్ణం లో క్యాంటీన్, అదే వరుసలో గుడి, బ్యాంకు, ఏటీఎం ఉంటాయి. సచివాలయ ప్రాంగణంలో రెండున్నర ఎకరాల్లో



560 కార్లు, 720 ద్విచక్ర వాహనాలు, నాలుగు బస్సులకు పార్కింగ్ సౌకర్యం కల్పించారు. సందర్శకులకోసం మరో 300 కార్లు పట్టేలా ఒకటిన్నర ఎకరాల్లో పార్కింగ్‌ను ఏర్పాటుచేశారు. రోజువారీ సందర్శకులు, అధికారులు, ప్రత్యేక సమావేశాల సందర్భంలో వచ్చే వాహనాలను దష్టిలో ఉంచుకొని ఆ మేరకు సిద్ధం చేశారు. ఈమేరకు ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్(ఐజీబీసీ) చైర్మెన్ శేఖర్‌రెడ్డి ప్రారంభోత్సవం రోజున సీఎంకు ప్రత్యేకంగా సర్టిఫికెట్‌ను అందజేయనున్నారు. సచివాలయం మీడియా సెంటర్ మాత్రం ప్రధాన భవనంలో లేదు. మెయిన్‌గేటు బయట ప్రత్యేకంగా మరో భవనాన్ని నిర్మించారు. అందులోనే పబ్లిసిటీ సెల్ సైతం ఏర్పాటు కానుంది.

ఆరో అంతస్థులో సీఎంవో

సచివాలయంలోని ఆరో అంతస్థులో సీఎం, చీఫ్ సెక్రటరీల ఛాంబర్లను ఏర్పాటు చేశారు. వీటితోపాటు సీఎం సిబ్బంది, ఆయన ప్రజలను కలిసేందుకు 'జనహిత' పేరుతో 250 మంది కూర్చునేవిధంగా సమావేశ మందిరం, మంత్రులు, అధికారులకు సరిపడా క్యాబినెట్ సమావేశం కోసం మరో హాలు, సీఎంను కలిసేందుకు వచ్చేవారికోసం ప్రత్యేక వెయిటింగ్ హాలును నిర్మించారు. కలెక్టర్లతో సమావేశాల నిర్వహణకు కూడా ప్రత్యేక సమావేశ మందిరాన్ని ఏర్పాటు చేశారు. కనీసం 25 మంది విశిష్ట అతిథులతో ముఖ్యమంత్రి కలిసి భోజనం చేసేందుకు ఓ అత్యాధునిక డైనింగ్ హాలును కూడా నిర్మించారు.

ప్రధాన ద్వారం...

సచివాలయ ప్రధాన ద్వారాన్ని నాలుగు భారీ తలుపులతో 29 అడుగుల వెడల్పు, 24 అడుగుల ఎత్తుతో ఏర్పాటు చేశారు. తలుపులపై ఇత్తడి పూతతో నగిషీలను కూడా చెక్కించారు. ఆదిలాబాద్ అడవుల్లోని టేకు కలపను ఉపయోగించి నాగ్‌పూర్‌లో వీటిని తయారు చేయించినట్టు అధికారిక సమాచారం. మొత్తం సచివాలయంలో 875 వరకు తలుపులు ఉండగా, ఇందులో దాదాపు 90 శాతం తలుపులు టేకు కలపతోనే తయారు చేశారు. కొన్ని మాత్రం ఇనుముతో చేయించినట్టు అధికారులు చెబుతున్నారు.

పటిష్టంగా ఫైర్‌సేఫ్టీ

భవనానికి నలువైపులా వెడల్పైన మెట్లదారితోపాటు మూడు, నాలుగు చొప్పున భారీ లిఫ్టులను ఏర్పాటు చేశారు. ఏమైనా ఇబ్బంది తలెత్తితే వెంటనే కిందకు చేరుకునేలా ఇవి ఎంతో ఉపయోగపడతాయని అధికారుల అభిప్రాయం. ఫైర్‌సేఫ్టీ వ్యవస్థను కూడా పటిష్టంగా ఏర్పాటు చేశారు. షార్ట్ సర్క్యూట్‌తో ఎక్కడా ఎలాంటి అగ్ని ప్రమాదాలకు తావులేకుండా ఉండేందుకు విద్యుత్ సరఫరా వ్యవస్థను ఎక్కడికక్కడ నిలిపివేసేలా తగిన ఏర్పాట్లు చేశారు.

నవతెలంగాణ

91 ఎఫ్ఎం ట్రాన్స్‌మిటర్‌లను ప్రారంభించిన ప్రధాని



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా 91 ఎఫ్ఎం ట్రాన్స్‌మీటర్‌లను శుక్రవారం ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. 18 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాలలోని 84 జిల్లాల్లో మొత్తం 91 ఎఫ్ఎం ట్రాన్స్‌మీటర్‌లు నేటి నుంచి పనిచేయనున్నాయి. దేశంలో ఎఫ్ఎం కనెక్టివిటీని పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. 18 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాలలోని 84 జిల్లాల్లో 100 వాట్ల 91 కొత్త ఎఫ్ఎం ట్రాన్స్‌మీటర్‌లను ఏర్పాటుచేశామని అన్నారు. సరిహద్దు ప్రాంతాలు, లక్షిత జిల్లాల్లో కవరేజీని పెంపొందించడం ప్రధాన ఉద్దేశమని పేర్కొంది. దీంతో ఎఫ్ఎం అవకాశం పొందలేని 2 కోట్ల మంది ప్రజలకు లబ్ది చేకూరుతుందని అన్నారు. ప్రధాన మంత్రి ప్రారంభించిన మన్‌కీ బాత్ కార్యక్రమం 100వ ఎపిసోడ్ త్వరలో ప్రసారం కానుంది. ఈ కార్యక్రమాన్ని వీలైనంత ఎక్కువ మందికి చేరువ చేసేందుకు ప్రభుత్వం యత్నిస్తోంది. ఈ సందర్భంగా కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ.. 'ఇది చారిత్రాత్మక చర్య. వినోదం, క్రీడలు, వ్యవసాయానికి సంబంధించిన సమాచారాన్ని స్థానికులకు చేరవేయడంలో ఇది ఎంతగానో దోహదపడుతుందని.. మన్ కీ బాత్‌కు ఆదరణ పెరిగిందన్నారు.

కృష్ణయ్య హంతకులపై చర్యలు తీసుకోవాలి

- బీహార్ సీఎంకు కేసీఆర్ లేఖ రాయాలి
- ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఐఏఎస్ అధికారి జీ కృష్ణయ్య 1994లో బీహార్లో హత్యకు గురయ్యారనీ, ఆ కేసులో జైల్లో ఉన్న నిందితుడు ఆనంద్ మోహన్‌ను అక్కడి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తుంటే ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ఎందుకు మౌనంగా ఉంటున్నారని బహుజనసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. హంతకుడు ఆనంద్‌మోహన్ విడుదల కోసం బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ జైలు నిబంధనల్నే మార్చడం సరికాదన్నారు. దీనిపై నిరసన తెలుపుతూ సీఎం కేసీఆర్ బీహార్ సీఎం నితీశ్‌కుమార్‌కు లేఖ రాయాలని డిమాండ్ చేశారు.

పరీక్షలు వాయిదా వేయాలి

ఈ నెల 30న ఒకేరోజు నాలుగు పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నారనీ, ఈ షెడ్యూల్‌ను మార్చాలని ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. రెండు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఏక కాలంలో పరీక్షలు ఎలా రాయగలుగుతారని ప్రశ్నించారు.

రైల్వే లైన్ల భద్రతకు తొలి ప్రాధాన్యత

- ద.మ.రైల్వే జీఎమ్ అరుణ్‌కుమార్ జైన్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రైల్వే లైన్ల భద్రతకు అధికారులు, సిబ్బంది తొలి ప్రాధాన్యత ఇవ్వాలనీ, దీనికోసం ఎప్పటికప్పుడు నిరంతర తనిఖీలు చేపట్టాలని దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అన్నారు. శుక్రవారంనాడాయన నాందేడ్ డివిజన్‌లోని ఆదిలాబాద్ - నాందేడ్ సెక్షన్‌ను తనిఖీ చేశారు. నాందేడ్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీమతి నీతి సర్కార్‌తో పాటు ఇతర సీనియర్ అధికారులు కూడా ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. తొలుత ఆదిలాబాద్ రైల్వే స్టేషన్‌లో తనిఖీలు జరిపారు. అక్కడి స్టేషన్ పరిసరాలు, పార్కింగ్, రిజర్వేషన్, టిక్కెటింగ్, వెయిటింగ్ హాల్, టాయిలెట్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్, బేబీ ఫీడింగ్ రూమ్‌తో పాటు ఇతర సౌకర్యాలన్నింటినీ పరిశీలించారు.

మెడికల్ చెకప్‌కు వెళ్ళేముందు మీడియా ముందుకు ఎందుకు తీసుకెళ్ళారు?

- అతిక్ అహ్మద్, సోదరుడి హత్యలపై యూపీ సర్కార్‌ని ప్రశ్నించిన సుప్రీం
- మూడు వారాల్లోగా సమగ్ర అఫిడవిట్ అందచేయాలని ఆదేశాలు

న్యూఢిల్లీ : పోలీసు కస్టడీలో వుంటుండగా, గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపీ అతిక్ అహ్మద్, అతడి సోదరుడు అష్రఫ్ హత్య జరిగిన తర్వాత తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాల్సిందిగా సుప్రీం కోర్టు శుక్రవారం యూపీ ప్రభుత్వాన్ని కోరింది. వారిద్దరిని అంబులెన్సులో నేరుగా ఆస్పత్రి గేటు వద్దకు తీసుకెళ్ళకుండా మీడియా ముందు ఎందుకు ప్రదర్శించారో చెప్పాల్సిందిగా యుపి ప్రభుత్వ అటార్నీని కోరింది. ఈ నెల 15న రొటీన్ మెడికల్ చెకప్ కోసం ప్రయాగ్‌రాజ్‌లోని మోతీలాల్ నెహ్రూ డివిజనల్ ఆస్పత్రికి రాత్రి 10.30గంటల సమయంలో పోలీసులు తీసుకువస్తుండగా, ఆ రాత్రి సమయంలో మీడియా సమావేశం సందర్భంగా జర్నలిస్టుల ముసుగులో వచ్చిన ముగ్గురు వ్యక్తులు వారిద్దరిని కాల్చి చంపారు. "వారిని ఆస్పత్రి ఎంట్రన్స్ వరకు నేరుగా తీసుకెళ్ళకుండా మధ్యలో ఎందుకు పరేడ్ చేశారు? మేం వీడియో చూశామని జస్టిస్ రవీంద్ర భట్, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన బెంచ్ సీనియర్ న్యాయవాది ముకుల్ రోహ్‌తగిని ప్రశ్నించింది. పైగా ఆ సమయంలో వారిని మెడికల్ చెకప్ కోసం తీసుకెళుతున్నట్లు ఆ దుండగులకు ఎలా తెలిసిందని ప్రశ్నించింది. పైగా ఏ ఆస్పత్రికి తీసుకెళుతున్నారో కూడా ఎలా తెలిసిందని వారు అడిగారు. దానిపై రోహ్‌తగి స్పందిస్తూ, ప్రతి రెండు రోజులకోసారి వారిని వైద్య పరీక్షల నిమిత్తం తీసుకువస్తామని, అందుకు పోలీసు కస్టడీ అవసరమవుతుందని, తమకు తెలిసినంతవరకు ఆ దుండగులు వరుసగా మూడు రోజుల నుండి వస్తున్నారని చెప్పారు. వారిద్దరు పోలీసు కస్టడీలో వుంటుండగా హత్యకు గురి కావడాన్ని రోహ్‌తగి సమర్థించుకోవడానికి ప్రయత్నించారు. దీనిపై బెంచ్ స్పందిస్తూ అతిక్, ఆయన సోదరుడు, కుమారుడు, మరో సహచరుడు హత్యలకు గురి కావడంపైతీసుకున్న చర్యల వివరాలను తెలియచేస్తూ మూడు వారాల్లోగా సమగ్ర అఫిడవిట్‌ను దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని సుప్రీం బెంచ్ ఆదేశించింది.

2047 వరకు వికాసిత్ భారతే లక్ష్యంగా కార్యక్రమాలు

- 75ఏండ్లలో చేయలేనిది ఐదేండ్లలో మోడీ చేశారు
- ఎన్ఐఆర్‌డీపీఆర్ డైరెక్టర్ జనరల్ నరేంద్రకుమార్
- మన్‌కీబాత్ స్టడీ రిపోర్టు విడుదల

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

'2047 వరకు వికాసిత్ భారతే లక్ష్యంగా మోడీ సర్కార్ కార్యక్రమాలు చేపడుతున్నది. 75ఏండ్లలో సరైన నేతృత్వం లేకపోవడంతో అభివృద్ధి జరగలేదు. కానీ ఐదేండ్లలోనే మోడీ అభివృద్ధి చేసి చూపించారు. కానీ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మీడియా వార్తలు రాస్తున్నది' అని ఎన్ఐఆర్‌డీపీఆర్ డైరెక్టర్ జనరల్ నరేంద్రకుమార్ అన్నారు. ప్రధాని మోడీ మన్‌కీ బాత్ 100వ ఎపిసోడ్‌ను పురస్కరించుకుని జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్థ (ఎన్ఐఆర్‌డీపీఆర్) రెండు ప్రధాన గ్రామీణాభివృద్ధి పథకాలైన 'స్వయం సహాయక బందాలు, అమృత్ సరోవర్ మిషన్‌లు- మన్‌కీ బాత్ కార్యక్రమం ప్రభావం'పై శుక్రవారం ఒక నివేదికను అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ముఖ్య ఆర్థిక సలహాదారు ప్రవీణ్ మహతో సమక్షంలో హైదరాబాద్ క్యాంపస్‌లో నరేంద్రకుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మన్ కీ బాత్ కార్యక్రమాల్లో ప్రధాని చేసిన వ్యాఖ్యలు స్వయం సహాయక సంఘాల్లో పరివర్తనాత్మక మార్పులను ఎలా సష్టించాయో వివరించారు. అధికారుల బృందం అధ్యయనం చేసిన 6 స్వయం సహాయక సంఘాల క్రాస్ కేస్ విశ్లేషణలో వారి సామాజిక, ఆర్థిక లాభాలలో మన్ కీ బాత్ ప్రస్తావనల తర్వాత గణనీయమైన మార్పులు వచ్చేట్టు వెల్లడైందని అన్నారు. గతంలో స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు పొదుపు చేసుకుని ఆర్థికంగా బలపడి వడ్డీవ్యాపారులను అడ్డుకున్నారు తప్ప సూక్ష్మ తరహా పరిశ్రమలను స్థాపించే స్థాయి రాలేదని తెలిపారు.

మేమూ భారతీయులమే..!

- అసోంలోని పౌరుల ఇక్కట్లు
- పౌరసత్వాన్ని నిరూపించుకోవడానికి పాట్లు
- సరైన పత్రాలు చూపెట్టకపోతే 20 లక్షల మంది సిటిజెన్‌షిప్ కోల్పోయే ఛాన్స్



న్యూఢిల్లీ : మోడీ పాలనలో సొంత దేశ పౌరులే తమ పౌరసత్వాన్ని నిరూపించుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నారు. ఈశాన్య రాష్ట్రం అసోంలో ఏండ్లుగా నివాసం ఉంటున్న ప్రజలకు తమ పౌరసత్వాన్ని నిరూపించుకోవాల్సిన స్థితి ఏర్పడింది. వారు భారతీయులే అని నిరూపించుకోవడానికి 1971 నాటి పత్రాలను అందించాలని ప్రభుత్వం చెప్తున్నది. దాదాపు 50 ఏండ్ల క్రితం నాటి ఆస్తి దస్తావేజు లేదా పూర్వీకుల పేరుతో ఉన్న జనన ధృవీకరణ పత్రం వంటివి సమర్పించాలంటే ఎలా సాధ్యమని అక్కడి పౌరులు ప్రశ్నిస్తున్నారు.

ఇలా దాదాపు 20 లక్షల మంది ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొంటున్నారు. ఈ సంఖ్య అసోం జనాభాలో ఐదు శాతం. ప్రభుత్వం చెప్తున్నట్టుగా తాము భారతీయులమేనని తగిన పత్రాలు చూపెట్టకపోతే వారి పౌరసత్వం తొలగిపోయే ప్రమాదమున్నది. దీనిపై ఇక్కడి ప్రజలు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. ఒక పక్క భారత్ అన్ని రంగాల్లో ముందుకు పోతున్నదని మోడీ ప్రభుత్వం ప్రపంచ వేదికల్లో సైతం ప్రచారం చేసుకుంటున్నది. కానీ, సొంత దేశంలోని ప్రజలనే పరాయిలుగా చేస్తూ వారిని ఆందోళనకు గురి చేస్తున్న విషయం అంతర్జాతీయ సమాజంలోనూ చర్చ జరగాలని సామాజిక కార్యకర్తలు, నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఫెడరల్ ఆడిట్ లోపభూయిష్టంగా ఉన్నదని గుర్తించిన తర్వాత అసోంలో ప్రక్రియ నిలిపివేయబడినప్పటికీ.. అధికార బీజేపీ దేశవ్యాప్తంగా ఇలాంటి ధృవీకరణ కార్యక్రమాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ఏది ఏమైనప్పటికీ.. అసోంలో ఓటు హక్కు కలిగిన వందలాది మంది అనుమానిత వలసదారులను అరెస్టు చేశారు. వారిని ట్రాన్సిట్ క్యాంపులు అని పిలిచే నిర్బంధ కేంద్రాలకు పంపింది.అరెస్టు భయంతో వేలాది మంది ఇతర భారతీయ రాష్ట్రాలకు పారిపోయారు. కొందరు బలవన్మరణాలకు పాల్పడ్డారు. ఇక్కడ అనుమానాస్పదంగా పౌరసత్వాన్ని కలిగి ఉన్నాయని ఆరోపించబడుతున్నవారిలో చాలా మందికి ఓటర్ కార్డులు, ఇతర గుర్తింపు కార్డులు ఉన్నాయి. ఏండ్లుగా ఇక్కడ జీవిస్తున్నారు. ఇప్పటికిప్పుడు వారి జనన ఆధారాలు చూపించాలంటే వారు ఎక్కడి నుంచి చూపిస్తారని సామాజిక వేత్తలు, పౌర సంఘాల నాయకులు ప్రశ్నించారు. బంగ్లాదేశ్ నుంచి వలస వచ్చారన్న పేరుతో కేవలం ఒక వర్గానికి చెందిన ప్రజలను లక్ష్యంగా చేసుకొని కేంద్రంలోని మోడీ సర్కారు, రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో లోక్‌సభ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో భావోద్వేగాలతో కూడుకున్న అంశాలపై రాజకీయాలు చేయడం బీజేపీకి అలవాటేననీ, ఇందులో భాగంగానే విదేశీ పౌరులంటూ ఇక్కడి ఒక వర్గం ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నదని చెప్పారు.

నేతన్నల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

- వారి సంక్షేమం, అభివద్ధి కోసం మరిన్ని కార్యక్రమాలు
- సమీక్షా సమావేశంలో మంత్రి కేటీఆర్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నేతన్నల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తున్నదనీ, ఇప్పటికే దేశంలో ఎక్కడా లేనివిధంగా నేతన్నల సంక్షేమం కోసం విభిన్న కార్యక్రమాలను చేపట్టిందని మంత్రి కేటీఆర్ అన్నారు. చేనేత శాఖపై శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన సమీక్షాసమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా చేనేత,జౌళి శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలు, వాటి అమలు తీరుపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేతన్నలకు అత్యంత సులువుగా ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా అధికారులు తమ కార్యాచరణ కొనసాగించాలని అన్నారు.

రాష్ట్రంలో చేనేత రంగాన్ని ఒక ప్రాధాన్యత రంగంగా తమ ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో మినీ టెక్స్‌టైల్ పార్కులు, టెక్స్‌టైల్ పార్కులు, అప్పారెల్ పార్కుల అభివద్ధి పరిచామని వివరించారు. ఆయా పార్కుల్లో ఇంకా మిగిలిపోయిన పనులు ఏమైనా ఉంటే వెంటనే వాటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో బ్లాక్ లెవెల్ క్లస్టర్ల పనితీరుపైనా, వాటి పురోగతి పైనా ఒక నివేదికను వెంటనే తయారుచేసి అందివ్వాలని ఆదేశించారు. గుండ్ల పోచంపల్లి అప్పారెల్ పార్క్, గద్వాల్ హ్యాండ్లూమ్ పార్క్ కార్యక్రమాలపైన కేటీఆర్ ప్రత్యేకంగా సమీక్షించారు.

చేనేత రంగంలోని నేతన్నల కళకు, వత్తికి మరింత ఆదాయం వచ్చేలా తీసుకోవాల్సిన కార్యక్రమాలపైన అధ్యాయనం చేయాలని అధికారులను మంత్రి ఈ సందర్భంగా కోరారు. చేనేత కార్మికులు అధికంగా ఉన్న నారాయణపేట, గద్వాల్, దుబ్బాక, కొడకండ్ల, మహాదేవపూర్, కొత్తకోట వంటి ప్రాంతాల్లో ప్రత్యేకంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన పనులపైన అధికారులు క్షేత్రస్థాయిలో మరింత అధ్యయనం చేసి, ప్రస్తుతమున్న పరిస్థితులకు అనుగుణంగా ఒక కార్యాచరణ రూపొందించాలన్నారు. ఆగస్టు 7న జరిగే జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, ఆ రంగంలోని అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్న నేతన్నలకు గుర్తింపునిచ్చేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో చేనేత మ్యూజియాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు.

ఒకవైపు చేనేతల అభివద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలను భారీ ఎత్తున కొనసాగిస్తూనే, వారి ఉపాధి కోసం నేతన్నలు విస్తతంగా ఆధారపడిన పవర్లూమ్ రంగం అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపైనా ప్రత్యేక దష్టి సారించాలని సూచించారు. ఇందుకోసం దేశంలోనే అత్యంత ఆదర్శంగా ఉన్న తమిళనాడులోని తిర్పూర్ క్లస్టర్ మాదిరి ఒక సమీకత పద్ధతిన, అత్యున్నత ప్రమాణాలతో కూడిన పవర్లూమ్ క్లస్టర్లను రాష్ట్రంలో అభివద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. అక్కడ ఉన్న ఆదర్శవంతమైన పద్ధతులను, అక్కడి నేతన్నలు తమ వత్తి నైపుణ్యాన్ని పెంచుకున్న తీరును, వారు అనుసరిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం (టెక్నాలజీ), జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు అనుగుణంగా చేస్తున్న నేత ఉత్పత్తుల తయారీ వంటి అనేక అంశాలపైనా విస్తతంగా అధ్యయనం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో చేనేత, పవర్‌లూమ్ కార్పొరేషన్ల చైర్మెన్లు ఎల్. రమణ, గూడూరిప్రవీణ్‌తోపాటు టెక్స్‌టైల్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు

కోట ఆనంద్‌రావును విడుదల చేయాలి

- కుల నిర్మూలన వేదిక విజ్ఞప్తి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కుల నిర్మూలన వేదిక కార్యదర్శి కోట ఆనందరావును వెంటనే విడుదల చేయాలని కుల నిర్మూలన వేదిక రాష్ట్ర కమిటీ పోలీసులకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాపని నాగరాజు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కోట ఆనందరావు ఉస్మానియా యూనివర్సిటీ విద్యాలయంలో పరిశోధన విద్యార్థి. గురువారం తన స్వగ్రామానికి వెళ్లిన సమయంలో రాత్రి మూడు గంటలకు సిర్పూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టుగా కుటుంబ సభ్యుల నుండి సమాచారం అందిందని నాగరాజు పేర్కొన్నారు. ఆయన కుల నిర్మూలన వేదిక రాష్ట్ర కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారని, తన గ్రామంలోని సమస్యలతోపాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే కోనప్ప దష్టికి, ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లే ప్రయత్నం సీరియస్‌గా చేస్తున్నారని గుర్తుచేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో, ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ట్రైబల్ యూనివర్సిటీ సాధన కోసం కషి చేశారని తెలిపారు. ఆనందరావు విడుదల కోసం పోలీసులు, ఎమ్మెల్యే కషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఫుట్‌బాల్ క్రీడాకారుడికి మంత్రి అభినందన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఫిలిప్పీన్స్‌లో ఈనెల 20 నుంచి 24వ వరకు జరిగిన ఏసియా 7ఎస్ ఛాంపియన్‌షిప్‌లో భారత ఫుట్‌బాల్ జట్టుతో రాణించిన హైదరాబాద్‌కు చెందిన తేజరెడ్డిని రాష్ట్ర క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్‌గౌడ్ అభినందించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి, వనపర్తి జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్ వామన్‌గౌడ్, వెంకట్‌రెడ్డి తదితరులతో కలిసి తేజరెడ్డిని మంత్రి ప్రశంసించారు.

పంటనష్ట పరిశీలనకు కాంగ్రెస్ బృందాలు

- ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇస్తాం : మహేష్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వడగండ్ల వర్షాలతో పంటలు, పండ్ల తోటలు భారీగా దెబ్బతిన్నాయని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ తరుపున నాలుగు బృందాలు పర్యటిస్తాయని చెప్పారు. అనంతరం రైతుల బాధలు, కష్టాలను పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వానికి వినతిపత్రాలిస్తామన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలు ఎం కోదండరెడ్డి,గడ్డం ప్రసాద్ కుమార్, అన్వేష్‌రెడ్డి, కోట నీలిమాతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితులు అధ్వాన్నంగా మారాయనీ, వారి వెంటనే అందుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో వ్యవసాయ అత్యవసర పరిస్థితి వెంటనే ప్రకటించి, రైతులను అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మెదక్, రంగారెడ్డి జిల్లాలకు గడ్డం ప్రసాద్‌కుమార్ బృందం, కరీంనగర్, ఖమ్మం జిల్లాలకు పి బలరాంనాయక్ బృందం, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు టి జీవన్‌రెడ్డి బృందం, వరంగల్ జిల్లాకు ఇ అనిల్‌కుమార్ బృందం పర్యటిస్తాయని తెలిపారు.

సీఎం కేసీఆర్ ఆశయాల మేరకు విధులు నిర్వహించాలి : మంత్రి గంగుల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం కేసీఆర్ ఆశయాల మేరకు అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని పౌరసరఫరాలు, బీసీ సంక్షేమశాఖల మంత్రి గంగుల కమలాకర్ ఆదేశించారు. సచివాలయానికి శాఖల తరలింపు నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆయన బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, పౌరసరఫరాల కమిషనర్ అనిల్ కుమార్‌తో సమీక్షించారు. ఆదివారం నూతన సచివాలయంలో తొలి సంతకం చేయబోయే ఫైలుకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఆహ్వానాలు

మే 14న చెన్నైలో జరిగే తన కుమారుడి వివాహానికి రావాల్సిందిగా మంత్రి గంగుల కమలాకర్‌ను బీసీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఆహ్వానించారు. ఈ మేరకు మంత్రికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాటా) తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) అమెరికాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్లో జూలైలో నిర్వహిస్తున్న 23వ తానా మహాసభలకు ముఖ్య అతిథిగా రావాల్సిందిగా మంత్రిని ఆహ్వానించింది. ఈమేరకు తానా ప్రతినిధులు ఆహ్వాన పత్రికను అందజేశారు.

పేపర్ లీకేజీ..సిట్ దర్యాప్తుపై హైకోర్టు సంతృప్తి

నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్ష పేపర్ల లీకేజీ వ్యవహారంపై దర్యాప్తును వేగవంతం చేయాలంటూ సిట్‌ను హైకోర్టు ఆదేశించింది. ఆ దర్యాప్తు ఆలస్యంగా ఆలస్యంగా కొనసాగుతున్నదని తెలిపింది. అయితే, దర్యాప్తు మాత్రం సంతృప్తికరంగానే ఉందని పేర్కొన్నది. లీకేజీ కేసును సీబీఐకి ఇవ్వాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్ దాఖలు చేసిన రిట్‌ను జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి శుక్రవారం విచారించారు. ఈ కేసులో మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని ఆయన తేల్చిచెప్పారు. తదుపరి విచారణను జూన్ 5కి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. అప్పటిలోగా సిటీ పోలీస్ కమిషనర్ దర్యాప్తుపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

ఆటోడ్రైవర్ మతి కేసులో నోటీసులు

హైదరాబాద్ నగరంలోని తుకారాంగేట్ పీఎస్‌లో ఈ నెల 25న చిరంజీవి అనే 32 ఏండ్ల ఆటోడ్రైవర్ అనుమానాస్పదంగా మృతిచెందిన కేసులో హెూం శాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీ, నగర పోలీస్ కమిషనర్, నార్త్ జోన్ డీసీపీ, గోపాలపురం ఏసీపీ, తుకారాంగేట్ ఎస్‌హెచ్‌ఓలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. చిరంజీవి మృతిపై పత్రికల్లో వచ్చిన వార్తను న్యాయస్థానం సుమోటో స్వీకరించి శుక్రవారం విచారించింది. చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారాంజీలతో కూడిన డివిజన్ బెంచ్ ఈ విచారణను చేపట్టింది.

హైకోర్టుకు సెలవులు

రాష్ట్ర హైకోర్టుకు వేసవి సెలవులను శుక్రవారం ప్రకటించారు. జూన్ 2 వరకు ఆ సెలవులు కొనసాగనున్నాయి. ప్రారంభంలో శని, ఆదివారాలు, ముంగింపులో శని, ఆదివారాలు కలిపితే ఈ నెల 29 నుంచి జూన్ 4 వరకు సెలువులు ఉంటాయి. ఈ కాలంలో ప్రతి మంగళవారం అత్యవసర కేసుల నమోదుకు రిజిస్ట్రీ అనుమతినిచ్చింది. వాటిని ప్రతి గురువారం హైకోర్టు వెకేషన్ కోర్టులు విచారిస్తాయి. మే 4, 11, 18, 25, జూన్ 1 తేదీల్లో ప్రత్యేక కోర్టులు అత్యవసర కేసుల్ని విచారిస్తాయి.

కోర్టు ధిక్కార నోటీసులు

కోర్టు ధిక్కార కేసులో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ అజారుద్దీన్, సెక్రటరీ విజయానంద్ తదితరులకు హైకోర్టు నోటీసులిచ్చింది. కోర్టు ధిక్కరణ చర్యలు ఎందుకు తీసుకోరాదో తెలియజేయాలని వారిని ఆదేశించింది. విచారణను జూన్ 23కి వాయిదా వేస్తూ జస్టిస్ టి.వినోద్‌కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

కష్టాల్లో బీజేపీ, కాంగ్రెస్, జేడీ(ఎస్)

- దూరమవుతున్న సాంప్రదాయ ఓట్ బ్యాంక్



న్యూఢిల్లీ : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. పార్టీల విమర్శలు, ప్రతి విమర్శలతో వాతావరణం వేడెక్కుతోంది. అయితే ప్రస్తుతం ముఖ్యంగా అన్ని రాజకీయ పార్టీలకు ఆయా పార్టీల సాంప్రదాయ ఓట్ బ్యాంక్ దూరమవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. దీంతో వీరి మద్దతును మళ్లీ ఎలా పొందాలో అనే విషయంపై పార్టీలు ప్రణాళికలు వేస్తున్నాయి.

సాధారణంగా కర్ణాటకలో బీజేపీకి లింగాయత్‌లు, కాంగ్రెస్‌కు వక్కలిగలు, అహిందలు, జనతాదళ్ (ఎస్)కు హస్సన్, మండ్యాలను సాంప్రదాయ ఓట్ బ్యాంక్‌కు భావిస్తుంటారు. అయితే తాజా ఎన్నికల్లో ఈ సాంప్రదాయ ఓట్ బ్యాంక్ దూరమవుతుందనే వార్తలు వస్తున్నాయి. ఇందుకు ఆ పార్టీలు చేసిన తప్పిదాలే కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు.

ముందుగా ప్రస్తుతం అధికారంలో బీజేపీ విషయానికి వస్తే ఈ పార్టీ గుజరాత్‌లో అనుసరించిన విధానాన్ని కర్ణాటకలో కూడా అమలు చేయాలని ప్రయత్నం చేసి తీవ్రంగా భంగపడింది. టిక్కెట్ల కేటాయింపులో ఒక తరానికి చెందిన ప్రముఖ నాయకులను పూర్తిగా పక్కన పెట్టింది. అయితే వీరిలో ఎక్కువ మంది లింగాయత్‌లు చెందిన నాయకులే ఉన్నారు. దీంతో తమకు టిక్కెట్లు రాకపోవడంతో లింగాయత్‌లకు చెందిన సీనియర్ నాయకులు జగదీశ్ షెట్టర్, లక్ష్మణ్ సవాదీ వంటి నాయకులు ఇతర పార్టీల్లోకి వెళ్లడంతో బిజెపికి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. మొత్తం లింగాయత్ ఓటర్లే బీజేపీపై ఆగ్రహంతో ఉన్నారు. దీంతో కమలం పార్టీకి ఈ ఎన్నికల్లో కష్టాలు తప్పవని భావిస్తున్నారు. జగదీశ్ షెట్టర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడం ఆ పార్టీకి ఎంతో లాభం చేస్తుందని బీజేపీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డానే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో వెల్లడించడం విశేషం. అయితే లింగాయత్‌లు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండటం కొత్త కాదు. 1991కు ముందు వారు కాంగ్రెస్ వైపునే ఉండేవారు. తరువాత నుంచి బీజేపీకి దగ్గరగా మారారు. కాగా, లింగాయత్‌లు మళ్లీ కాంగ్రెస్‌కు దగ్గర కావడం ఆ పార్టీకి మేలు చేస్తుందా..లేదా అనేది ఎన్నికల ఫలితాల ద్వారానే వెల్లడవుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఎందుకంటే లింగాయత్‌లు కాంగ్రెస్‌కు దగ్గర కావడం వల్లన వక్కలిగలు, అహిందలు వంటి వారు ఆ పార్టీకి దూరమయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

మరోవైపు జేడీ(ఎస్) పరిస్థితి కూడా ఇదేవిధంగా ఉంది. బీజేపీ, ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి 28 స్థానాల్లో టిక్కెట్లు ఇచ్చింది. సొంత నేతలను కాదని ఇంత మందికి టిక్కెట్లు కేటాయించడంపై సొంత క్యాడేర్, ఓటు బ్యాంక్‌లో అసంతృప్తి నెలకుంది. అలాగే దేవగౌడ కుటుంబంలోని గొడవలు కూడా జేడీ(ఎస్)కు ఇబ్బందులు సృష్టిస్తాయని భావిస్తున్నారు. హసన్ నియోజకవర్గం టిక్కెట్టు కోసం దేవగౌడ కుమారులు కుమార స్వామి, హెచ్‌డి రెవన్న భార్య భవానీ రెవన్న పట్టుపట్టారు. చివరికి ఈ స్థానాన్ని వేరే వారికి కేటాయించాల్సి వచ్చింది. ఇలాంటి పరిస్థితులతోనే 90 ఏళ్ల వయస్సులో కూడా దేవగౌడ ప్రచారం నిర్వహించాల్సి వస్తోంది. ఏదీ ఏమైనా ఈ సారి కర్ణాటక ఎన్నికలు చాలా ఆసక్తికరంగా సాగుతాయని విశ్లేషకులు చెబుతున్నారు.

అమిత్‌షా, యోగీలపై నిషేధం విధించండి : ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు

ప్రసుత్త ఎన్నికల్లో ప్రచారం చేయకుండా కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి అధిత్యనాథ్‌పై నిషేధం విధించాలని ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ విజ్ఞప్తి చేసింది. ఈ ఇద్దరు నాయకులు మైనార్టీలకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తున్నారని ఫిర్యాదు చేసింది. ఈ మేరకు అభిషేక్ సింఘ్వి, పవన్ కుమార్ బన్సాల్, ముకుల్ వాస్నిక్‌లతో కూడిన కాంగ్రెస్ నాయకుల ప్రతినిధి బృందం ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లను కలిసింది. అమిత్ షా, అదిత్యనాథ్‌లు ఈ ఎన్నికల్లో లబ్ది పొందడానికి నకిలీ, పక్షపాతం, మతపరమైన వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపింది. ఈ నాయకులపై ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయాన్ని ఎన్నికల కార్యాలయం వెలుపుల మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు.

తాటి వనంలో 'రియల్' చిచ్చు

పట్టణ పరిసరాల్లో నేలకొరుగుతున్న ఈత, తాటి వృక్షాలు

- అనుమతులు లేకుండా వేల కొద్ది చెట్లు నరికివేత
- పేరుకే సొసైటీలు.. ఉపాధి కోల్పోతున్న గీత కార్మికులు
- జిల్లాలోనూ నీరా పరిశ్రమల ఏర్పాటుకు డిమాండ్



(కామంచికల్ నుంచి కె.శ్రీనివాసరెడ్డి)

కామంచికల్.. అమ్మపాలెం.. తనికెళ్ల.. వెంకటగిరి.. గుర్రాలపాడు.. ఇలా తాటి, ఈత చెట్లు ఒక ఊరు తర్వాత మరో ఊరు.. వందలు, వేలకొద్ది వృక్షాలను స్థిరాస్తి వ్యాపారం కోసం ఇష్టానుసారంగా నేలకూల్చుతున్నారు. పట్టణాలకు సమీపంలో కొద్దోగొప్పో గీత వృత్తిదారునికి ఉపాధి లభిస్తుంటే.. అక్కడే చెట్లను నరికివేస్తుండటంతో కల్లుగీత కార్మికుల ఆవేదన వర్ణణాతీతం. సొసైటీ సభ్యుడన్న పేరేగానీ ఎటువంటి ఆదరువు లేకపోవడంతో ఊళ్లు విడిచి.. ప్రత్యామ్నాయ వృత్తుల వైపు గీతన్నలు మల్లుతున్నారు. పొరుగు రాష్ట్రాలకు వెళ్లి పొట్ట పోసుకుంటున్నారు. కేరళ, తమిళనాడు తరహాలో గీత సొసైటీలను పటిష్టం చేసి, రుణ, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి వృత్తిదారున్ని ప్రోత్సహించాలని వేడుకుంటున్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో నీరా పరిశ్రమల ఏర్పాటుకు సుమారు రెండేండ్ల కిందట ప్రభుత్వం మాట ఇచ్చినా.. హైదరాబాద్‌లో రెండు పరిశ్రమలు మాత్రమే ఏర్పాటయ్యాయి. మిగతా చోట్ల ఎక్కడా లేవు. కాగా, సొసైటీలో సభ్యునిగా నమోదయిన కల్లుగీత కార్మికులకు.. చెట్టు మీద నుంచి ప్రమాదవశాత్తు పడిపోయి నప్పుడు.. శాశ్వత వైకల్యం బారిన పడినా, ప్రాణాలు పోయినా.. ఇచ్చే రూ.5 లక్షల పరిహారం తప్ప గీత కార్మికులకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయ సహకారాలు అందట్లేదు. ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస గౌడ్ శనివారం ఖమ్మం జిల్లా పర్యటన నేపథ్యంలో తమ గోడు వెళ్లబోసుకునేందుకు పలువురు గీత కార్మికులు సిద్ధమవుతున్నారు.

బతుకులు వట్టిపోతున్నాయి..

ఒకప్పుడు గ్రామంలో 600 చెట్లుండేవి. ఇప్పుడు 250కి వచ్చాయి. వీటిలో 150 చెట్లను మాత్రమే 30 మంది గీస్తున్నాం. వెంచర్లు, కరెంట్ తీగలు, రోడ్ల కింద చెట్లన్నీ తీసేస్తుండటంతో చేసేది లేక వేరే పనులు వెతుక్కుంటున్నాం. ఖమ్మానికి ఇంత దగ్గరున్నందుకు లాభమే ఉంటది కానీ ప్రోత్సాహం లేదు.

- అనంతు లక్ష్మీనారాయణ, గౌడసంఘం మాజీ అధ్యక్షుడు, కామంచికల్

'రియల్' జోరులో 'గీత' వెతలు..

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముఖ్యంగా ఖమ్మం, కొత్తగూడెం, వైరా, పాల్వంచ, ఇల్లెందు పరిసర ప్రాంతాల్లో రియల్ వెంచర్లు వెలుస్తున్నాయి. నగర, పట్టణాలకు ఎటుచూసినా పది కి.మీ పైగానే వ్యవసాయ భూములు వెంచర్లుగా వెలిశాయి. ఖమ్మం రూరల్, అర్బన్, రఘునాథపాలెం, కామేపల్లి, చింతకాని, కొణిజర్ల, ముదిగొండ, నేలకొండపల్లి, కూసు మంచి, తిరుమలాయపాలెం మండ లాల్లో ఓవైపు 'రియల్' జోరు కొనసాగు తుంటే.. మరోవైపు జాతీయ ప్రాజెక్టులైన రోడ్లు, గ్రీన్‌ఫీల్డ్ హైవేలు, రైల్వేలైన్ లతో పాటు భారీ విద్యుత్ టవర్లు కూడా వ్యవసాయ భూముల నుంచే పోతున్నాయి. ఈ భూముల్లోని తాటి, ఈత చెట్లను ఎలాంటి అనుమతి లేకుండానే పెకిలించి వేస్తున్నారు. కొందరు కొన్ని చెట్లకు మాత్రమే అనుమతి తీసుకుని అదనంగా వృక్షాలను కొడుతున్నారు. ఎక్సైజ్ చట్టంలోని రూల్ 27 ప్రకారం తాటి, ఈత చెట్లను కొట్టాలంటే కలెక్టర్ అనుమతి తప్పనిసరి. లేనిపక్షంలో నాన్‌బెయిలబుల్ కేసు నమోదు చేయవచ్చు. కానీ అది అమలవుతున్న దాఖలాలు లేవు. రఘునాథపాలెం మండలం కామంచికల్‌లో కొన్ని రోజుల కిందట ఓ వెంచర్ కోసం ఏడెకరాల భూమి వరకు చదును చేశారు. దీని పరిధిలో పదుల సంఖ్యలో తాటి చెట్లను తొలగించేందుకు సిద్ధమయ్యారు. దాంతో గ్రామంలోని గీత కార్మికులు ఆందోళన నిర్వహించి, రోజుల తరబడి ధర్నాలు చేసినా చివరికి 'రియల్ వ్యాపారి'దే పైచేయి అయింది.

నూతన కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో ఉన్న అమ్మపాలెంలో 32 చెట్లకు పర్మిషన్ తీసుకుని 35 చెట్లను కొట్టారు. దీని విషయంలో గ్రామంలో గొడవలు జరుగుతున్నాయి.

ఇలానే వదిలేస్తే తాటి, ఈత చెట్లనేవే లేకుండా పోయి గీత వృత్తి పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటివి అనేకం నిత్యం చోటు చేసుకుంటుండటంతో భవిష్యత్‌పై గీత వృత్తిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

'గీత' సంక్షేమం.. నామమాత్రం...

ఖమ్మం జిల్లాలో 206 గీత సొసైటీలు, 15,600 మంది సభ్యులున్నారు. భద్రాద్రి కొత్తగూడెంలో 14 సొసైటీల్లో 157 మంది సభ్యులున్నారు. అయితే 1998-99 హైకోర్టు తీర్పు ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో సొసైటీలను రద్దు చేశారు. దీనికి ముందు ఈ జిల్లాలో 240 సొసైటీలుండేవి. రాష్ట్రంలో చాలాచోట్ల గీత సొసైటీల పరిస్థితి ఇలాగే ఉందన్న విమర్శలు ఉన్నాయి. రియల్ వెంచర్లతో వృత్తి కనుమరుగై.. కల్తీ కల్లు పెరిగిపోతుంది. ఈ సొసైటీల పటిష్టత, వృత్తి పరిరక్షణ, వృత్తిదారుల సంక్షేమం, చెట్లు కొడితే చర్యలు.. ఇవన్నీ నామమాత్రంగానే అమలవుతున్నాయని గీత వృత్తిదారుల ఆరోపణ. ఖమ్మం జిల్లాలో 200కు పైగా ఉంటే కేవలం 8 సొసైటీలకే బీసీ కార్పొరేషన్ నుంచి రుణాలందాయి. ప్రాజెక్టుల కింద చెట్లు పోతే ఈతకు రూ.1020, తాటికి రూ.1968 చొప్పున కట్టిస్తున్నారు. కానీ పట్టా భూమైతే యజమానికి దీనిలో సగం ఇచ్చేయాలి. గతంలో ఉన్న పన్నును తొలగించడం, 50 ఏండ్లు నిండితే పెన్షన్ సౌకర్యం, ప్రమాదం బారిన పడితే రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా, అది కూడా తాత్కాలిక వైకల్యమైతే రూ.10వేలు మాత్రమే పరిహారం.. ఇలా ఒకటి రెండు మినహా గీత వృత్తికి రక్షణ లేకుండా పోయిందని వృత్తిదారులు వాపోతున్నారు.

రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర 3వ మహాసభలకు..
ముస్తాబవుతున్న జనగామ



నవతెలంగాణ-జనగామ

రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మూడవ మహాసభలకు జనగామ ముస్తాబైంది. జనగామ పట్టణాన్ని తోరణాలతో అలంకరించారు. అలాగే, మహాసభ జరిగే వైష్ణవి గార్డెన్ అంతా ఎరుపెక్కింది. మహాసభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య తెలిపారు. శనివారం ఉదయం జనగామ జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ గ్రౌండ్ నుంచి వైష్ణవి గార్డెన్ వరకు వేలాది మందితో నిర్వహించే మహా ప్రదర్శనతో మహాసభ ప్రారంభం కానుంది. అనంతరం వైష్ణవి గార్డెన్స్‌లో రజకుల రక్షణ సదస్సు నిర్వహించనున్నారు. ఈ ప్రారంభ మహాసభకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, అలుగుబెల్లి నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు పాల్గొని ప్రసంగిస్తారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ మహాసభలో రజకుల సమస్యలపై చర్చించి ఉద్యమ కార్యరూపాన్ని రూపొందించనున్నట్టు ఆశయ్య తెలిపారు. మహాసభకు రాష్ట్రంలోని నలుమూలల నుంచి ప్రతినిధులు పాల్గొననున్నారు.

ఉపాధ్యాయ కుటుంబాలకు 'టీఎస్‌యూటీఎఫ్' భరోసా

- 'కుటుంబ సంక్షేమ నిధి' పథకానికి శ్రీకారం
- మే 2న నల్లగొండలో ప్రారంభరు
- జులై 1 నుంచి చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ కుటుంబాలకు భరోసా కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) ముందుకొస్తున్నది. అర్థాంతరంగా మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించి సాంత్వన కలిగించనుంది. రాష్ట్రవ్యాప్తంగా కుటుంబ సంక్షేమ నిధి (ఎఫ్‌డబ్ల్యూఎఫ్) అనే వినూత్న పథకానికి టీఎస్‌యూటీఎఫ్ శ్రీకారం చుట్టనుంది. నల్లగొండ జిల్లా టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయం కేంద్రంగా ఆ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఈ నిధిని వచ్చేనెల రెండో తేదీన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి లాంఛనంగా ప్రారంభిస్తారు. అదేరోజు ఉదయం పది గంటలకు టీఎస్‌యూటీఎఫ్ నల్లగొండ జిల్లా కార్యాలయంలో ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యాలయాన్ని కూడా ప్రారంభిస్తారు. అదేరోజు 'నేషనల్ కరికులమ్ ఫ్రేమ్‌వర్క్-2023 జాతీయ సమైక్యతకు తోడ్పడుతుందా?'అనే అంశంపై దాచూరి రామిరెడ్డి ఏడో వర్ధంతి సందర్భంగా స్మారకోపన్యాసానికి ప్రధాన వక్తగా మాజీ ఎమ్మెల్సీ, ప్రముఖ విద్యావేత్త వి బాలసుబ్రహ్మణ్యం హాజరవుతారు. టీఎస్‌యూటీఎఫ్ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమాలకు హాజరు కావాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. 'ఒక్కరి కోసం అందరూ...అందరి కోసం ప్రతి ఒక్కరూ' అనే నినాదంతో పరస్పర సంఘీభావం ప్రాతిపదికన జూన్ 30 వరకు ఈ పథకంలో చేరేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు వివరించారు. జులై ఒకటో తేదీ తర్వాత మరణించిన టీఎస్‌యూటీఎఫ్ సభ్యుల కుటుంబాలకు పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందజేస్తామని పేర్కొన్నారు. కనీసం ఐదువేల మందిని సభ్యులుగా చేర్పించి, ప్రతి ఒక్కరి నుంచి రూ.100 చొప్పున సంఘీభావ విరాళం వసూలు చేస్తామని తెలిపారు. మరణించిన సభ్యుని కుటుంబానికి రూ.15 రోజుల్లోగా రూ.ఐదు లక్షలు అందించాలనే లక్ష్యాన్ని నిర్ణయించుకున్నామని వివరించారు.

ఎఫ్‌డబ్ల్యూఎఫ్ చైర్మెన్‌గా చావ రవి

ఎఫ్‌డబ్ల్యూఎఫ్ పథకం నిర్వహణ కోసం జనరల్ కౌన్సిల్, కార్యవర్గం, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు అనే మూడు దొంతరల్లో పాలకవర్గాన్ని ఎన్నుకుంటారు. సభ్యత్వాలు పూర్తై, ఎన్నికలు జరిగి పూర్తి స్థాయి పాలకవర్గం ఏర్పడే వరకు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీనే ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యవర్గంగా, రాష్ట్ర ఆఫీసు బేరర్లు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లుగా వ్యవహరిస్తారు. ఈనెల తొమ్మిదో తేదీన నిర్వహించిన టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశంలో ఎఫ్‌డబ్ల్యూఎఫ్ ఆఫీసు బేరర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎఫ్‌డబ్ల్యూఎఫ్ చైర్మెన్‌గా చావ రవి, వైస్ చైర్మెన్‌గా కె జంగయ్య, కార్యదర్శిగా ఎం రాజశేఖర్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా టి లక్ష్మారెడ్డి, కోశాధికారిగా జి నాగమణి ఎన్నికయ్యారు. ప్రతి రెండేండ్లకు ఒకసారి టీఎస్‌యూటీఎఫ్ జిల్లా, రాష్ట్ర మహాసభలు జరిగే సందర్భంలోనే ఎఫ్‌డబ్ల్యూఎఫ్ పాలక వర్గానికి కూడా ఎన్నికలను నిర్వహిస్తారు. ఎఫ్‌డబ్ల్యూఎఫ్ పథకంలో సభ్యులుగా చేరేందుకు పలు నియమ నిబంధనలను పొందుపరిచారు. టీఎస్‌యూటీఎఫ్‌లో సభ్యులుగా ఉండి ప్రభుత్వ, ప్రభుత్వ ద్రవ్య సహాయంతో నిర్వహించబడుతున్న విద్యాసంస్థల్లో పనిచేస్తున్న రెగ్యులర్, ఫుల్ టైం కాంట్రాక్టు ఉపాధ్యాయులు ఈ పథకంలో సభ్యులుగా చేరొచ్చు. వారు తప్పనిసరిగా వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ మాసపత్రిక చందాదారులై ఉండాలని, ఒకవేళ లేకుంటే రూ.200 చెల్లించి వెంటనే చందాదారులుగా కావాలని నిబంధనల్లో పొందుపరిచారు. ఈ పథకంలో చేరినపుడు సభ్యత్వం రూ.200, కాషన్ డిపాజిట్ రూ.వెయ్యి చెల్లించాల్సి ఉంటుంది. ఈ కాషన్ డిపాజిట్ రిటైర్ అయినపుడు లేదా ఉద్యోగం కోల్పోయినపుడు వడ్డీతో కలిపి తిరిగి చెల్లించబడుతుంది.

హామీల అమలుకు చర్యలు తీసుకోండి

వారం రోజులపాటు మేడే ఉత్సవాలు

- విలేకరుల సమావేశంలో జూలకంటి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మ్యానిఫెస్టోను వెంటనే అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ఇంకా నాలుగు మాసాలు గడువు ఉందని, ఆలోపు హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లు, స్థలం ఉన్న వారికి 5 లక్షల ఆర్థిక సహాయం, లక్ష రుణమాఫీ, పోడు భూములకు పట్టాలు, పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ, వీఓఏల సమస్యల పరిష్కారం, రైతులకు కార్మికులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు.

ప్రపంచవ్యాప్తంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు మేడే ఉత్సవాలు జరుపుకుంటారన్నారు. కార్మికుల పోరాట ఫలితమే నేడు మేడే ఉత్సవాలు జరుపుకుంటున్నారని చెప్పారు. ఈనెల 1 నుంచి 7వ తేదీ వరకు మేడే ఉత్సవాలు జరపాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆనాడు కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 12 గంటల పని విధానం, కనీస వేతనం లేకుండా చేయడం, సంఘాలు పెట్టుకోకుండా నిషేధించడం, కార్మికుల సంక్షేమాన్ని ఎత్తివేయడం లాంటివి చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు సంఘటితంగా ఉండి పాలకుల విధానాలను అడ్డుకోవాలన్నారు. మే 1న సాయంత్రం నాలుగు గంటలకు మిర్యాలగూడలో భారీ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బహిరంగ సభ ఉంటుం దని చెప్పారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మూడవత్ రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, భవాండ్ల పాండు పాల్గొన్నారు.

లారీలు లేవని ధాన్యం కొనుగోళ్లు బంద్

నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై రైతుల రాస్తారోకో

- బైటాయించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి
- సమస్యను పరిష్కరించిన జాయింట్ కలెక్టర్





నవతెలంగాణ-మాడుగులపల్లి

లారీలు రావడం లేదంటూ వారం రోజులుగా ధాన్యం కొనుగోళ్లు బంద్ చేయడంతో రైతులు శుక్రవారం రోడ్డెక్కారు. రైతు సంఘం, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. కొనుగోలు కేంద్రంలో తక్షణం రైతుల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శి ముద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో కాంటాలు బంద్ చేశారు. దీంతో రైతులు నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఐదు రోజుల నుంచి లారీలు రావడం లేదని పూర్తిగా ధాన్యం కొనుగోలు నిలిపివేశారన్నారు. అకాల వర్షాలకు రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, వ్యవసాయ అధికారులు జోక్యం చేసుకోవాలని కోరారు. జిల్లా జాయింట్ కలెక్టర్ వచ్చే వరకు కదిలేది లేదని అక్కడే బైటాయించారు. విషయం తెలుసుకున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చారు. కొనుగోలు కేంద్రంలో అవకతవకలను పరిశీలించి పీఏసీఎస్ సిబ్బందిని మందలించారు. ప్రతిరోజూ కాంటాలు వేసిన ధాన్యాన్ని రవాణా చేయడానికి కనీసం ఐదు లారీలైనా పంపించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ప్రతి రోజూ వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడూ కొనుగోలు చేయిస్తామని అదనపు కలెక్టర్ భాస్కరరావు రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి లారీల కాంట్రాక్టర్ యాదగిరితో మాట్లాడారు. నాలుగు లారీలు తెప్పించారు. ధాన్యం కాంటాలు వేయించి బస్తాలను లారీలలో ఎక్కించే వరకు కొనుగోలు కేంద్రంలోనే ఉన్నారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, రైతు సంఘం మండల కార్యదర్శి దేవిరెడ్డి మల్లారెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రొండి శ్రీను, పుల్లెంల శ్రీకర్, సర్పంచ్ ఎర్ర కన్నయ్య, రవి, మాధవరెడ్డి, నర్సిరెడ్డి, నాగరాజు, నారాయణరెడ్డి, నాగయ్య, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇందిరాపార్కు వద్ద న్యాయవాదుల ధర్నా

- హెల్త్ స్కీమ్ రూ.5 లక్షలకు పెంచాలి
- అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్టు రూపొందించాలి
- ఐలూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బార్‌కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని అడ్వకేట్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఉదయం పది గంటలకు హైదరాబాద్‌లోని ఇందిరా పార్కువ వద్ద ధర్నా చేయనున్నట్టు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేట్ బార్‌కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ ప్రకటించారు. ఈ ధర్నాలో న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 2019 తర్వాత రాష్ట్రంలో కొత్తగా 12 వేల మంది న్యాయవాదులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకున్నారనీ, వారికి మెడికల్ స్కీమ్ అమలు కావడం లేదని తెలిపారు. వారందరికీ హెల్త్‌కార్డులివ్వాలని కోరారు. న్యాయవాదుల తల్లిదండ్రులకు కూడా ఆ స్కీమ్ వర్తించేలా చూడాలని కోరారు. మెడికల్ స్కీమ్‌ని రూ.2 లక్షలకే పరిమితం చేయడం సరిగాదని పేర్కొన్నారు. దాన్ని రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. మెటర్నిటీ కవరేజీని మెడికల్ స్కీమ్‌లో చేర్చాలని విన్నవించారు. రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల కోసం రూ.100 కోట్లు కేటాయించడం మంచి పరిణామేననీ, అయితే దాని అమలు తీరు సరిగా ఉండేలా చూడాలని కోరారు. 9 మందితో కూడిన సలహామండలిని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. సమాజానికి న్యాయ సేవలందిస్తున్న వారికి రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాప్యం చేయడం సరిగాదని పేర్కొన్నారు. దీనివల్ల కొందరు అడ్వకేట్లు తమ ప్రాణాలను కోల్పోవాల్సి వచ్చిందని తెలిపారు. దేశంలో న్యాయవాదులపై దాడులు పెరిగిపోతుండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్టు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులపై దాడులకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లపైనే ఇందిరాపార్కు వద్ద శనివారం ధర్నా చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని న్యాయవాదులకు ఆయన పిలుపునిచ్చారు.

ఛత్తీస్‌గఢ్‌లో ఘటనను కేస్ స్టడీగా తీసుకోవాలి

- సరిహద్దు జిల్లాల ఎస్‌పీలకు డీజీపీ సూచన

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రెండు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్ దంతేవాడ జిల్లాలో మావోయిస్టులు ఐఈడీ బాంబును ప్రయోగించి 10 మంది సాయుధ పోలీసులను బలిగొన్న సంఘటనను కేస్ స్టడీగా తీసుకోవాలని రాష్ట్ర పోలీసులకు డీజీపీ అంజనీకుమార్ సూచించారు. దండకారణ్యంలో ఆపరేషన్‌ను పూర్తిచేసుకుని వస్తున్న సాయుధ పోలీసుల కన్వాయ్‌పై మావోయిస్టుల దాడి ఆషామాసీఃగా తీసుకునే విషయం కాదని అన్నారు. ముఖ్యంగా అక్కడి పోలీసు స్టేషన్‌తో పాటు సీఆర్‌పీఎఫ్ క్యాంప్‌కు 1.4 కి.మీ. దూరంలోనే ఈ దాడికి మావోయిస్టులు సాహసించడం వారి తెగువను చూపిస్తున్నదని డీజీపీ అన్నారు. ఇటీవలి కాలంలో ఇది అతి పెద్ద ఘటనగా ఆయన అభివర్ణించారు.

2న ఢిల్లీకి సీఎం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం కేసీఆర్ వచ్చే నెల 2న ఢిల్లీ వెళ్లనున్నట్టు సమాచారం. ఢిల్లీ వసంత్ విహార్లో కొత్తగా నిర్మించిన భారత రాష్ట్ర సమితి జాతీయ కార్యాలయాన్ని మే 4న ఆయన ప్రారంభించనున్నారు. ఢిల్లీ నుంచి సీఎం అదేరోజు తిరిగి హైదరాబాద్‌కు వచ్చే అవకాశముంది. ఒకవేళ హైదరాబాద్ పర్యటన వాయిదా పడితే, ఆయన అక్కడే మరో నాలుగు రోజులు ఉండొచ్చని తెలుస్తున్నది.

రికార్డు స్థాయిలో 5.16 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు

- గతేదాది ఇదే రోజున కేవలం 1.90 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే
- రెండున్నర రెట్లు అధికంగా ఈ యాసంగిలో కొనుగోళ్లు : మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

యాసంగి ధాన్యం కొనుగోళ్లు గతేదాది ఇదే సమయానికన్నా రెట్టింపును మించి ప్రస్తుతం కొనసాగుతున్నాయని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలతో అల్లాడుతున్న రైతన్నలకు పూర్తి స్థాయిలో అండగా ఉండాలని అధికార యంత్రాంగానికి ఆయన దిశానిర్దేశం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో పౌరసరఫరాలశాఖ కమిషనర్ అనిల్ కుమార్, పౌరసరఫరాల సంస్థ జీఎం రాజారెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంత ధాన్యం వచ్చినా కొనుగోలు చేసేందుకు వీలుగా 7,142 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామనీ, ఇప్పటికే వీటిలో 4 వేలకు పైగా కేంద్రాలను ప్రారంభించి. గతేడాది సేకరించిన 1.90 లక్షల మెట్రిక్ టన్నుల కన్నా రెండున్నర రెట్లు అధికంగా (5.16 లక్షల మెట్రిక్ టన్నులు) ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. ఆ రకంగా ప్రతి రోజు 90 వేల మెట్రిక్ టన్నులకుపైగా సేకరిస్తున్నట్టు చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో వర్షాల నుంచి రక్షణ కోసం 100 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి సరిపడా 1,45,163 టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయనీ, ప్యాడీ క్లీనర్లు 6,055, వెయింగ్ మిషన్లు 12,671, ఇతరత్రా మౌలిక సదుపాయాలను సైతం కల్పించామని వివరించారు. ప్రతిపక్ష పార్టీల నేతలు రాజకీయాలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి బాయిల్డ్ రైస్ కొనుగోలుకు సానుకూలంగా నిర్ణయం వచ్చేలా చూడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కనీస నాణ్యతా ప్రమాణాల మేరకే రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం సేకరించాల్సి ఉంటుందని చెప్పారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యం విషయంలో కేంద్రం సహకరించ చకున్నా రాష్ట్ర ప్రభుత్వమే రైతులను ఆదుకుంటున్నదని తెలిపారు. వీటిని రైతులు ఆరబోసి కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవచ్చని సూచించారు.

గీతవత్తి కార్మికుల మరణాలు నివారించాలి

సేఫ్టీ యంత్రాలు అందించాలి

అధికారులకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆదేశాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

గీత వత్తి సాంప్రదాయ పద్ధతిలో కొనసాగడం వల్ల ప్రమాదవశాత్తు మరణాలు సంభవిస్తున్నాయనీ, వాటిని నివారించేందుకు వృత్తిదారులకు సేఫ్టీ యంత్రాలు అందించాలని రాష్ట్ర ఆబ్కారీ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. దీనికోసం తక్షణం అవసరమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన అధికారులతో మాట్లాడారు. తాటిచెట్లపై నుంచి పడి శాశ్వత అంగవైకల్యం కలిగి కుటుంబాలు నానా అవస్థలు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పైలట్ ప్రాజెక్ట్ వివరాలు, విధివిధానాల కార్యాచరణ వివరాలు త్వరగా అందిస్తే, సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి, అనుమతి తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ డేవిడ్ రవికాంత్, సహాయ కమిషనర్ చంద్రయ్య గౌడ్ పాల్గొన్నారు.

అవినీతి ఎమ్మెల్యేలను కేసీఆర్ ప్రోత్సహిస్తున్నారా?

- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

నవతెలంగాణ- జగిత్యాలటౌన్

దళితబంధు పథకం అమలులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను ప్రోత్సహిస్తున్నారా అంటూ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సీఎం కేసీఆర్‌ను ప్రశ్నించారు. జగిత్యాల పట్టణంలోని స్థానిక ఇందిరాభవన్‌లో శుక్రవారం మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడారు. దళితబంధు పథకం తన ఆత్మబంధు వంటిదని చెప్పిన సీఎం కేసీఆర్.. పథకం అమలులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అవినీతి ఎమ్మెల్యేల చిట్టా తన దగ్గర ఉందని చెప్పిన కేసీఆర్ ఆ ఎమ్మెల్యేలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీఎం పరోక్షంగా వారి అవినీతిని ప్రోత్సాహించినట్టేనని అన్నారు. దళిత ఉప ముఖ్యమంత్రిగా ఉన్న రాజయ్యపై ఆరోపణలు వచ్చిన వెంటనే పదవి నుంచి తొలగించిన కేసీఆర్.. అవినీతిపై ఎమ్మెల్యేలకు సంబంధించి ఆధారాలు ఉన్నప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దళితబంధు ప్రతి ఒక్కరికీ ఇచ్చామని చెబుతున్న ప్రభుత్వం కేవలం మీడియాలో ప్రకటనలతోనే పబ్బం గడుపుకుంటోందని ఆరోపించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో నియోజకవర్గంలోని 1,500 మందికి లబ్ది చేకుర్చుతామని రూ.15,700 కోట్ల బడ్జెట్ కేటాయింపు చేసి ఇప్పటికీ రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని విమర్శించారు.

వాచ్‌మెన్‌ను భవనం పైనుంచి తోసిన యువకులు

- తీవ్రంగా గాయపడి మృతి

నవతెలంగాణ - బంజారాహిల్స్

తాగి గొడవ చేయొద్దన్నందుకు ఓ లాడ్జి వాచ్‌మెన్‌ను యువకులు భవనం పై నుంచి తోసేయడంతో అక్కడికక్కడే ప్రాణం కోల్పోయాడు. ఈ ఘటన హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం..

బంజారాహిల్స్ కృష్ణానగర్‌లో శ్రీ రాఘవేంద్ర లాడ్జిలో యాదగిరి(52) అనే వ్యక్తి వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. ఇదిలా ఉండగా, ఓ సినిమా పాట షూటింగ్ కోసం చెన్నై నుంచి 12 మంది డాన్సర్లు హైదరాబాద్ వచ్చారు. కృష్ణానగర్‌లోని రాఘవేంద్ర లాడ్జిలో వారు బస చేశారు. గురువారం అర్ధరాత్రి అంతా కలిసి లాడ్జి టెర్రస్‌పై మద్యం సేవించి అల్లరి చేశారు. దాంతో వాచ్‌మెన్ యాదగిరి పైకి వెళ్లి గొడవ చేయొద్దంటూ నచ్చజెప్పే ప్రయత్నం చేశాడు. కానీ, మద్యం మత్తులో ఉన్న మణికంఠ అనే డాన్సర్ వాచ్‌మెన్‌ను కొట్టాడు. మొబైల్ లాక్కొని పగులగొట్టాడు. అంతటితో ఆగకుండా యాదగిరిని కొడుతూ మూడో అంతస్తులోకి లాక్కొచ్చి కిటికీ నుంచి కిందకు తోసేశాడు. తీవ్రంగా గాయపడిన యాదగిరిని ఆస్పత్రికి తరలిస్తుండగా పరిస్థితి విషమించి చనిపోయాడు. ఈ మేరకు నలుగురు యువకులను అదుపులోకి తీసుకున్న బంజారాహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. వెస్ట్ జోన్ డీసీపీ జోయల్ డేవిస్ లాడ్జికి చేరుకొని క్లూస్ టీంతో వివరాలు సేకరించారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు కార్పొరేటర్ వినతి



నవతెలంగాణ-ఉప్పల్

రామంతపూర్ డివిజన్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, డివిజన్ అభివద్ధికి తోడ్పాటు అందించాలని కోరుతూ కార్పొరేటర్ బండారు శ్రీవాణి జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లోని భరత్ నగర్, శాంతినగర్‌లలో నెలకొన్న సమస్య ను పరిష్కరించాలని కోరారు. డివిజన్ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకార అందించాలన్నారు. అందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే సంబంధిత అధికారులను పంపించి పరిశీలిస్తామని తెలిపారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

- ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత



నవతెలంగాణ-ఉప్పల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు చూసి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నట్టు ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత తెలిపారు. వారి ఆధ్వర్యంలో శుక్రవారం టీడీపీ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్ మాట్లాడుతూ మైనార్టీలకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి మైనార్టీలకు అండగా నిలుస్తుంది అన్నారు.

సమస్య త్వరలో పరిష్కారం అవుతుంది

- ఆందోళన వద్దు
- చింతబావి బస్తీ బాధితులకు డిప్యూటీ స్పీకర్ పద్మారావు భరోసా

నవతెలంగాణ-సిటీబ్యూరో

సమస్య త్వరలో పరిష్కారం అవుతుందని బస్తీవాసులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డిప్యూటీ స్పీకర్ పద్మారావు చింత బావి వాసులకు భరోసా ఇచ్చారు. శుక్రవారం ఆయన జలమండలి ఈఎన్సీ, ఆపరేషన్స్ డైరెక్టర్ -1 అజ్మీరా కృష్ణతో కలిసి బస్తీలో పర్యటించారు. సికింద్రాబాద్ మెట్టుగూడలోని చింతబావి బస్తీలో గురువారం కలుషిత తాగునీరు సరఫరా అయిందనే కథనాల నేపథ్యంలో జలమండలి ఈఎన్సీ, ఆపరేషన్స్ డైరెక్టర్ -1 అజ్మీరా కష్ణ, డిప్యూటీ స్పీకర్ పద్మారావు ఆ ప్రాంతాన్ని శుక్రవారం సందర్శించారు. 25న మంగళవారం తాగునీరు సరఫరా అయిన మొదటి 5-10 నిమిషాల వరకు కలుషిత నీరు సరఫరా అయినట్టు గుర్తించిన స్థానిక లైన్ మెన్‌లు అధికారులకు సమాచారం అందించారు. దీంతో అప్రమత్తమైన అధికారులు వెంటనే సరఫరాను నిలిపివేశారు. ఆ నీటిని వినియోగించొద్దని స్థానికులను అప్రమత్తం చేశారు. తాత్కాలికంగా ట్యాంకర్ ద్వారా బస్తీవాసులకు తాగునీరు సరఫరా చేశారు.



వెంటనే పొల్యూషన్ చెకింగ్

నీరు ఎక్కడ కలుషితం అయిందనే విషయం తెలుసుకోవడానికి పొల్యూషన్ చెకింగ్ యంత్రంతో పైపు లైనును పరీక్షించారు. ఈ క్రమంలో అక్కడున్న సీవరేజీ మ్యాన్ హోల్‌కు దగ్గరలో ఉండే ఒక గృహ కనెక్షన్ నుంచి మంచినీటి పైపు లైనులోకి మురుగు నీరు కలిసినట్లు అధికారులు గుర్తించారు. ఇదిలావుండగా 27న గురువారం సైతం మొదటి కొన్ని నిమిషాల వరకు కలుషిత నీరు సరఫరా అయింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు పైప్‌లైన్‌ను పరీక్షించారు. అప్పటికే అందులో నిలిచివున్న మురుగు నీరు కలవడంతోనే కలుషితమయ్యాయని నిర్ధారణకు వచ్చిన స్థానిక అధికారులు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దాంతో సంబంధిత సీజీఎం, క్వాలిటీ సెల్ జీఎంలు ఘటనా స్థలాన్ని సందర్శించి క్లోరిన్ పరీక్షలు నిర్వహించారు. అందులో క్లోరిన్ శాతం 0.2 పీపీఎంగా ఉందని తేలింది. స్థానికులను అప్రమత్తం చేసిన అధికారులు ఆ ప్రాంత బస్తీ దవాఖానా వైద్యుల్ని సంప్రదించి బాధితుల ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. జలమండలి ఉన్నతాధికారులు ఆ ప్రాంతానికి వెళ్లి బాధితుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. బస్తీవాసుల్లో కొంతమంది డయేరియా, జ్వరంతో బాధపడుతున్నారని వైద్యులు సూచించారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారు ఆరోగ్యంగానే ఉన్నారని వైద్యులు ఉన్నతాధికారులకు వివరించారు.

కొత్త పైప్‌లైన్ వేయాలని డిప్యూటీ స్పీకర్ ఆదేశం

జలమండలి ఈఎన్సీ, ఆపరేషన్స్ డైరెక్టర్ -1 అజ్మీరా కృష్ణతో కలిసి డిప్యూటీ స్పీకర్ పద్మారావు సంఘటనా స్థలాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ పద్మారావు జలమండలి అధికారులతో మాట్లాడారు. పరిస్థితిపై ఆరా తీశారు. సీవరేజీ మ్యాన్ హోల్‌కు దగ్గరలో ఉండే ఓ గృహ కనెక్షన్ నుంచి మంచినీటి పైపు లైనులోకి మురుగు నీరు కలవడంతో తాగునీరు కలుషితమైందన్నారు. బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వెంటనే పాత సీవరేజి పైపు లైనును తొలగించి దాని స్థానంలో కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అంతవరకు ఆ ప్రాంత వాసులకు ట్యాంకర్ల ద్వారా తాగు నీరు సరఫరా చేయాలని సూచించారు.

పాత పన్నుల విధానాన్ని అమలు చేయండి



- మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న మంత్రి

నవతెలంగాణ-మీర్‌పేట్

పాత ఇంటి పన్నుల విధానాన్నే అమలు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి హాజరై మాట్లాడారు. గత మూడు నాలుగు నెలల క్రితం నుంచి కార్పొరేషన్‌లోని ప్రజలు ఇంటి పన్నులు విపరీతంగా పెరిగాయని ఆందోళన చెందుతున్నారని తెలిపారు. దాన్ని గమనించి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశం మేరకు అన్ని మున్సిపాలిటీలలో పాత పన్నుల(పాత మార్కెట్ రేటు) విధానమే అమలు చేయాలని ఆదేశించినట్టు తెలిపారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని ప్రజల అభీష్టం మేరకే ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. అన్ని డివిజన్లలో సమస్యల పరిష్కారానికి, అభివద్ధి పనుల కోసం ప్రతీ డివిజన్‌కు రూ 10లక్షల నిధులు కేటాయిస్తున్నట్టు పేర్కొన్నారు. కార్పొరేటర్లు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మంచినీరు, రోడ్లు, ఇతర అంశాలపై కార్పొరేటర్లు చర్చించి ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కీసర గోవర్ధన్ రెడ్డి, కమిషనర్ నాగేశ్వర్, మేనేజర్ వెంకట్ రెడ్డి, డిఈ గోపీనాథ్, అధికారులు, కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

దేశాన్ని మతతత్వ శక్తుల నుంచి కాపాడాలి



- ఏఐటీయూసీ జాతీయ సమితి సభ్యులు ఉజ్జయిని రత్నాకర్ రావు

నవతెలంగాణ-వనస్థలిపురం

బీజేపీ కా హఠావో దేశ్ కో బచావ్ అనే నినాదంతో ఇంటింటికి సి.పి.ఐ ప్రజాపోరు యాత్ర హయత్ నగర్ మండల సమితి ఆధ్వర్యంలో నాలుగో రోజు వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గురుద్వార నుంచి మండల కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జాతీయ సమితి సభ్యులు ఉజ్జయిని రత్నాకర్ రావు హాజరై యాత్రను ప్రారంభించి మాట్లాడారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారత పారిశ్రామిక వ్యవస్థను,వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాడని, అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మనువాద రాజ్యాంగాన్ని అమలు చేయడం కోసం కుట్రలు పన్నుతున్నాడని విమర్శించారు. నిరుద్యోగులకు కోటి ఉద్యోగాలు ఇస్తానన్న మాటతప్పడంతో పాటు కొద్దిమంది పెట్టుబడుదారుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలను కట్టడి చేయడంలో బీజేపీ ప్రభుత్వం వైఫల్యం చెందిందని పేర్కొన్నారు. అందుకే బీజేపీ మళ్ళీ అధికారంలోకి రాకుండా అడ్డుకొని దేశాన్ని మతతత్వ శక్తుల నుంచి కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ మండల సహాయ కార్యదర్శులు శ్రీదేవి, సత్రు, ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోలోజు లక్ష్మణాచారి, ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆరుణ్ కుమార్ గౌడ్, మహిళా సమాఖ్య మండల అధ్యక్ష కార్యదర్శులు సరిత, సుభద్ర, సోమన్న దళితహక్కుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు నాగేష్ పాల్గొన్నారు.

శ్రీకాంతాచారి విగ్రహానికి రేవంత్‌రెడ్డి నివాళ్లు

నవతెలంగాణ -ఎల్బీనగర్/హయత్‌నగర్



నల్లగొండలో జరిగే నిరుద్యోగుల నిరసన ర్యాలీకి తరలివెళ్తూ ఎల్బీనగర్‌కు వచ్చిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి .. మలిదశ ఉద్యమంలో అమరుడైన తొలి విద్యార్థి శ్రీకాంతా చారి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. రేవంత్ రాక కోసం చంపాపేట నుంచి ఎల్. బి నగర్ చౌరస్తా వరకు భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం నల్లగొండలో జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీ, సభకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి మల్ రెడ్డి రాం రెడ్డి , జక్కిడి ప్రభాకర్, గజ్జి భాస్కర్, సత్యనారాయణ, శ్రీపాల్ రెడ్డి, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, మకటం సదాశివుడు, శశిధర్ రెడ్డి, కిషోర్ గౌడ్, షరీఫ్, రమేష్ నాయక్, రాజకుమార్, రాజశేఖర్, జానీ బాబా, సురేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సౌమ్య, భాను, సాయి, వేణు యాదవ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్.ఎన్.డి.పి.పనుల్లో వేగం పెంచాలి



- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ-సంతోష్ నగర్

ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని జరుగుతున్న ఎస్.ఎన్.డీ.పి.పనుల నేపథ్యంలో ఎల్.బి.నగర్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎస్.ఎన్.డీ.పి.పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. సరూర్ నగర్ చెరువు కట్ట నుంచి చైతన్య పూరి వరకు, శివ గంగా థియేటర్ నుంచి పి.అండ్ టీ కాలనీ వరకు జరిగే బాక్స్ డ్రెన్స్ పనుల్లో భాగంగా బాక్స్ డ్రెన్స్ కెపాసిటీ పెంచి రిమోడలింగ్ చేయాలని సూచించారు. దాదాపు ఇప్పటి వరకు 60 శాతం పనులు పూర్తి కావడం జరిగింది అన్నారు. ఈ పనులు సకాలంలో పూర్తి అయితే ముంపు సమస్యల నుంచి పూర్తి స్థాయిలో ప్రజలకు విముక్తి లభిస్తుంది అని తెలిపారు. పనులు త్వరతగతిన పూర్తి చేసేందుకు కాలనీవాసులు అధికారులకు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దడమే తన ముందున్న లక్ష్యం అని తెలిపారు.ఈ.ఈ.కష్ణయ్యడి.ఈ.కిరణ్ మరియు కన్సల్టెన్సీ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులను అజ్ఞానంలోకి తోస్తున్న కేంద్రం ప్రభుత్వం

- జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కోయ వెంకటేశ్వర రావు



నవతెలంగాణ - మీర్‌పేట్

పాఠ్య పుస్తకాల్లోంచి డార్విన్ జీవపరిణామక్రమ సిద్ధాంతంను సిలబస్ నుంచి తొలగించి విద్యార్థులను అంధకారంలోకి అజ్ఞానంలోకి కేంద్ర ప్రభుత్వం తోస్తుందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోయ వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. గాయత్రీ నగర్ సమతా నాలెడ్జ్ సెంటర్లో జనవిజ్ఞాన వేదిక రంగారెడ్డి జిల్లా ప్లీనరీ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కోయ వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడారు. శాస్త్ర విజ్ఞానం విశ్వాంతరంలోని రహస్యాలను ఛేదిస్తూ ఎన్నో కొత్త ఆవిష్కరణలు చేస్తున్న తరుణంలో వచ్చే తరాన్ని అజ్ఞానంలో మతాంధకారాలలోకి తోసి, మనువాదం ముసుగులో కులమత బేధాలను తీవ్రతరం చేసే విధంగా ప్రభుత్వాలు ఉన్నాయని పేర్కొన్నారు. వీటిపట్ల అప్రమత్తంగా ఉండి, సైన్స్ ఫలాలను ముందు తరాలకు అందించాల్సినటువంటి గురుతర బాధ్యత జన విజ్ఞాన వేదిక కార్యకర్తలపై ఉన్నదని తెలిపారు. శాస్త్రీయ ఆలోచన విధానాన్ని విద్యార్థుల్లోనూ, సమాజంలోనూ పెంపొందించాలని, ఆ వైపుగా జన విజ్ఞాన వేదిక కార్యకర్తలు నిరంతరం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు వెంకటరమణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సాయిబాబా, కార్యదర్శి సుధాకర్ రెడ్డి, నాయకులు కురుమయ్య రాములయ్య కృష్ణయ్య కిషోర్, రజాక్, టీవీ జీకే రాజు, ప్రకాష్, కల్పన, హరిత వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు హాజరయ్యారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

- ఆయుష్ శాఖ అదనపు సంచాలకులు డాక్టర్ ఎస్ లింగరాజు

నవతెలంగాణ-ఘట్కేసర్



హెూమియో ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు వినియోగంచుకుని తమ ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని ఆయూష్ శాఖ అదనపు సంచాలకులు డాక్టర్ ఎస్ లింగరాజు తెలిపారు. మండల పరిధి కొర్రెములలో నేషనల్ ఆయుష్ మిషన్ ఆయుష్ గ్రామ్‌లో భాగంగా జేఎస్పీఎస్ ప్రభుత్వ హెూమియో వైద్య కళాశాల ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఓరుగంటి వెంకటేశ్ గౌడ్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. అన్ని రకాల దీర్ఘకాలిక రోగాలకు ఎటువంటి దుష్ఫలితాలు లేకుండా చిన్న పిల్లల నుండి వద్ధుల వరకు ప్రతి ఒక్కరు వినియోగించవచ్చుని తెలిపారు. ఈ సందర్భంగా హెూమియో విశిష్టతను తెలియజేశారు. సర్పంచ్ వెంకటేశ్ గౌడ్ మాట్లాడుతు పంచాయతీ పరిధిలోని ప్రజలందరి ఆరోగ్య పరిరక్షణ కోసం తరుచు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు కార్యక్రమంలో క్యాంప్ అధికారి దుర్గప్రసాద్, వైద్యులు శ్రీకాంత్, నిఖిల, రతన్ రాజు, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మంచినీటి కనెక్షన్ ఇవ్వాలి

- కార్పొరేటర్ నీలా రవి నాయక్
- ఖాళీ బిందెలతో మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన



నవతెలంగాణ-మీర్‌పేట్

లెనిన్ నగర్‌లోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మంచి నీటి కనెక్షన్ వెంటనే ఇవ్వాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 29వ డివిజన్ కార్పొరేటర్ నీల రవి నాయక్ డిమాండ్ చేశారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం సందర్భంగా లెనిన్ నగర్‌లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర నుంచి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వరకు ఖాళీ బిందెలతో ర్యాలీగా వచ్చి మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇండ్లల్లో మంచినీటి సరఫరా లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్థానిక మంత్రి, మున్సిపల్ అధికారులకు ఎన్ని సార్లు వినతి పత్రాలు అందజేసిన దాదాపు 16నెలల నుంచి పట్టించుకోవడం లేదని అన్నారు. జిల్లా కలెక్టర్‌కు సైతం వినతిపత్రం సమర్పించినా సమస్య పరిష్కారం అవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవికాలంలో మంచినీటికి ప్రజలు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు, మంత్రి స్పందించి సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. నివాసం ఉంటున్న వారంతా పేద ప్రజలే అని.. రూ 25 ఖర్చు చేసి మంచినీరు కొనలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అనంతరం మీర్ పేట్ పోలీసులు వారిని అరెస్టు చేశారు. మీర్ పేట్ మున్సిపల్ ఉపాధ్యక్షులు కాన్సిరాం, గోపి, ప్రధాన కార్యదర్శి జి ఎస్ గాజుల మదు, ఎస్టీ మోర్చ అధ్యక్షుడు శీను నాయక్, తిరుపతి రెడ్డి, బాలు, వెంకటస్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గ సభ్యుడికి ఎమ్మెల్యే సత్కారం



నవతెలంగాణ-వనస్థలిపురం

బీజేపీ రంగారెడ్డి జిల్లా(అర్బన్) కార్యవర్గ సభ్యుడుగా నియమితులైన సందర్భంగా జి వాసు చౌదరిని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలోబ కార్పొరేటర్‌లు రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, రంగ నరసింహ గుప్తా, భార్గవ్ తేజ్, శ్రీనివాస్ రెడ్డి, చిన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హైవే కల్వర్టును పూడుస్తున్నా పట్టింపు లేదు..!



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని హైదరాబాద్ వరంగల్ రోడ్డులో ఉన్న కల్వర్టును అక్రమంగా మూసివేస్తున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు మాత్రం పట్టించుకోవట్లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నేషనల్ హైవే రోడ్డు పక్కనే ఎన్నో అక్రమ కట్టడాలు అక్రమ షెడ్లు నిర్మిస్తున్నా పట్టించుకోకపోవడంపై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అక్రమంగా కలవర్టును పూడుస్తున్న వారిపై, అక్రమ నిర్మాణాలు షెడ్లు చేపడుతున్న వారిపై చర్యల తీసుకోవాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు

రామంతపూర్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-ఉప్పల్

రామంతపూర్ డివిజన్‌లోని భరత్ నగర్‌లో సీడీపీ ఎమ్మెల్యే నిధుల నుంచి రూ. 45 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి తో కలిసి ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్ మాటాడుతూ అభివద్ధిలో రాజకీయాలకు తావు లేకుండా అభివృద్ధి సంక్షేమ లక్ష్యంగా ముందుకు వెళ్తామని తెలిపారు. డివిజన్‌లో అన్ని కాలనీలకు సీసీ రోడ్లు నిర్మించి ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దేలా కషి చేస్తామని వారు తెలిపారు. డివిజన్‌లో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారం కోసం కషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు బండారు వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి సంకూరి కుమారస్వామి, పడిగం నగేష్,భరత్ నగర్ కాలనీ అధ్యక్షుడు గాండ్ల లక్ష్మణ్, శాగ రవీందర్, కష్ణారెడ్డి, జి సుధాకర్, సత్యనారాయణ గౌడ్, తాళ్లూరి అరవిందస్వామి, రమేష్, వాసుదేవ్, ముత్త రెడ్డి, రాయప్ప పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన సర్పంచ్

నవతెలంగాణ-ఘట్కేసర్



అవుషాపూర్ గ్రామంలో అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను అవుషాపూర్ సర్పంచ్ కావేరి మాచందర్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి భాసిత్‌తో కలిసి పరామర్శించి నష్టపోయిన పంటలను పరిశీలించారు. సర్పంచ్ మాట్లాడతూ పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సహకార బ్యాంకు డైరెక్టర్ జిల్లాల పోచిరెడ్డి, నాయకులు మచ్చేందర్ రెడ్డి ,సాయిలు రైతులు మధుసూదన్ రెడ్డి ,మల్లికార్జున్ రెడ్డి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎదులాబాద్ సర్పంచ్, కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్టు " ఎంపీవో నందకిషోర్ తెలిపారు. ఎదులాబాద్ పంచాయతీ కార్యదర్శిగా గతంలో పని చేసిన ఉష, సర్పంచ్ కాలేరు సురేష్ అనధికార రషీదుల ద్వారా లక్షలాది రూపాయాల అవినీతికి పాల్పడినట్లు పంచాయతీ సభ్యులు ఆధారాలతో ఫిర్యాదు చేశారు. విచారణ సీజీసీ జరిపిన జిల్లా అధికారులు నివేదిక ఆధారంగా కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందుకున్న కార్యదర్శి ఉష 7 రోజులలో, సర్పంచ్ సురేష్ 10 రోజుల లోపు షోకాజ్ నోటీసుకు సంజాషీ ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు.

నవతెలంగాణ-ఘట్కేసర్

నిమ్స్ ఆస్పత్రి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఐద్వా గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ అధ్యక్ష కార్యదర్శులు ఏ పద్మ,కె.నాగలక్ష్మి

నవతెలంగాణ-సిటీబ్యూరో

నిమ్స్ ఆస్పత్రిలో తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్న వందలాదమంది కాంట్రాక్టు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐద్వా గ్రేటర్ హైద్రాబాద్ సెంట్రల్ సిటీ అధ్యక్ష కార్యదర్శులు ఏ పద్మ,కె.నాగలక్ష్మి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిమ్స్ ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని ఐద్వా నగర కారుదర్శి కె.నాగలక్ష్మి, నగర నాయకులు వై.వరలక్ష్మి సందర్శించి మాట్లాడారు.కె.నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన నిమ్స్ ఆస్పత్రిలో అనేక సంవత్సరాల నుండీ వందలాది మంది కార్మికులు కాంట్రాక్టు కార్మికులు గానే చాలీ చాలని అర కొర వేతనాలతో పనిచేస్తున్నా రన్నారు. వీరు నిత్యం అనేక మంది ప్రజలకు సేవలం దిస్తున్నారనీ కానీ ఏండ్ల తరబడి ఎదురు చూసినా వారి ఉద్యోగాలు పర్మినెంట్ కాకపోగా వేతనాలు కూడా పెరిగు తున్నా ధరల కనుగుణంగా ఇవ్వడంలేదని చెప్పారు. కాంట్రాక్టు కార్మికులనేవాళ్లే లేకుండా అందరినీ పర్మినెంటు చేస్తానని చెప్పిన కేసీఆర్ మాటలు నీటి మూటలుగానే మిగిలాయన్నారు.

2019 ఏప్రిల్ లోనే వీడీఏ పాయింట్లు పెంచుతామని చెప్పారని కానీ ఈ రోజు వరకూ దానిని అమలు చేయడం లేదన్నారు. నాలుగేండ్లుగా పెరిగిన వీడీఏ పాయింట్ల ప్రకారం వేతనాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి కీ ఆరోగ్య శాఖా మంత్రికీ పలు దఫాలుగా వినతి పత్రాలు ఇచ్చినా ఫలితం లేక ఉద్యోగులు ఆందోళన చేపట్టారని ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. రిటైరైన ఉద్యోగులకు నిమ్స్ ఆస్పత్రి లో ఉచిత వైద్యం అందించాలనీ, 2019 ఏప్రిల్ నుంచి వీ డీ ఏ పాయింట్లను అమలు చేయాలని, ఏరియర్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్టు కార్మికులలో అధిక సంఖ్యలో మహిళా కార్మికులున్నారనీ చాలీ చాలని వేతనాలతో ,పెరుగుతున్న అధిక ధరలతో, వారు తీవ్ర సమస్యలె దుర్కొంటున్నారనీ ఐద్వా వారి ఆందోళనకు పూర్తి మద్దతు ప్రకటిస్తోందనీ వారు చెప్పారు.

'బాక్స్ డ్రైన్ పనులు త్వరగా పూర్తి చేయండి'

- రాజీవ్ రెడ్డి నగర్ కాలనీ వాసులు



నవతెలంగాణ-సంతోష్‌నగర్

సర్కిల్ పరిధిలోని చంపాపేట్ డివిజన్ రాజీవ్ రెడ్డి నగర్ కాలనీ వేద డిగ్రీ కళాశాల రోడ్డుపై నూతనంగా బాక్స్ డ్రైవ్ నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పనులు దాదాపు 6 నెలలుగా నత్తనడక స్తుండడంతో ప్రజలు తీవ్రఇబ్బందులకు గురి అవుతున్నామని కాలనీవాసులు తెలిపారు. బాక్స్ డ్రైన్ పనుల జాప్యంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంపై రోడ్డుకు ఇరువైపులా తవ్వకాలు చేపట్టడంతో డ్రయినేజీ నీరు నిలిచి మురికి వాసనతో పాదాచారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇట్టి విషయాన్ని సర్కిల్ యంత్రాంగంకు తెలిపినా పట్టించుకోవడం లేదని నివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంజనీరింగ్ అధికారులు మాత్రం పనులు చేపడుతున్నట్టు చెప్పుతున్నప్పటికీ ఇక్కడ పనులు ఏం జరగడం లేదని స్థానిక యువకుల అంటున్నారు. ఇప్పటికైనా త్వరగా పనులు చేపట్టి ఈ రోడ్డును పూర్తిగా అందుబా టులోకి తేవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

నవతెలంగాణ-బడంగ్‌పేట్



ఇటీవల కాలంలో కురిసిన అకాల వర్షాలకు తీవ్రంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం మానవతా దక్పథంతో ఆదుకోవాలని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మహేశ్వరం నియోజకవర్గంల్లో వడగళ్ల వానతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇండ్లకు పరిహారం చెల్లించాలని, విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగి రోడ్లు సైతం దెబ్బ తిన్నాయని వాటిని వెంటనే మరమ్మతులు చేయించి ప్రజలకు సౌకర్యం కల్పించాలని కోరారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పంట నష్టం లెక్కించి వెంటనే పరిహారం అందించి రైతన్నలను ఆదుకో వాలని విజ్ఞప్తి చేశారు.బీజేపీ అనుబంధ మోర్చాల నాయకులు స్థానికంగా అన్నదాతల దగ్గరకు వెళ్లి వారికి భరోసా కల్పించే కార్యక్రమం తీసుకోవాలని ఆయన కోరారు.

బర్కత్‌పుర రోడ్డుపై వెంటనే మ్యాన్ హెూల్ ఏర్పాటు చేయాలి



- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎండీ జావేద్

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యం వీడి.. బర్కత్‌పుర రోడ్డుపై వెంటనే మ్యాన్ హెూల్ ఏర్పాటు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య(డీవైఎఫ్ఐ) కోరింది. బర్కత్‌పుర- కాచిగూడ రోడ్ పీఎఫ్ ఆఫీస్ ఎదురుగా వారం రోజులుగా మ్యాన్ హెూల్ పగిలి ఉండడంతో రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ అవుతుండడంతో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం బర్కత్‌పుర జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ రీజినల్ ఆఫీస్‌లో ఫిర్యాదు చేయగా.. అది తమకు సంబంధించింది కాదు.. బీఎస్ఎన్ఎల్ వాళ్లకి కంప్లైంట్ ఇవ్వండి అని అక్కడి అధికారులు చెప్పారని, అక్కడనుంచి బర్కత్‌పుర రీజినల్ బీఎస్ఎన్ఎల్ ఆఫీసులో కంప్లైంట్ ఇవ్వగా వతమనికాదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎండీ జావేద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ఎవరూ స్పందించకపోవడంతో డీవైఎఫ్ఐ నాయకులు జావేద్, హస్మి బాబు, స్థానికులు, ఫుట్‌పాత్‌పై వ్యాపారం చేసుకునే వారితో కలిసి ప్రమాద హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. రెండు రోజుల్లోగా అధికారుల స్పందించకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని జిల్లా కార్యదర్శి జావేద్ పేర్కొన్నారు. ఇంత నిర్లక్ష్యంగా ఉన్నటువంటి జీహెచ్ఎంసీ హెచ్ఎండబ్ల్యూఎస్, అధికారులపై చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి వినతి



నవతెలంగాణ-సంతోష్ నగర్

చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీ సంక్షేమ సంఘ అధ్యక్షులు హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి కాలనీ కమిటీ హాల్ నిర్మాణం కోసం స్థానిక నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి జోనల్ కమిషనర్‌కు కమిటీ హాల్ ప్రపోజల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి బెనర్జీ కోదండరాం రెడ్డి, అనసూయ గౌడ్, గోపాల్ ముదిరాజ్, సత్తయ్య, రామ్మోహన్, కృష్ణారెడ్డి, పాండయ్య, ముత్యాలు, రాజశేఖర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రంగారెడ్డి, ఉమామహేశ్వరరావు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు


సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి భగత్ సింగ్ నగర్‌లో దాదాపు రూ. 23 లక్షల వ్యయంతో శుక్రవారం కార్పొరేటర్ శ్రావణ్ సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివద్ధికి, సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కష్ణ మూర్తి, సంతోష్, శ్రీనివాస్, మధు, సాయి, శాస్త్రీ, చంద్రమ్మ, ఫారజానా, అమ్ములు,మురళి గౌడ్, నందు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ నేతాజీ నగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వారి కాలనీలో నెలకొన్న సీసీ రోడ్ల సమస్యపై, రోడ్లపై నీరు నిలువ లేకుండా చేయడంపై, సీనియర్ సిటిజన్స్‌కు భవనం కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డికి వారి నివాసంలో వినతిపత్రం అందజేశారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కాప్రా డివిజన్ అధ్యక్షుడు సుడుగు మహేందర్ రెడ్డి, నేతాజీ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు శేషగిరిరావు, గోపికష్ణ , ప్రసాద్ , ఇంద్రపాల్, తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయి

- ఏసీపీ నరేష్ రెడ్డి



నవతెలంగాణ-మల్కాజిగిరి

సమాజంలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఏసీపీ నరేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని అనంత సరస్వతి నగర్ కమ్యూనిటీ హాల్‌లో 40 సీసీ కెమెరాలను డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ఏసీపీ నరేష్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల పట్ల ప్రజలు అప్రమతంగా ఉండాలన్నారు. అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉంటూ పోలీసులకు సహకరించి సమాచారం ఇవ్వాలని సూచించారు. మల్కాజ్‌గిరి సీఐ రవికుమార్, ఎస్ఐ మల్లయ్య, కాలనీ అధ్యక్షుడు సిక్క ప్రభాకర్ గౌడ్, జనరల్ సెక్రటరీ యాదగిరి, ఇంద్రసేన రెడ్డి, సత్తయ్య గౌడ్, ఐనార్ కుమార్, హరీష్, పెంటయ్య,డివిజన్ అధ్యక్షుడు సత్యమూర్తి,ఉమాపతి తదితరులు పాల్గొన్నారు,

పబ్లిక్ టాయిలెట్స్ పనిచేయడం లేదు

- శ్రీ మూర్తి నాగరాజు

నవతెలంగాణ-నాచారం

నాచారం డివిజన్ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్స్ నిరుపయోగంగా ఉందని సామాజిక కార్యకర్త శ్రీ మూర్తి నాగరాజు కాప్రా డిప్యూటీ కమిషనర్ ఎస్ శంకర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాచారం ఎర్రకుంట బస్తీలోని హిందు స్మశాన వాటికలో జీహెచ్ఎంసీ అత్యవసర సేవల కోసం టాయిలెట్స్ ఏర్పాటు చేసింది. కానీ మరుగుదొడ్ల సదుపాయం కల్పించకపోవడంతో గత రెండు సంవత్సరాలుగా నిరుపయోగంగా మారిందన్నారు. గతంలో అనేకసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సంబంధిత అధికారులు పబ్లిక్ టాయిలెట్ నిర్వహణ కోసం బిల్లులు స్వీకరిస్తున్నారు తప్ప వాటి నిర్వహణ మర్చిపోయారని కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఇప్పటికైనా పబ్లిక్ టాయిలెట్స్ ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

30 నుంచి కంటోన్మెంట్‌లో సమ్మర్ కోచింగ్ క్యాంపులు

- సీఈఓ మధుకర్ నాయక్



నవతెలంగాణ కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డు ప్రాంతంలో ఈనెల 30 నుంచి 45 రోజుల పాటు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు కంటోన్మెంట్ బోర్డ్ సీఈవో మధుకర్ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకష్ణతో కలిసి ఆయన బోర్డు సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కంటోన్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా ఈ సమ్మర్ క్రీడా కోచింగ్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కంటోన్మెంట్ మూడు ప్రాంతాలలో క్యాంపులు ఏర్పాటు చేసినట్టు వివరించారు. ధోభి ఘాట్ హాకీ గ్రౌండ్, తిరుమలగిరి ఫుట్‌బాల్ గ్రౌండ్, బొల్లారం పార్క్ లలో కోచింగ్ క్యాంపులు ఏర్పాటు చేసినట్టు వివరించారు. క్రీడాకారులు, విద్యార్థులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ధోభి ఘాట్‌లోని హాకీ గ్రౌండ్‌లో వాలీబాల్, క్రికెట్, మార్షల్ ఆర్ట్స్ క్యాంపులు నిర్వహిస్తారు. తిరుమలగిరి ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో ఫుట్‌బాల్ క్యాంపు, బొల్లారం కంటోన్మెంట్ గార్డెన్‌లో క్రికెట్, మార్షల్ ఆర్ట్స్ క్యాంపు ఉంటాయన్నారు. 45 రోజుల పాటు ఈ క్యాంపు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో మహేందర్, దేవేందర్‌తో పాటు పలు అధికారులు ఈ మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి



- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నంది కంటి శ్రీధర్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ భతి లభించే విధంగా కషి చేస్తామని ఆ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నంది కంటి శ్రీధర్ తెలిపారు. శుక్రవారం ఆయన అల్వాల్-పరిధిలోని గవర్నమెంట్ హాస్పిటల్ పరిసర ప్రాంతాలు, బండ బస్తీలో నిర్వహించిన హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకా నిత్యావసర వస్తువులు చౌకగా లభించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిరుద్యోగు లకు ఉద్యోగం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. నవ సమాజాన్ని నిర్మించడానికి కషి చేస్తానని చెప్పారు. దీనికి ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి కాంగ్రెస్‌తో కలిసి నడవాలని ఆయన ప్రజలను కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల మూడ్ ను తీసుకువచ్చాయని వాటిని ఎదుర్కొనే శక్తి కాంగ్రెస్‌కు ఉందని , ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్, వెంకటేష్ యాదవ్, నిమ్మ అశోక్ రెడ్డి, డోలి రమేష్, కష్ణ గౌడ్,, పవన్ , శ్రీనివాస్ రెడ్డి, శివకుమార్ ,రాజలింగం, వినోద్ యాదవ్, పాండు, సాయికుమార్, శ్రీపాల్ రెడ్డి నిర్మల, ఫైమా పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాదంలో భారత రాజ్యాంగం

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీఎస్ బోస్

నవతెలంగాణ-నాచారం



కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రమాదంలోకి భారత రాజ్యాంగాన్ని నెట్టివేస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీఎస్ బోస్ అన్నారు. సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఇంటింటికి సీపీఐ కార్యక్రమంలో భాగంగా మూడోరోజు నాచారం డివిజన్‌లోని హెచ్ఎంటీ నగర్, రాఘవేంద్ర నగర్, రామ్ రెడ్డి నగర్, నాచారం కూరగాయల మార్కెట్ యార్డ్ లో పర్యటించి ప్రజల సమస్యలను అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు సమానమైన అవకాశాలు ఉండాలని దేశంలో రాజ్యాంగం లిఖించబడిందన్నారు. ప్రధాని మోడీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ మౌలిక సూత్రాలకు తూట్లు పొడుస్తూ ప్రజల వ్యక్తిగత విశ్వాసాలను ఆలోచనలను పరిగణలోనికి తీసుకోకుండా తన సొంత భావజాలాన్ని ప్రజలపై రుద్దుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో దేశాన్ని రక్షించుకోవడం కోసం సీపీఐ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది అని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ ఉప్పల్ నియోజకవర్గం కార్యదర్శి దామోదర్ రెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్రావు, సీపీఐ నియోజకవర్గ స్టీరింగ్ కమిటీ సభ్యుడు సత్యప్రసాద్, నరసింహ, నాయకులు కపా సాగర్, సాయిలు, శివ, సుగుణ, ఎల్లేష్, మల్లేష్ ,మహేష్, ముత్తయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం కార్పొరేటర్ పాదయాత్ర



నవతెలంగాణ-కంటోన్మెంట్

ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు ఆదేశం మేరకు శుక్రవారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అంజయ్యనగర్‌లోని జయశంకర్‌నగర్ కట్ట మైసమ్మ కాలనీలలో పాదయాత్ర నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ హాల్ కావాలని డ్రయినేజీ వాటర్ సమస్య ఉందని, అలాగే లో వోల్టేజ్ తీవ్రంగా ఉందని, పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని, ఓపెన్ జిమ్ కూడా నెలకొల్పాలని చేయాలని ఎలక్ట్రికల్ పాత పోల్‌ను తొలగించాలని, అలాగే కట్ట మైసమ్మ గుడి ముందు ఇరువైపులా వాహనాల పార్కింగ్ చేస్తుండటం వల్ల ప్రతిరోజు యాక్సిడెంట్లు జరుగుతున్నాయని కార్పొరేటర్‌కు సమస్యను స్థానికులు చెప్పారు. కార్పొరేటర్ స్పందిస్తూ కమ్యూనిటీ హాల్ ఓపెన్ జిమ్ పార్కింగ్ సమస్యను ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కరిస్తామని అంజయ్య నగర్ వాసులకు హామీ ఇచ్చారు. అంజయ్య నగర్ వాసులు బాలరాజ్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, అప్రోచ్ ఖాన్, పోచయ్య, ఉమక్క మహేష్, కనకరాజు, దుబాయ్ మల్లేష్, లింగం, మధుకర్, నరసింహ, వాణి, సత్యనారాయణ మాజీ కౌన్సిలర్ మక్కళ నర్సింగ్ రావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ముస్లిం యువతి వివాహానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ పరిధిలోని ఓల్డ్ కాప్రా విలేజ్‌కు చెందిన అబ్బు కుమార్తె వివాహానికి బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ ప్రతినిధి బైరి నవీన్ గౌడ్ ఆర్థిక సాయం, నూతన దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న పేద విద్యార్థులు మెరిట్ సాధిస్తే తమ దష్టికి తీసుకురావాలని తెలిపారు. ట్రస్ట్ ప్రతినిధి సికిందర్, మచ్చ పాండు గౌడ్, అల్లాడి అశోక్ యాదవ్ , ఇస్మాయిల్, సుల్తాన్, పాల్గొన్నారు.

కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు జరుపుకోవాలి



- మర్రి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-నాచారం

ఆటో కార్మికులు, హమాలీ కార్మికులు ఐక్యంగా మేడే ఉత్సవాలను జరుపుకోవాలని బీఆర్ఎస్ పార్లమెంటు ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎఫ్‌సీఐ గోదాంలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చిగుళ్ల శ్రీనివాస్ (హమాలి శీనన్న) ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. మేడే ఉత్సవాలు కార్మిక లోకం కలిసికట్టుగా జయప్రదం చేసి కార్మికుల ఐక్యతను చాటుకోవాలని కోరారు. ఆటో కార్మికులైనా, హమాలీ కార్మికులైనా, అడ్డా కార్మికులైనా అసంఘటితరంగ కార్మికులైన మేడే కార్మికుల జన్మహక్కు అనే నినాదాన్ని చాటాలన్నారు. రాష్ట్రంలో కార్మికుల హక్కులను కాపాడుతూ గౌరవమైన వేతనాలను అందిస్తూ కష్ట జీవుల కుటుంబాలలో వెలుగులు నింపుతున్న ప్రభుత్వం బీఆర్ఎస్ అని అన్నారు. మేడే ఉత్సవాలు ప్రతీ కార్మిక వాడవాడలో నిర్వహించి కార్మికుల ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆటో రవాణా రంగం రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య, బీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి నారాయణ, సివిల్ సప్లై కార్మికులు, హమాలీ కార్మికులు, ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ అవగాహన స్పృహను పెంచుకోవాలి



నవతెలంగాణ-కాప్రా

జనవిజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా 3వ రోజు స్థానిక ఆక్స్‌ఫర్డ్ మోడల్ హై స్కూల్ శ్రీ కష్ణా నగర్ కాలనీ చక్రిపురంలో శాస్త్రీయ అవగాహనపై శివకుమార్ విద్యార్థులకు బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి శాస్త్రీయ ఆలోచన పెంచుకోవాలని తద్వారానే మునుముందు అభివద్ధి పథంలోకి దూసుకెళ్లగలరన్నారు. అన్ని వేళలా రుజువుకు నిలబడే దాన్ని శాస్త్రీయ ఆలోచన అంటామని, ఒక్క విషయం ఏ ప్రదేశంలోనైనా, ఏ సమయంలోనైనా, ఒకే విధమైన ఫలితాన్ని పొందగలిగే దాన్ని రుజువుకు నిలబడింది అనగలం.. దానిని శాస్త్రీయ ఆలోచన అంటామని చెప్పారు. ఒక విధంగా చెప్పాలంటే మూఢనమ్మకాల వ్యతిరేకతే శాస్త్రీయ ఆలోచన అన్నారు. వర్షాలు ఎలా పడతాయి అనే విషయం ప్రతీ విద్యార్థికి తెలుసని.. కానీ నేటికీ వర్షాలు సరిగ్గా పడకపోతే కప్పలకు పెండ్లీలు చేయడం, గాడిదలను ఊరేగించడం వంటి మూఢనమ్మకాలను నమ్ముతున్నారన్నారు. నేడు మూఢనమ్మకాలు మెట్రో పట్టణాలకు కూడా వ్యాపించాయని.. ఇలాంటి మూఢ విశ్వాసాలను ప్రజల్లో విద్యార్థుల్లో తొలగించేందుకే జనవిజ్ఞాన వేదిక గత 33 సంవత్సరాలుగా అనేక రకాల కార్యక్రమాలను నిర్వహిస్తూ వారిలో చైతన్యాన్ని పెంచుతున్నదన్నారు. ఈ వేసవి శిక్షణ శిబిరంలో జన విజ్ఞాన వేదిక కాప్రా మండల, మల్కాజిగిరి మండల ప్రధాన కార్యదర్శులు సీహెచ్ ప్రభాకర్, శివ ప్రసాద్, కాప్రా మండల ఉపాధ్యక్షులు జెన్నీ, శివ శంకర్ రెడ్డి, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

డివిజన్‌లో పర్యటించిన కార్పోరేటర్

నవతెలంగాణ-బేగంపేట్

రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో శుక్రవారం కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని బస్తీలలో నెలకొన్న సమస్యలపై సమావేశం ఏర్పాటు చేశారు. వెంటనే సమస్యలను పరిష్కరిస్తానని ఆమె తెలిపారు. మేకల బండ ప్రాంతంలో కనిష్ట సాంద్రత స్థాయిలో మంచినీటి పంపిణీ, మురుగునీటి సమస్యలు గుర్తించి వాటర్ వర్క్స్ మేనేజర్ సంధ్యతో చర్చించారు. బాటని స్కూల్ ప్రాంతంలో గత కొద్ది రోజులుగా పూర్తికానటువంటి రోడ్డు సమస్యలను ప్రభుత్వ అధికారులు ఏఈ సుదర్శన్, డీఈ సంతోష్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ హరి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. నల్లగుట్ట ప్రాంతంలోని చుట్టాల బస్తి తదితర వాడల్లో నాలాల్లో పేరుకు పోయిన వ్యర్థాల పూడికతీత పనులను సమీక్షించారు.. కార్యక్రమంలో బీజేపీ రాంగోపాల్ పేట్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల ప్రతాప్, నాయకురాలు అశ్విని, నిర్మల, ఆశ, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, సాయి, సంతోష్, ప్రవీణ్, శ్రీనివాస్ యాదవ్, వినోద్, శ్రీధర్, సందీప్, సంతోష్, రవి పాల్గొన్నారు.



మహిళలకు కుట్టు మిషన్‌లు అందజేత

నవతెలంగాణ-కాప్రా



మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ ఇందిరానగర్ కాలనీలో స్లమ్ డ్వెల్లర్స్ ఫెడరేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్‌లో శిక్షణ పొందిన 10 మంది మహిళలకు ఆ సంస్థ ద్వారా మంజూరైన కుట్టు మిషన్లను స్థానిక కార్పొరేటర్ జెరిపో తుల ప్రభుదాస్ ఆ సంస్థ ప్రతినిధులతో కలిసి శుక్రవారం పంపిణీ చేశారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధికి సంస్థ కుట్టు మిషన్లు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. మహిళా సాధికారత దష్ట్యా మహిళల కోసం ఎన్నో పథకాలు సీఎం కేసీఆర్ తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రమేష్, శ్యామల, జాన్, ఎలీషా, కష్ణ, లబ్దిదారులు సవిత, సంపూర్ణ, మేరీ, స్థానిక నాయకులు దుర్గా రెడ్డి, నారాయణ రెడ్డి, దండెం నరేందర్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

స్ట్రీట్ వెండర్స్ సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్‌కు వినతి



నవతెలంగాణ-మల్కాజిగిరి

డివిజన్‌లో నెలకొన్న స్ట్రీట్ వెండర్స్ సమస్యలు పరిష్కరించాలని భారతీయ మాజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్‌కు వినతిపత్రాన్ని శుక్రవారం అందించారు. ఆనందబాగ్‌లో మార్కెట్ ఏర్పాటు చెయ్యాలని, జీహెచ్ఎంసీ వెండింగ్ కమిటీ లో బీఎంఎస్ ప్రతినిధులను తీసుకోవాలని కోరారు. స్పందించిన కార్పొరేటర్ అధికారులతో మాట్లాడి వారికి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ నాయకులు రవిశంకర్, శంకర్, సంపత్, ఉపేందర్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త పాడె మోసిన బొంతు రామ్మోహన్



నవతెలంగాణ-కాప్రా

పార్టీని నమ్ముకున్న వారికి అండగా ఉంటామని మరోసారి నిరూపించారు మాజీ మేయర్ బొంతు రామ్మోహన్. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చర్లపల్లి డివిజన్ శుభోదయ నగర్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త,గట్స్(ఆటో)యూనియన్ సభ్యులు బాల్ రాజ్ గురువారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందాడు. దాంతో బాల్ రాజ్ కుటుంబాన్ని రామ్మోహన్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పరామర్శించారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని స్వయంగా పాడే మోశారు. రామ్మోహన్ మాట్లాడుతూ.. బాధిత కుటుంబానికి పార్టీ పరంగా అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. బాల్ రాజ్ మరణ వార్త విని ఎంతో బాధపడ్డానని, బాల్ రాజ్ చాలా చురుకైన కార్యకర్త అన్నారు. కార్యకర్తలందరినీ పార్టీ కాపాడుకుం టుందని చెప్పారు. ఆర్థిక సహాయంతో పాటు ఇద్దరు పిల్లలకు భవిష్యత్ లో ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గోల్లూరి అంజయ్య, డివిజన్ నాయకులు, కార్యకర్తలు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఆవుల వెంకన్నకు అభినందనలు తెలిపిన ఎంబీ కృష్ణ యాదవ్



నవతెలంగాణ-నాచారం

మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా ఫైర్ ఆఫీసర్‌గా పదోన్నతి లభించిన సందర్భంగా ఆవుల వెంకన్నను టీజీవో హైదరాబాద్ జిల్లా ప్రెసిడెంట్ ఎంబీ కృష్ణ యాదవ్ కలిసి అభినందనలు తెలిపి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర సర్వీసులో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెగింపు, ధైర్యంతో అగ్ని ప్రమాదాలను నియంత్రించడంలో చాకచక్యంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడంలో కీలక భూమిక పోషించిన ఆవుల వెంకన్న సేవలు అగ్ని విపత్తుల శాఖలో మంచి పేరు తెచ్చాయని అన్నారు. అందుకు కృతజ్ఞతగా ఫైర్ డిపార్ట్మెంట్లో అతి చిన్న వయసులోనే ఫైర్ ఆఫీసర్‌గా ప్రమోషన్ పొందడం పట్ల అభినందనలు, కతజ్ఞతలు తెలిపారు. మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా ఫైర్ ఆఫీసర్‌గా ఉత్తమ సేవలను అందించి అగ్నిమాపక శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఫైర్ ఆఫీసర్ ఎన్ మల్లేష్, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

బాలరాజ్ మృతదేహానికి నందికొండ శ్రీనివాస్ రెడ్డి నివాళ్లు



నవతెలంగాణ-నాచారం

ప్రాణ స్నేహితుడు హఠాత్ మరణం వార్త బాధాకరమని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నందికొండ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ నాయకుడు, అప్త మిత్రుడు చర్లపల్లి డివిజన్ సోనియా గాంధీ నగర్ ఫేస్ వన్ కు చెందిన భూపతి బాలరాజ్ గుండెపోటుతో మరణించడం జీర్ణించుకోలేకపోతున్నానని అన్నారు. బాలరాజ్ పార్థివదేహానికి శుక్రవారం ఆయన పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఆయన మరణం తమకు తీరని లోటు అని కన్నీటి పరవంతమయ్యారు. స్వరాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో కలిసి పనిచేసిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేశారు. బాలరాజ్ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అదుపుతప్పి కారు పల్టీ

నవతెలంగాణ-నాచారం



వేగంగా వెళ్తున్న ఓ కారు అదుపుతప్పి పల్టీ కొట్టిన సంఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై సారంగపాణి తెలిపిన వివరాల ప్రకారం.. మేడిపల్లికి చెందిన రాకేష్ కారు డ్రైవర్. శుక్రవారం తెల్లవారుజామున నాచారం చౌరస్తా సమీపంలోని జాన్సన్ గ్రామర్ స్కూల్ దగ్గర స్విఫ్ట్ కారులో (నెంబర్ టీఎస్ 09ఎఫ్ పి 9462) అతను నాచారం నుండి మల్లాపూర్ వెళుతున్న క్రమంలో నిద్ర మత్తులో సడన్ బ్రేక్ కొట్టడంతో రోడ్డు పక్కనే ఉన్న గుంతలో కారు పల్టీ కొట్టింది. డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడగా కారు ముందు భాగం మొత్తం నుజ్జునుజ్జు అయింది. ప్రమాదం జరిగిన తీరును చూసి వాహనదారులు, ప్రజలు భయాందోళనకు గురయ్యారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక విద్యార్థులకు పిల్లలకు శుక్రవారం క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. డివిజన్‌లోని రెజిమెంటల్ బజార్, బంజారా బస్తీ, శివాజీ నగర్ ప్రాంతాలలో పిల్లలకు క్రికెట్ కిట్లను బాస్కెట్‌బాల్, షటిల్స్, క్యారం బోర్డ్స్‌లను అందజేశారు. కార్యక్రమంలో నరేష్, భాగ్యశ్రీ, విశాల్, లాలు, వినయ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు కార్పొరేటర్ దీపిక మాట్లాడుతూ క్రీడా సమ్మర్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నప్పటికీ అందుబాటులో లేని పిల్లల కోసం ఈ కిట్లను పంపిణీ చేసినట్టు తెలిపారు.

నవతెలంగాణ-కంటోన్మెంట్

బీఎల్ఆర్ ట్రస్ట్ చేయూత



నవతెలంగాణ-కాప్రా

అమీర్ పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ మంగాపురం కాలనీకి చెందిన కామేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో వారి కుటుంబానికి బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశానుసారం ట్రస్ట్ ప్రతినిధి గుమ్మడి జంపాల్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. ఆనంద్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ ప్రతాపరెడ్డిలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
హైదరాబాద్
శనివారం 29 ఏప్రిల్ 2023

రోడ్లపై వరద నీరు నిలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటాం

నవతెలంగాణ-అడిక్‌మెట్



రాబోవు వర్షాకాలంను దృష్టిలో ఉంచుకుని రోడ్లపై వరద నీరు నిలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం డివిజన్ వ్యాప్తంగా పాదాచారులు, వాహనదారులకు రోడ్లపై వర్షపు నీరు నిలిచి ఇబ్బందులు కలగకుండా జీహెచ్ఎంసీ సిబ్బందితో నాలా పూడికతీత పనులను చేయించారు. వర్షపు నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎం.ఉమేష్, బాలస్వామి, లక్ష్మణ్ యాదవ్, మహమూద్, చిప్స్ రాజు, ధనరాజ్, డేవిడ్, వేణు, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

'లక్ష్మీనారాయణ మరణం తీరని లోటు'

నవతెలంగాణ-అంబర్‌పేట



స్థానిక శ్రీనివాసపురం కాలనీ వెల్ఫేర్ అధ్యక్షుడు, రామంతాపూర్ కుమ్మర సంఘం మాజీ కోశాధికారి నాంపల్లి లక్ష్మీనారాయణ బుధవారం గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకుని అంత్యక్రియల నిమిత్తం గడ్డం సాయి కిరణ్ నారాయణ నివాసంలో వారి భౌతిక ఖాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. శ్రీనివాసపురం కాలనీ అభివృద్ధి పట్ల అయన చేసిన సేవలు అందరికీ ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం వెంకట సాయి, రామంతాపూర్ కుమ్మర సంఘం అధ్యక్షులు కుమ్మరి రమేష్, ప్రధాన కార్యదర్శి కటుకూరి రాంబాబు, కోశాధికారి చిట్టిమల్ల భిక్షపతి, శ్రీమాన్ శ్రీనివాస్, రాములు, రమేష్, సిలివేరు శంకర్, కాలనీవాసులు, స్థానికులు నివాళులు అర్పించారు.

30న సచివాలయ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

- తెల్లవారుజామున 4 నుంచి రాత్రి 8 గంటల వరకు కొనసాగింపు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ శనివారం ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం తెల్లవారు జామున 4 నుంచి రాత్రి 8 గంటల వరకు సచివాలయ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. దీంతో సచివాలయం వైపు వచ్చే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. అఫ్జల్‌గంజ్ నుంచి ట్యాంక్‌బండ్ మీదుగా సికింద్రాబాద్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులను రవీంద్రభారతి, తెలుగుతల్లి ఫ్లై ఓవర్, కట్ట మైసమ్మ టెంపుల్, లోయర్ ట్యాంక్ బండ్, డీబీఆర్ మిల్స్, కవాడిగూడ మీదుగా సికింద్రాబాద్ చేరుకోవాలని సూచించారు.

పలు ప్రతాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు



-వీవీ విగ్రహం, నెక్లెస్ రోటరీ, ఎన్టీఆర్ మార్గ్ మధ్య వాహనాలకు అనుమతి లేదు. తెలుగు తల్లి జంక్షన్‌ను మూసి వేయనున్నారు.
- ఖైరతాబాద్, పంజాగుట్ట, సోమాజిగూడ నుంచి నెక్లెస్ రోటరీ వైపు వచ్చే వాహనాలను వీవీ విగ్రహం వద్ద షాదాన్, నిరంకారి భవనం వైపు మళ్లిస్తారు.
-నిరంకారి, చింతల్ బస్తీ నుంచి నెక్లెస్ రోటరీ వైపు వచ్చే వాహనాలను అనుమతి లేదు. ఖైరతాబాద్ ఫ్లై ఓవర్‌ను మూసివేయనున్నారు.
-ఇక్బాల్ మినార్ జంక్షన్ నుంచి ట్యాంక్ బండ్, రాణిగంజ్ వైపు వెళ్లే వాహనదారులు తెలుగు తల్లి ఫ్లై ఓవర్ మీదుగా లోయర్ ట్యాంక్ బండ్ చేరుకోవాల్సి ఉంటుంది.
-ట్యాంక్ బండ్, తెలుగు తల్లి జంక్షన్ వైపు వచ్చే ట్రాఫిక్‌ను ఎన్టీఆర్ మార్గ్ వైపు అనుమతించరు. ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు.
-బీఆర్‌కే భవన్ నుంచి ఎన్టీఆర్ మార్గ్ వైపు వెళ్లే వాహనాలను తెలుగు తల్లి జంక్షన్ మీదుగా ఇక్బాల్ మినార్ వైపు మళ్లించనున్నారు.
-బడా గణేశ్ లేన్ నుంచి ఐమాక్స్, నెక్లెస్ రోటరీ నుంచి వైపు వచ్చే వాహనాలకు అనుమతి లేదు. ఈ వాహనాలను బడా గణేశ్ లేన్ నుంచి రాజ్‌ధూత్ లేన్ వైపునకు మళ్లించనున్నారు.
-ఎన్టీఆర్ గార్డెన్, ఎన్టీఆర్ ఘాట్, నెక్లెస్ రోడ్, లుంబినీ పార్కు మూసివేయనున్నారు.

జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించండి

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు హెచ్‌యూజే వినతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలను కేటాయించాలని హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యూజే) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను శుక్రవారం హెచ్‌యూజే అధ్యక్షులు బి.అరుణ్ కుమార్, కార్యదర్శి బి.జగదీశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నాగ వాణి, జాయింట్ సెక్రెటరీలు ఏ.ప్రశాంత్, నర్సింహా, తదితరులు కలిసి వినతిపత్రం సమర్పించారు. హైదరాబాద్‌లో జర్నలిస్టులకు సొంత ఇండ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని హెచ్‌యూజే అధ్యక్షులు బి.అరుణ్ కుమార్, కార్యదర్శి బి.జగదీశ్వర్ తెలిపారు. కిరాయి ఇండ్లలో ఉంటూ అద్దె చెల్లించలేక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తామంటూ సీఎం కేసీఆర్ హామీనిచ్చారనీ, ఆ హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : ముఠా గోపాల్

జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే ముఠా గోపాల్ హెచ్‌యూజే ప్రతినిధి బృందానికి చెప్పారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీనిచ్చారు. ఈ సమస్య పరిష్కారం కోసం తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

బీసీ న్యాయవాదుల సమస్యలపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి



- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-అంబర్‌పేట

బీసీ న్యాయవాదుల ప్రమోషన్లు సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. శుక్రవారం కాచిగూడ అభినందన్ హెూటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. హైకోర్టు బీసీ అడ్వకేట్ అసోషియేషన్ ఈనెల 30వ తేదీన రాష్ట్ర బీసీ న్యాయవాదుల మహాసభను సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్టు తెలిపారు. హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జిల నియమకాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు జనాభా ప్రకారం రిజర్వేషన్ కోటా ప్రవేశపెట్టాలనీ, జూనియర్ బీసీ అడ్వకేట్‌కు నెలకు రూ.20 వేల స్టైఫండ్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి అడ్వకేట్‌కూ 250 గజాల ప్రభుత్వ స్థలం, ఇండ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. అడ్వకేట్స్ అందరికీ, కుటుంబ సభ్యులతో ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని కోరారు. రాజ్యాంగం-సామాజిక న్యాయం అనే అంశంపై చర్చ జరిపి తీర్మానాలు చేయనున్నట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ అడ్వకేట్స్ అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాగుల శ్రీనివాస్ యాదవ్, బత్తుల కృష్ణ, రేపాకుల నాగేశ్వర రావు, జక్కం వంశీకృష్ణ, రాఘవేంద్ర, సత్యనారాయణ, సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు కుమార్ చౌదరియాదవ్ ప్రకటించారు. శుక్రవారం కర్ణాటక-2023 ఎన్నికల సందర్భంగా బెంగళూరు సౌత్ కె.ఆర్.పురం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డి.కె.మోహన్ బాబు ఎన్నికల ప్రచారంలో కుమార్ చౌదరి యాదవ్ పాల్గొని, ఆయనకు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు ఆయన తెలిపారు.

దేశవ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలి

నవతెలంగాణ-అడిక్‌మెట్



కేంద్ర ప్రభుత్వం వెంటనే దేశవ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలనీ, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ టి.రాజ్‌కుమార్ శుక్రవారం ప్రకటన ద్వారా కోరారు. కేంద్ర ప్రభుత్వం బీసీలను మోసం చేస్తుందనీ, కేవలం బీసీలను ఓటు వేసే యంత్రాలుగా వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభల్లో విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్‌లో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని కోరారు. దేశంలో బీసీ కులాలు లెక్కలు లేకపోవడం వల్ల దేశంలో 52 శాతం, సగభాగం పైన ఉన్న బీసీ కులాల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. సామాజికంగా, రాజకీయంగా విద్య, ఉద్యోగ ఆర్థిక రంగాల్లో బీసీ కులాల వారు తీవ్రంగా అణచివేతకు గురవుతున్నారు అని తెలిపారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా కులాల జనాభా లెక్కలు ఉంటే రిజర్వేషన్లు జనాభా తమాషా ప్రకారం పెంచవచ్చని పలుమార్లు వెల్లడించింది. అయినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదు. బీసీ ఓటు బ్యాంకు కావాలి కానీ. బీసీ కులాల గణనం, బీసీల సంక్షేమం ప్రభుత్వాలకు అవసరం లేదన్నారు.

ఫాతిమా బేగం సమాధిని వెంటనే పునర్ నిర్మించాలి

నవతెలంగాణ-అడిక్‌మెట్



సౌదీ అరేబియాలో మహమ్మద్ ప్రవక్త కూతురైన ఫాతిమా బేగం సమాధిని పునర్ నిర్మించాలని ఆల్ బంకి సంస్థకు చెందిన ముస్లిం పెద్దలు డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఆల్ బంకి సంస్థకు చెందిన ముస్లిం నాయకులు మౌలానా కమ్రాన్ హైదర్, మౌలానా వాషి హాసన్ ఖాన్, అబ్దుల్ హమీద్ రెహమానీ, మోసిన్ షజి ముక్తర్ మౌలానా హుస్గర్ అఫెన్ ది హాజరై మాట్లాడుతూ సౌదీ అరేబియాలో 1925లో దుండగుల దాడిలో కూల్చివేయబడిన మహమ్మద్ ప్రవక్త కూతురైన ఫాతిమా బేగం సమాధిని వెంటనే పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు. ఫాతిమా బేగం ఆనవాళ్లు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి ఉన్నాయని తెలిపారు. అందువల్ల సౌదీ అరేబియాలో అదే స్థలంలో సమాధిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘాల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి

- అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట



శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. శుక్రవారం బాగ్ అంబర్ పేట డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో రూ.8 లక్షలతో నూతనంగా వేయనున్న మంచి నీటి పైప్ లైన్ పనులకు అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బాగ్ అంబర్ పేట కార్పొరేటర్ బి.పద్మావెంకట్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గంలో మంచి నీటి సమస్యను పూర్తిగా నివారించేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. అన్ని ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు సంబంధించిన పనులను దశల వారీగా చేపడుతున్నట్టు పేర్కొన్నారు. అనంతరం కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని భవిష్యత్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, పెండింగ్ పనుల గురించి స్థానిక నాయకులతో చర్చించి త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి వాటికి కావాల్సిన సంబంధిత అధికారులతో ఎస్టిమేట్స్ వేసి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్, సీనియర్ నాయకులు మొర శ్రీరాములు ముదిరాజు, గెల్వయ్య, కనివేట నర్సింగ్ రావు, ధనంజయ, మిరియాల రవీందర్, మిరియాల శ్రీనివాస్, ధారయోబు, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపుల్లో నిత్యావసర సరుకులు ఇవ్వాలి



నవతెలంగాణ-అడిక్‌మెట్

ప్రజలకు రేషన్ షాపులు ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలనీ, సన్నబియ్యం ఇవ్వాలనీ, అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని పీవైఎల్ పీఓడబ్ల్యూ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ముషీరాబాద్ తహశీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రం, దేశంలో నిత్యావసర ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా ఉన్నాయనీ, రెక్కల కష్టం మీద జీవనాధారం ఉన్న ప్రజలకు దిన దిన గండం నూరేళ్ళ ఆయుష్షు లాగా మారిందన్నారు. గతంలో 9 రకాల నిత్యావసర సరుకులు ఇవ్వడంతో ప్రజలకు సర్దుబాటు అయ్యిందనీ, ఇప్పుడు అవి ఇవ్వక పోగా, ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. 12 రకాల నిత్యావసర సరుకులు ఇవ్వాలని కోరారు. కేంద్రం ఇచ్చే 5 కేజీల బియ్యంతో పాటు రాష్ట్ర వాటా 5 కేజీలు కూడా ఇవ్వాలనీ, అవి కూడా సన్న బియ్యం ఇవ్వాలని కోరారు. ఏండ్ల నుంచి కొత్తవారికి రేషన్ కార్డులు ఇవ్వడం లేదనీ, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. కొన్ని వేల రేషన్ కార్డులు పేదలవి కూడా రద్దు చేశారని చెప్పారు. వాటిని పునరుద్ధరణ చేయాలనీ, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయనీ, సామాన్యుడు వాడలేని పరిస్థితికి వచ్చిందన్నారు. వంటగ్యాస్‌ను సగం సబ్సిడీతో ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్. ప్రదీప్, పీఓడబ్ల్యూ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వరలక్ష్మి, పీవైఎల్ నాయకులు రవి కుమార్, బంగారి శ్రీనివాస్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పోస్టల్ ఉద్యోగుల యూనియన్ల గుర్తింపు వెంటనే పునరుద్ధరించాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వి.ఎస్.బోస్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలు రాజకీయ నాయకులపై కుట్రపూరిత దాడులు చేసి భిన్నాభిప్రాయాలకు, ప్రజాభిప్రాయాలకు ఉరితాడు వేస్తున్నట్టుగానే ఇప్పుడు ట్రేడ్ యూనియన్లపై దాడులు ప్రారంభించిందని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వి.ఎస్.బోస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశాన్ని, దేశ సంపదను, దేశ, విదేశీ కార్పోరేట్ సంస్థలకు దోచిపెడుతున్న విధానాన్ని ప్రశ్నించి, వ్యతిరేకించిన వారిపై అనైతిక దాడులు చేయటం పనిగా పెట్టుకుందన్నారు. బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగా పోస్టల్ ఉద్యోగుల "నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయీస్" (ఎన్ఎఫ్‌పిఇ), ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎఐపిఇయు)ల గుర్తింపును రద్దు చేసి పోస్టల్ ఉద్యోగుల వాణిని అణచివేయడానికి ప్రయత్నిస్తుందన్నారు. పోస్టల్ సంస్థను కార్పొరేషన్ చేయరాదనీ, కొత్త పెన్షన్ రద్దు పాత పెన్షన్ పునరుద్ధరించాలని పోరాడుతున్నందుకే బీజేపీ ప్రభుత్వం కక్షపూరితంగా ఎలాంటి కారణం లేకుండా ఆ యూనియన్ల గుర్తింపును రద్దు చేస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వ నీతిమాలిన చర్యను దేశంలోని అన్ని కార్మిక, ఉద్యోగ సంఘాలు తీవ్రంగా ఖండించాలని సూచించారు. పరాయి పాలనపై బ్రిటీష్ కాలంలో పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను బీజేపీ స్వదేశీ పాలనలో హరించటం దేశద్రోహ చర్యగా కార్మికవర్గం పరిగణిస్తుందన్నారు. పోరాటాల్లో పుట్టి, పోరాటాల్లో పెరిగి, పోరాటాలతో అన్ని హక్కులు సాధించుకున్న పోస్టల్ ఉద్యోగులకు బీజేపీ కుట్రలను తిప్పికొట్టటం పెద్ద సమస్య కాదనీ, కేంద్ర ప్రభుత్వం తెలుసుకోవాలని హితవు పలికారు. బీజేపీ ప్రభుత్వం 75 శాతం సభ్యులు కలిగిన పోస్టల్ ఉద్యోగుల సంఘాలైన ఎన్ఎస్ఇయు, ఎఐటియుల గుర్తింపును బేషరతుగా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అన్ని కార్మిక, ఉద్యోగ సంఘాలు పోస్టల్ ఉద్యోగులకు అండగా నిలబడి బిజెపి కుట్రలను ఖండించాలని ఆయన సూచించారు.

అడ్వకేట్స్ రక్షణ చట్టం తీసుకురావాలి

- సౌత్ ఇండియా అడ్వకేట్ జాయింట్ యాక్షన్ కమిటీ
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆమోదించాలని నిరాహార దీక్ష

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



న్యాయవాదులపై జరుగుతున్న దాడులను నివారించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక 'అడ్వకేట్స్ రక్షణ చట్టం' తీసుకురావాలని సౌత్ ఇండియా అడ్వకేట్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు, కన్వీనర్ సుధా నాగేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కమిటీ కార్యాలయంలో 'అడ్వకేట్స్ రక్షణ చట్టం' కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించాలని డిమాండ్ చేస్తూ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ నామాల శ్రీనివాస్ అధ్యక్షతన నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సుధా నాగేందర్ మాట్లాడుతూ న్యాయాన్ని కాపాడే న్యాయవాదులపైనే దాడులు జరుగుతున్నాయనీ, ఈ దాడులను నివారించడానికి సరైన చట్టం లేకపోవడం వల్ల దాడులు, హత్యలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యేక చట్టం తీసుకువస్తేనే న్యాయవాదులకు రక్షణ కలుగుతుందనీ, డాక్టర్లకు ఎలాగైతే రక్షణ చట్టం తీసుకువచ్చారో అదే మాదిరిగా తమకూ చట్టం తీసుకురావాలని కోరారు. రాజ్యాంగాన్ని రక్షించాల్సింది న్యాయవాదులేననీ, న్యాయవాదులకే దేశంలో రక్షణ లేకుండా పోతే సామాన్య ప్రజలకు ఎక్కడ రక్షణ ఉంటుందని ప్రశ్నించారు. ఈ రోజుల్లో సామాన్యుడికి న్యాయం అందని ద్రాక్షలాగే మిగిలిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలనీ, లేకపోతే జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు డాక్టర్ ఉపాధ్యాయ, చంద్రకళ, సులోచన, అరుణ జ్యోతి, గౌరీనాథ్, మూర్తి రావు, శ్రావణ్, అనిల్, అశోక్, పరుశురాం, హరీష్, రాజ్ కుమార్, మల్లేష్, సెన్సార్ బోర్డు మాజీ సభ్యులు మునిగాల శ్యామ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ పొల్యూషన్ నియంత్రణ చర్యలు



- వాటర్ లీకేజీ స్పాట్ గుర్తింపు
- యజమాని నిర్లక్ష్యం ఘటనకు కారణం..!

నవతెలంగాణ-ఓయూ

మెట్టుగూడ డివిజన్ పరిధిలో చింతబావి ప్రాంతంలో నల్లా నీటిలో డ్రయినేజీ నీరు కలవడంతో ఆ నీళ్లు తాగిన స్థానికులు కొంతమంది అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఇటు పార్టీలు, అటు ప్రజా సంఘాల ప్రతినిధులు స్థానికంగా పర్యటించటంతోపాటు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తుండటంతో వాటర్ వర్క్స్ అధికారులు రంగంలోకి దిగారు.

యజమాని నిర్లక్ష్యం.. స్పాట్‌ను గుర్తించిన అధికారులు

శుక్రవారం ఉదయం వారు ఐక్యూపీఎస్ (క్విక్) పరికరం సాయంతో గంటల కొద్దీ శ్రమించి చింతబావి సమీపంలో సీతారామ ఆలయం ఎదమైవు ఉన్న 11-900 -1 1 ఏ మినీ అపార్టుమెంట్ క్యాన్ నెంబర్ 613963808 ఎదుట సదరు యజమాని తప్పిదం వల్ల మ్యాన్ హెూల్ నిండి డ్రయినేజీ నీరు మంచి నీటి పైపు లైన్‌లో కలిసి కాలుష్యంగా మారింది. దీంతో సదరు స్పాట్‌ను గుర్తించిన అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టారు. ఇలాంటి పరిస్థితులు ఇంకా ఎక్కడైనా ఉన్నాయా? అని ప్రత్యేకంగా పరిశీలించారు.



ఇంటి యజమానిపై స్థానికుల ఆగ్రహం

ఇంటి యజమానిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం ఇక్కడ డ్రయినేజీ సమస్య ఉంటుందని యజమానికి చెప్పినా పట్టించుకోలేదనీ, అసలు ఈ నివాసం కూడా అక్రమంగా చేపట్టినట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు.



రోగులకు మెరుగైన వైద్యం పట్ల హర్షం

- ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ ఎమ్మెస్ ప్రభాకర్

నవతెలంగాణ-ధూల్‌పేట్

ఉస్మానియా హాస్పిటల్‌లో రోగులకు మెరుగైన వైద్యం అందించడం పట్ల ఎమ్మె ల్సీ, ప్రభుత్వ విప్ ఎమ్మెస్ ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన సహకా రంతో హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన శుద్ధిచేసిన మంచినీటి ఆర్వో ప్లాంటును హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. నాగేందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద రోగుల పట్ల ప్రభుత్వం ఎంతో శ్రద్ధ కలిగి కావాల్సిన వైద్య ఆధునిక పరికరాలను సమకూర్చి వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. ఎండ వేడిమి పట్ల హాస్పిటల్‌కు వచ్చే రోగుల సహాయకుల దాహార్తి నిమిత్తం మంచినీటి ఆరో ప్లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. అనారోగ్యాలతో వచ్చే రోగులు, వారి సహాయకులు తాగు నీటి కోసం కూడా డబ్బులు చెల్లించకుండా ఉచిత మంచినీరు అందించేందుకు ఏర్పాటు చేశామని తెలిపారు. రోగులు, అత్యాధునిక టెక్నాలజీ కనుగుణంగా మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తున్న హాస్పిటల్ వైద్య బందాన్ని ఆయన అభినందించారు. పేద రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని సూపరింటెండెంట్ డాక్టర్. నాగేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అదనపు సూపరింటెండెంట్, ఆర్ఎంవోలు, బీఆర్ఎస్ నాయకులు ఆనంద్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పనులన్నీ తారుమారెందుకు..?



నవతెలంగాణ-బంజారాహిల్స్

పనులన్నీ తారుమారుగా ఎందుకు చేస్తున్నారని జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్లడం వెంకటేష్ అధికారులను ప్రశ్నించారు. డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ చౌరస్తా నుంచి వినాయకనగర్ బస్తీ వరుకు భూగర్భ డ్రయినేజీ మంచి నీటి కోసం నూతనంగా చేపట్టిన పనులను పరిశీలించిన ఆయన అన్ని శాఖల అధికారుల సమన్వయంతో కలిసి పనులు పూర్తి చేయాలనీ, ఇలా తారుమారుగా పనులు పూర్తి చేస్తే మళ్లీ ఉత్పన్నమయ్యే సమస్యలకు మనమే బాధ్యత వహించాల్సి వస్తుందని తెలిపారు. చాలా కాలంగా జూబ్లీహిల్స్ ఇంజినీరింగ్ ఎగ్జిక్యూటివ్‌గా కొనసాగుతున్న అధికారి సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో ఏకాధిపత్యం కొనసాగిస్తూ ఇతర శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో పని చేయడం లేదనీ, ఓ పక్క సీసీ రోడ్డు పూర్తి చేసి మరోపక్క నెల రోజులు పూర్తయిన చేయకపోవడంలో మతలబేంటని ప్రశ్నించారు. ఇతర శాఖ అధికారులతో కలిసి సమన్వయంతో డ్రైనేజీ మంచినీటి పనులు పూర్తి చేసుకున్న అనంతరమే రోడ్డు వేయాలని ఆయన ఆ అధికారికి ప్రత్యేకంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ఈఈ విజయ్ కుమార్, ఏఈ వెంకటేష్, వాటర్ డిపార్ట్మెంట్ అధికారులు, వాటర్ వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు మారెమ్మ, రమణమ్మ, అబ్దుల్ ఘని, శేఖర్, ఆంజనేయులు, బస్తీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత



నవతెలంగాణ-అంబర్‌పేట

పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం బాగ్ అంబర్ పేట డివిజన్ మల్లికార్జుననగర్‌కి చెందిన వ్యక్తికి చెవి ఆపరేషన్‌కు గాను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.3 లక్షల 50 వేల ఎల్ఓసిని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందిస్తున్నట్టు తెలిపారు. అంబర్‌పేట నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రమోహన్, మోర శ్రీరాములు, గెల్వెయ్య ముదిరాజ్, మిర్యాల రవీందర్, కంచె మహేష్, కనివేట నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

గ్యాదరీ బాల మల్లును కలిసిన అమరేందర్, శ్రీకాంత్

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



రాష్ట్ర మౌలిక సదుపాయాల సంస్థ (టీఎస్ఐఐసి) చైర్మన్ గ్యాదరి బాలమల్లును మర్యాదపూర్వకంగా కలిసి పూలకే అందించి శుభాకాంక్షలు తెలిపిన కలకోటి అమరేందర్, కలకోటి శ్రీకాంత్. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి ఎంతో ప్రాముఖ్యత ఇస్తుందన్నారు. ఇండస్ట్రియల్ పెట్టడానికి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ ఎన్నో రకాల పర్మిషన్ల ను అతి తక్కువ కాలంలోనే ఇస్తు న్నారని చెప్పారు. రాష్ట్రం భవిష్య త్తులో ఇండస్ట్రీస్‌లకు స్వర్గధా మంగా మారబోతుందన్నారు. మంత్రి కేటీఆర్ యువత కోసం ఉపాధి కల్పన కోసం ఇండస్ట్రియ ల్‌కు పెట్టడానికి యువ పారిశ్రామికవేత్తలకు అవకాశం కల్పిస్తున్నారని చెప్పారు. వారు చరిత్రలో గుర్తుండి పోతారని చెప్పారు.

అకాల వర్షాలకు నీరు చేరిన నివాసాల సందర్శన

నవతెలంగాణ-బంజారాహిల్స్



అకాల వర్షాలకు ఉరువలేరు లోతట్టు ప్రాంతాలైన నివాసాల్లో నీరు చేరడంతో ఆ నివాసాలను వెంకటేశ్వర కాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నే కవితా రెడ్డి శుక్రవారం అధికారులతో కలిసి పనులను పరిశీలించి సకాలంలో ఆ పనులను పూర్తి చేయాలని తెలియజేస్తూ నష్టం వాటిని నివాసాలకు తాత్కాలిక సహకారాన్ని ఆమె అందజేశారు.

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలసిన దుండిగల్ సీఐ



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా బాధ్యతలు తీసుకున్న రామ కృష్ణ శుక్రవారం శంభీపూర్ రాజు కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ రామ కృష్ణకు ఎమ్మెల్సీ శుభాకాంక్షలు తెలిపారు.

నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే చర్యలు.

- కార్పొరేటర్ కొలుకుల జగన్



నవతెలంగాణ జగద్గిరిగుట్ట.

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే చర్యలు తప్పవని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ కాంట్రాక్టర్లను హెచ్చరించారు. డివిజన్ పరిధి శ్రీనివాస్ నగర్ లో కోటి రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ప్రధాన సిసి రోడ్డు ,స్మశాన వాటిక పనులను స్థానికులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రజల సహాయ సహకారాలతో సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు . డివిజన్లో అభివద్ధి విషయంలో ఇక్కడ రాజీ పడకుండా పార్టీలకతీతంగా పూర్తి చేస్తున్నామన్నారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి వస్తే వీలైనంత త్వరగా పూర్తి చేస్తారని హామీ ఇచ్చారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బస్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం



- మంత్రి మల్లారెడ్డి
- రూ.2.70కోట్ల నిధులతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన,
- జిల్లా మార్కెట్ కార్యాలయ భవనానికి శంకుస్థాపన,
- పీఏసీఎస్ కార్యలయం, గోడాన్స్, షాంపింగ్ కాంప్లెక్స్, గోల్డ్ లాకర్ ప్రారంభం

నవతెలంగాణ: మేడ్చల్

అకాల వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన జిల్లా జడ్పీ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డితో కలిసి మేడ్చల్ లో పర్యటించి పలు అభివద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.ఇందులో భాగంగా మండల పరిధిలోని గౌడవెల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గుండ్లపోచంపల్లి నుండి గౌడవెల్లి వరకు రూ.2.70కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో రూ.2.40కోట్ల నిధుల వ్యయంతో జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం,కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.మేడ్చల్ పట్టణంలో రూ.66లక్షల నిధులతో నిర్మాణం చేపట్టిన ప్రైమరీ అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ కార్యలయం,గోడాన్స్, షాంపింగ్ కాంప్లెక్స్,గోల్డ్ లాకర్ లతో పాటు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అభివద్ధి పథంలో దూసుకెళ్తూ సంక్షేమ కార్యక్రమాలు జరుగుతుంటే అకాల వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడానికి సీఎం కేసీఆర్ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి,జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్,వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,రైతు బంధు జిల్లా అధ్యక్షుడు నందారెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ రణదీప్ రెడ్డి, ఎంపీపీ రజిత రాజా మల్లారెడ్డి,జడ్పీటీసీ శైలజ విజయా నందారెడ్డి,మున్సిపాలిటీ చైర్ పర్సన్ లు లక్ష్మీశ్రీనివాస్ రెడ్డి,మర్రి దీపిక నర్సింహా రెడ్డి,వైస్ చైర్మన్,ప్రభాకర్,కౌన్సిలర్లు,ఎంపీటీసీలు,సర్పంచ్,డైరక్టరులు,కోఆప్షన్,సభ్యులు,అధికారులు,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్,మున్సిపాలిటీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం

- ముద్దపురం మదన్ గౌడ్



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తామని శ్రమశక్తి అవార్డు గ్రహీత, స్వర్ణ కంకణ సన్మాన గ్రహీత, బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర నేత, ముద్దపురం మదన్ గౌడ్ అన్నారు.ప్రపంచ కార్మిక దినోత్సవ నేపథ్యంలో శుక్రవారం షాపు నగర్ లోని తన కార్యాలయంలో ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, షాపూర్ నగర్ లోని తన నివాసంలో ఉంటూ కార్మిక నాయకుడిగా గత మూడు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్నానని చెప్పారు. జీడిమెట్ల, గాంధీనగర్ బాలనగర్ పారిశ్రామిక వడలలోని చాలా పరిశ్రమలలో తాను కార్మిక నాయకుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ... పరిశ్రమలలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి ఆపదలో ఉన్న సమయంలో ప్రత్యక్షంగా పాల్గొని చేయూత అందించి ఆ కార్మికుడి కార్మిక కుటుంబానికి పూర్తి సహాయ సహకారాలు అందించడమే తన జీవిత లక్ష్యం అన్నారు.

రెడ్డీస్ ల్యాబ్ లో నాయిని నరసింహారెడ్డి పై గెలుపు:

కార్మిక నాయకుడు ముద్దపురం మదన గౌడ్ ప్రస్థానం గత 30 సంవత్సరాల క్రితం అప్పటి జనత దళ్ పార్టీ ఎమ్మెల్యే నాయిని నరసింహారెడ్డి పై మొదటిసారి" డాక్టర్ రెడ్డిస్ " లేబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నందు యూనియన్ ఎన్నికలలో పోటీ చేసి ఘన విజయం సాధించడంతో కార్మిక నాయకుడిగా ప్రస్థానం మొదలైంది.అదేవిధంగా షాపూర్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడి నేడు జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల స్థాయికి తీసుకురావడంతో విద్యా కమిటీ చైర్మన్ గా ఎన్నలేని సేవలు అందించడం జరిగింది.ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని భావనతో 21 సంవత్సరాల క్రితం సూరారం శివాలయ నగర్ లో శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయ నిర్మించారు. ప్రస్తుతం జీడిమడ్ల గాంధీ నగర్ బాలనగర్ చాలా కంపెనీలలో నాయకత్వం వహించడం జరుగుతుంది. కార్మికులకు సేవ చేసినందుకు 2003లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శ్రమశక్తి అవార్డు ఇవ్వడం జరిగింది. 2012లో దక్షిణ కొరియాలో జరిగిన అంతర్జాతీయ కార్మికుల సదస్సులో భారత్ తరపున కేంద్ర కార్మిక శాఖ, ప్రధాన కార్యదర్శి వసుంధర శర్మ తో కలిసి ముద్దాపురం మదన్ గౌడ్ 11 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు వేతన ఒప్పందం చేసిన సందర్భంగా జీడిమెట్ల లోని పోరస్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కార్మికులందరూ కలిసి స్వర్ణ కంకణం తొడిగి సన్మానించడం జరిగింది.కరోనా సమయంలో కార్మికులకు సేవలందించినందుకు చెన్నై సంస్థ " గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ "వారు అవార్డు అందించడం జరిగింది. ఆ రోజుల్లో ఐఎన్టీయూసీ కార్మిక నాయకుడిగా ఉన్నప్పటికీ కార్మికులకు సేవ చేయడం గుర్తించి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో అప్పటి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్.లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఉత్తమ కార్మిక నాయకుడిగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రస్తుతం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొనడం జరిగింది. కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం ప్రతిదినం అనుక్షణం పోరాడుతూ... కార్మికుల సంక్షేమానికి నిరంతరం కషి చేస్తూ కార్మికుల ఆనందమే తన ఆనందంగా జీవిస్తూ... జీవితాన్ని కొనసాగిస్తున్నారు..

- మే డే ను విజయవంతం చేయాలి : మేడే 1వ తేదీ నా ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం 10 గంటలకు షాపూర్ నగర్ లోని శ్రమశక్తి కూలి సంఘం అడ్డా వద్ద కంపెనీల కార్మికులతో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభను కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



చారిత్రాత్మక కట్టడాలు నిర్మించేందుకు ముందుకు రావడం అదష్టం



- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు

నవ తెలంగాణ, కేపీహెచ్బీ : చరిత్రలో నిలిచిపోయే అనేక చరిత్రత్మక కట్టడాలు నిర్మించేందుకు ముందుకు రావడం మన అదష్టమని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు అన్నారు. కూకట్ పల్లిలోని ఉదా సీన్ మఠం వారు మే 5 వ తేదీన జరగబోవు సంత్ నివాస్, వేద పాఠశాల, యజ్ఞశాల , గోశాల భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమాలకు సంబంధించి పనులను శుక్రవారం ఆయనతో పాటు మఠానికి సంబంధించిన రామకష్ణ పాల్గొని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉదాసీన్ మఠం వారు కూకట్ పల్లి లోని 540 ఎకరాల విస్తీర్ణం లో గల స్థలంలో ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహించడానికి పూనుకున్నారన్నారు. చరిత్రలో నిలిచిపోయే దేవాలయాలు, యోగశాలలు, అనాథ పిల్లలకు విద్యను అందించే విద్యాలయాలు, పార్కులు అనేక చరిత్రత్మక కట్టడాలు నిర్మించేందుకు ముందుకు రావడం మన అదష్టమని, ఇది ఒక చరిత్ర లిఖించబోతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ హైదరాబాదు వచ్చిన వారు ఈ ప్రాంతాన్ని సందర్శించకుండా వెళ్లలేరని తెలిపారు. ఒక అత్యద్భుత ఆధ్యాత్మిక కేంద్రంగా కూకట్ పల్లి నిలుస్తుందని అనడంలో సందేహం లేదని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, సిఐ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడలలో రాణించాలి : ఎమ్మెల్యే మాధవరం

నవతెలంగాణ, కేపీహెచ్బీ:

యువత క్రీడలలో రాణించాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధ వరం కష్ణారావు అన్నారు. శుక్రవారం బాలాజీ నగర్ లోని భువన విజయం గ్రౌండ్ వద్ద భువన విజయం క్రికెట్ లీగ్ 2023 ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యాన్ని పరిరక్షించడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని ప్రసాదిస్తాయన్నారు. యువత క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అంతర్జాతీయ స్థాయిలో దేశానికి మంచి గుర్తింపు తీసుకొచ్చేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు . క్రీడలను ప్రోత్సహించే విధంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో ఇప్పటికే అనేక పార్కులు, క్రీడా మైదానాలు, స్విమ్మింగ్ పూల్స్, షటిల్ కోర్ట్ నిర్మాణాలు చేపట్టామని ఇవన్నీ పిల్లలు, పెద్దలు అందరూ ఉపయోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. అనంతరం మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు క్రికెట్ ఆడారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి సరఫరాను మెరుగు పరుస్తాం : పండాల సతీష్ గౌడ్



నవ తెలంగాణ - బాలానగర్

కాలనీలలో ఉన్న సమస్యల పరిష్కార ధ్యేయమే కాలనీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం అని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండా ల సతీష్ గౌడ్ అన్నారు.శుక్రవారం డివిజన్ పరిధిలోని భరత్ నగర్ లోని శ్రీ పోచమ్మ ఆలయ గ్రౌండ్ లో జరిగిన కాలనీ కాంట్రాక్ట్ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో కలిసి కార్పొరేటర్ సతీష్ గౌడ్ కాలనీ, బస్తీల సమస్యలను జీహెచ్ఎంసీ అధికారులు, కాలనీవాసులతో ముఖాముఖి చర్చించి అడిగి తెలుసుకున్నారు. భరత్ నగర్ లో తాగునీటి ప్రెషర్ తక్కువ రావడంతో చివరలో ఉన్న వారికి కొన్ని కనెక్షన్స్ కి తాగునీరు సరిగా అందడం లేదని తెలిపారు. కాలనీ లో కొని వీధి దీపాల సమస్య , డ్రైనేజీ సమస్య మరియు నూతన రోడ్లు వేయాలని స్థానికులు కోరారు. అదేవిధంగా కాలనీలో స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడం వల్ల వాహనాలు అతివేగంగా రావడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయనితెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తక్షణమే డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని, ఎండలు అధికంగా ఉన్నందున త్రాగు నీటి సమస్య రాకుండాచూడాలని, కాలనీ, బస్తీలలో సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా చూడాలని అధికారులకు కోరారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్పెషల్ నోడల్ అధికారి రవి, ఏఈ పవన్ రెడ్డి, జలమండలి అధికారి రాజు, జలమండలి మేనేజర్ విలియమ్ ప్రకాష్, ట్రాఫిక్ ఎస్ఐ కష్ణ, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, కష్ణా రెడ్డి, నేత బిక్షపతి, సురేష్ నాయుడు, కష్ణయ్య, వేణు, శారద, ఉమా రాణి, పవన్ రెడ్డి, సాంబ శివా రెడ్డి, సోమయ్య మానిక్ రెడ్డి, పాస్టర్ సిమెన్స్, సీనియర్ సిటిజన్ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు విజ్ఞానాన్ని పెంపొందించాలి



నవతెలంగాణ-దుండిగల్

అంగన్వాడి కేంద్రంలో చిన్నారులను చేర్పించేందుకు విజ్ఞానానికి తొలిదశ మెట్టుగా భావించాలని , ప్రతి కుటుంబీకులు వారి చిన్నారులను స్కూలు చేర్పించక ముందే దగ్గరలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని సద్వినియోగపరు చుకోవాలని కౌన్సిలర్ రమా మాధవ రెడ్డి తెలిపారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని డి పోచంపల్లి పల్లి లో గల అంగన్వాడీ కేంద్రంలో 3 సం-6 సంల చిన్నారులకు ఇసిసిఇ ఎడ్యుకేషనల్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 6 వ వార్డు కౌన్సిలర్ రమ మాధవరెడ్డి, ఐసిడిఎస్ అధికారి అధికారి స్పందన హాజరై కౌన్సిలర్ చేతుల మీదుగా చిన్నారులకు అసెస్మెంట్ కార్డులు అందజేశారు. అనంతరం టీచర్ చిన్నారులకు నిత్యం విజ్ఞానాన్ని పెంపొందించే ప్రతిభ పాఠములు వారి ముందు ప్రదర్శించి ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ టి. రాధ, ఆయా చిన్నారులు, వారి తల్లులు పాల్గొన్నారు.

ఫేస్ బుక్ లో అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై ఫిర్యాదు



నవతెలంగాణ - జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ పై ఫేస్ బుక్ లో కొల్లూర్ బీరప్ప అనే అపరిచిత వ్యక్తి అనుచిత వ్యాఖ్యలు చేసాడు . దీంతో స్పందించిన డివిజన్ బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు రాయి విగ్నేష్ , స్థానిక బిఆర్ఎస్ నాయకుల తో కలిసి శుక్రవారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో కొల్లూర్ బీరప్ప పై ఫిర్యాదు చేశారు . సదరు వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఈ మేరకు ఎస్సై కష్ణయ్యకు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సోమయ్యనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు టి.యాదగిరి బి ఆర్ ఎస్ నాయకులు పి.మనోజ్ డి .సంపత్ రెడ్డి కే.నవీన్ లో పాల్గొన్న వారిలో ఉన్నారు.

లబ్దిదారులకు 'డబుల్' ఇండ్లు కేటాయించాలి



నవ తెలంగాణ ...దుండిగల్

డబల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్దిదారులకు కేటాయించాలంటూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని డబుల్ బెడ్ రూమ్ నివాసాల,బహదూర్ పల్లిలో బెడ్ రూమ్ ఇళ్ల దగ్గర మాజీ ఎమ్మెల్యే కునా శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అంతకు పోలీస్ లు ముందస్తు సమా చారంతో శ్రీశైలం గౌడ్ ను ఇంటి నుండి బయటికి రాకుండా నిర్బంధించినా చాకచక్యంగా వ్యవహరించి బయటకు వచ్చిన శ్రీశైలం గౌడ్ బహదూరపల్లి డబల్ బెడ్ రూమ్ ఇళ్లదగ్గర బిజెపి నాయకుల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు,బిజెపి కార్యకర్తలు,నాయకులు భారీగా తరలి రావడంతో పోలీస్ లు కార్యకర్తలను అదుపు చేయలేనిపరిస్థితి ఎదురయింది. చేసేది లేక డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించి, బీజేపీ నేతలు రాకుండా అడ్డుకున్నారు.జీడిమెట్ల పోలీసులు బహదూర్ పల్లి వద్ద కూన శ్రీశైలం గౌడ్ ని అరెస్ట్ చేసి శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వెయ్యి ఇండ్ల పట్టాలు,25 వేల ఇందిరమ్మ ఇండ్లు పేదలకు పంచామన్నారు.రెండుసార్లు గెలిచిన ఎమ్మెల్యే వివేక్ పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని,కట్టిన అరకొర ఇండ్లను పేదలకు పంచాలని నేను దీక్షకు పిలుపునిస్తే పోలీసులు అక్రమంగా అరెస్టు చేస్తున్నారన్నారు.పేదలకు ఇండ్లు ఇచ్చేంతవరకు నా పోరాటం ఆగదన్నారు.శ్రీశైలం గౌడ్ ను పోలీస్ లు అరెస్ట్ చేయడంతో కొంతమేర బహదూపల్లి లో ఉద్రిక్తవాతావరణం నెలకొంది. కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



శ్రీవారి ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి ఆదర్శనగర్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గురువారం సాయంత్రం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం తో పాటు స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ఆద్యంతం మహిళల, యువతుల, కోలాటాల మధ్య పురవీధుల్లో కన్నుల పండువగా కొనసాగింది. భక్తులకు ఎటువంటి సౌకర్యాలు కరగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు డీ. ఎన్ .శ్రీధర్ , ఉపాధ్యక్షులు మురళీధర్ శర్మ ప్రధాన కార్యదర్శి ఎం .ఇందిరా రెడ్డి ,సంయుక్త కార్యదర్శి. సత్యనారాయణ, కోశాధికారి. గంటి ఫణి శర్మ, డైరెక్టర్లు డాక్టర్ .పద్మ శ్రీధర్ ,జి.విజయలక్ష్మి, దుర్గా సుబ్బారావు, ఎం. రుక్మిణి , పాల్గొన్నారు . అనంతరం ఆదర్శనగర్ కోపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య, ఉపాధ్యక్షురాలు ఎం. దుర్గ, కార్యదర్శి వి. ఆంజనేయులు, కోశాధికారి కే .నాగభూషణం, డైరెక్టర్లు నాగదేశి రవికుమార్, పివిఎల్ నాంచారమ్మ ,ఎం. చంద్రశేఖర్, సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు, కోటేశ్వరరావు, నారాయణ, పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గెలిచినా ఓడినా ప్రజలకు సేవ చేస్తా

గుడిమెట్ల సురేష్ రెడ్డి

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్



సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని జీవన్ జ్యోతి నగర్ లో శుక్రవారం స్థానికులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఎన్నికలలో గెలిసినా, ఓడిన ప్రజలకు సేవ చేయడమే తన ఏకైక లక్ష్యం అన్నారు.జీవన్ జ్యోతి నగర్ లో ప్రతి గల్లి తిరుగుతూ... స్థానికులతో ఆప్యాయంగా పలకరిస్తూ... సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తన దష్టికి వచ్చిన సమస్యలను అధికారులతో మాట్లాడారు. కొత్త భూగర్భల కోసం ఎస్టిమేషన్ వేయించాలని చెప్పడం జరిగింది. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎలాంటి సమస్యనైనా తన దష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

జన జాతరను జయప్రదం చేయండి

- కేవీపీఎస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి నాగనిగళ్ళ బాలపీర్ .

నవతెలంగాణ-దుండిగల్

సమాజంలో రోజుకు పెరిగిపోతున్న అంతరాలు దోపిడీదారుల కుట్రలకు సబ్బండ కులాలు బలవుతున్నాయని మూఢనమ్మకాలు అజ్ఞానం వైపు ప్రజలను తీసుకెళ్తున్నారని విజ్ఞానం వైపు మళ్ళించడమే జన జాతర ఉద్దేశమని మేడ్చల్ జిల్లా కెవిపిఎస్ కార్యదర్శి బాలపీర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశం అభివద్ధి జరగాలన్న సమ సమాజం నిర్మాణం జరగాలన్న చదివే ప్రాధాన్యమని చదువులోని శాస్త్ర సాంకేతిక విజ్ఞానమే ప్రధానం తప్ప మూఢనమ్మకాలు జ్యోతిష్యాలు కావని వారు అన్నారు. చరిత్రని తుడిపి వేయాలని చూస్తున్న మనువాదులు చరిత్రలో కనుమరుగవడం ఖాయమని తెలిపారు తెలిపారు.ఏప్రిల్ 29న సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగు లింగంపల్లి పూలే అంబేద్కర్ జన జాతర కు ముఖ్య అతిథులుగా పలువురు ఎమ్మెల్యే లు, ప్రొఫెసర్లు, వాగ్దేయ కళాకారులు తో పాటు తప్పెట్ల స్కైలాబ్ బాబు హాజరై ప్రసంగిస్తారని కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని తెలిపారు. ఈ మేరకు కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జ్ బకరం శ్రీనివాస్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగాని జనార్ధన్ గౌడ్, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు మానుపాటి భిక్షమయ్య, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శినరసింహ, గీత కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





సీఎం, సహాయ నిధి పేద ప్రజలకు వరంలాంటిదని కౌన్సిలర్ ఉమా నాగరాజు అన్నారు.శుక్రవారం మేడ్చల్ మున్సిపల్ 16వ వార్డుకు చెందిన అజిత్ కు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కు 2లక్షల50వేల రూపాయలను చెక్కును మంత్రి మల్లారెడ్డితో కలిసి లబ్దిదారుడికి అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉమా నాగరాజు మాట్లాడుతూ సామాన్య ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ప్రయోజనకరంగా ఉంద న్నారు.గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ నేతృత్వంలో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. **నవతెలంగాణ-మేడ్చల్**



ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని వివిధ వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ,నాయకులు. కార్యకర్తలు సమస్యలపై ఎమ్మెల్సీ కార్యాలయంలో శుక్రవారం కలిసి ఎమ్మెల్సీ తో సమస్యలు తెలియపరిచారు..

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్



వివేకానంద నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు వడ్డేపల్లి రాజేశ్వం రావు ఆధ్వర్యంలో, కాలనీ ప్రజల భద్రతను మరింత పటిష్టం చేయడానికి, కాలనీ లో 220 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ రోజా దేవి హాజరై సి సి కెమెరాలను ప్రారం భించారు, ఏ సి పి చంద్రశేఖర్,కూకట్ పల్లి సీఐ సురేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కూకట్పల్లి

ఎట్టకేలకు ఎఫ్‌ఐఆర్

- బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్‌పై కేసు నమోదు
- సుప్రీంకోర్టు ఆదేశాలతో ఢిల్లీ పోలీసుల్లో కదలిక
- మే 4న కేసు పురోగతిపై సుప్రీంకోర్టు విచారణ

నవతెలంగాణ-న్యూఢిల్లీ



భారతీయ జనతా పార్టీ (బిజెపి) పార్లమెంట్ సభ్యుడు, భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఎట్టకేలకు ఎఫ్‌ఐఆర్ నమోదైంది. ఆరుసార్లు లోక్‌సభ సభ్యుడు, 40 వరకు క్రిమినల్ కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణల ఆధారంగా ఢిల్లీ పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. భారత రెజ్లర్లు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను శుక్రవారం విచారించిన సుప్రీంకోర్టు.. బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలతో బిజెపి ఎంపీపై కేసు నమోదు చేసేందుకు ఢిల్లీ పోలీసులు అంగీకారం తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం సుప్రీంకోర్టు ఆదేశించగా.. ఢిల్లీ పోలీసులు శుక్రవారం సాయంత్రం ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు.



సుప్రీం పర్యవేక్షణ! : భారత రెజ్లింగ్ క్రీడాకారుల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఢిల్లీ పోలీసుల తరఫున ది సోలిసిటర్ జనరల్ (ఎస్‌జి) తుషార్ మెహతా ధర్మాసనం ముందు హాజరయ్యారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ నరసింహలతో కూడిన ద్వి సభ్య ధర్మాసనం రెజ్లర్ల పిటిషన్‌ను విచారించింది. ఓ మైనర్ సహా ఏడుగురు మహిళా రెజ్లర్లు లైంగిక వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేసినా, ఇప్పటివరకు ఎఫ్‌ఐఆర్ నమోదు కాలేదు. బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై చట్టపర చర్యలు తీసుకునేందుకు వీలుగా ధర్మాసనం పోలీసులను ఆదేశించాలని కపిల్ సిబల్ కోరారు. 'బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు బెయిల్‌కు వీలులేని నేరంగా ఢిల్లీ పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. బ్రిజ్ భూషణ్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారని' ఎస్‌జి తుషార్ మెహతా తెలిపారు. ఈ కేసు విచారణను సుప్రీంకోర్టు పర్యవేక్షించాలని కపిల్ సిబల్ కోరగా.. ఆ సంగతి ఢిల్లీ పోలీసులకు వదిలేయాలని ఎస్‌జి వాదించారు. మే 4 న కేసు పురోగతి సమీక్షిస్తామని, విచారణ నివేదికతో వచ్చే శుక్రవారం సిద్ధంగా ఉండాలని ధర్మాసనం ఢిల్లీ పోలీసులను ఆదేశించింది. పిటిషనులో పేర్కొన్న మైనర్ రెజ్లర్, ఇతర ఆరుగురు రెజ్లర్ల పేర్లను గోప్యంగా ఉంచాలని ఢిల్లీ పోలీసు కమిషనర్ సంజయ్ అరోరాను సుప్రీంకోర్టు ఆదేశించింది.

భద్రత కల్పించండి : బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలో పిటిషను దాఖలు చేసిన వారికి పూర్తి రక్షణ కల్పించాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ ఆదేశించారు. మైనర్ రెజ్లర్‌కు తక్షణమే పూర్తి భద్రత ఇవ్వండి. పిటిషనులోని మరో ఆరుగురు రెజ్లర్లకు ఉన్న ముప్పుపై ఓ అవగాహనకు వచ్చి తగు విధంగా భద్రత కల్పించాలని పోలీసులను ప్రధాన న్యాయమూర్తి ఆదేశించారు. బ్రిజ్ భూషణ్ కేసును స్వయంగా పర్యవేక్షించాలని సుప్రీంకోర్టును కపిల్ సిబల్ కోరగా.. అందుకు ఎస్‌జి తుషార్ మెహతా విభేదించారు. 'ఆర్టికల్ 32 ప్రకారం ప్రతి కేసులోనూ సుప్రీంకోర్టును ఆశ్రయించటం, విచారణకు రిటైర్డ్ న్యాయమూర్తి పర్యవేక్షణ కోరటం పరిపాటిగా మారింది. న్యాయస్థానం పర్యవేక్షణకు వ్యతిరేకం కాదు. కానీ ఇతర మార్గాలు ఉన్నప్పటికీ ప్రతి కేసులోనూ ఇలా కోరటం అలవాటైందని' తుషార్ మెహతా వాదించారు. 'బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఐపీసీ 302 (బెయిల్‌కు ఆస్కారం లేని) సహా ఇతర సెక్షన్ల కింద 40 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ కేసుల్లో పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. లైంగిక వేధింపులపై తొలుత పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని' కపిల్ సిబల్ గుర్తు చేశారు. అయితే, మే 4న ఈ కేసు విచారణ పురోగతిని సుప్రీంకోర్టు ముందుంచాలని ఢిల్లీ పోలీసులను ప్రధాన న్యాయమూర్తి ఆదేశించారు. దీంతో ఎఫ్‌ఐఆర్ నమోదుతో ఢిల్లీ పోలీసులు చేతులు దులుపుకునే పరిస్థితి లేకుండా పోయింది.



'రెజ్లర్లు ఒలింపిక్ పతకాలు సాధించి దేశానికి వన్నె తెచ్చినప్పుడు మనం అందరు సంబురం చేసుకున్నాం. ఇప్పుడు రెజ్లర్ల న్యాయ పోరాటంలో అండగా నిలబడి మద్దతు తెలుపుదాం. డబ్ల్యూఎఫ్ఐ చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలను పారదర్శకంగా విచారణ జరిపి, న్యాయం జరిగేలా చూడాలి'
- కెటిఆర్, రాష్ట్ర మంత్రి



జంతర్‌మంతర్ వద్ద మీడియాతో మాట్లాడుతున్న రెజ్లర్లు బజరంగ్, వినేశ్, సాక్షి

పోలీసులపై నమ్మకం లేదు

- బ్రిజ్‌భూషణ్‌ను జైలుకు పంపే వరకు పోరాటం
- నిరసన దీక్ష కొనసాగించిన మల్లయోధులు

నవతెలంగాణ-న్యూఢిల్లీ

భారతీయ జనతా పార్టీ (బిజెపి)ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదు మా లక్ష్యం కాదు. లైంగిక వేధింపులకు పాల్పడి, బెదిరింపులకు దిగుతున్న బిజెపి ఎంపీని జైలు పాలు చేయటమే మా లక్ష్యం. బ్రిజ్‌భూషణ్ జైలుకు వెళ్లే వరకు పోరాటం ఆగదు' అని జంతర్ మంతర్ వద్ద రెజ్లింగ్ క్రీడాకారులు ప్రకటించారు. శుక్రవారం సుప్రీంకోర్టులో రెజ్లర్ల పిటిషను విచారణకు రాగా బ్రిజ్‌భూషణ్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదుకు ఢిల్లీ పోలీసులను అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. న్యాయస్థానం ఆదేశాల అనంతరం జంతర్ మంతర్ వద్ద దీక్షా స్థలిలో రెజ్లర్లు సాక్షి మాలిక్, వినేశ్ ఫోగట్, బజరంగ్ పూనియాలు మీడియాతో మాట్లాడుతూ ఢిల్లీ పోలీసులపై (ఢిల్లీ పోలీసు యంత్రాంగం కేంద్ర హోం శాఖ ఆధీనంలో పని చేస్తుంది) విశ్వాసం కోల్పోయామని వ్యాఖ్యానించారు.

'ఢిల్లీ పోలీసులపై మాకు నమ్మకం లేదు. జంతర్ మంతర్ వద్ద ఆరు రోజులుగా కూర్చున్నాం. అయినా, బ్రిజ్ భూషణ్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయలేదు. అంత సులువుగా ఢిల్లీ పోలీసులను విశ్వసించం. బిజెపి ఎంపీని జైలుకు పంపించాలని ఇప్పటికీ డిమాండ్ చేస్తున్నాం. క్రీడా సంఘాల్లోనే కాదు పార్లమెంట్ సహా ఇతర పదవుల నుంచి బ్రిజ్‌భూషణ్‌ను తొలగించాలని ప్రధాని మోడిని కోరుతున్నాం. అధికార దుర్వినియోగానికి బ్రిజ్‌భూషణ్ పరాకాష్ఠ. సుప్రీంకోర్టుపై పూర్తి విశ్వాసం ఉంచాం. ఇక నుంచి లైంగిక వేధింపుల అంశంలో ఆధారాలను నేరుగా సుప్రీంకోర్టుకే అందజేస్తాం. బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌కు అనుకూలంగా, బలహీనంగా ఎఫ్‌ఐఆర్ నమోదు చేసేందుకు సైతం ఢిల్లీ పోలీసులు వెనుకాడరనే సందేహం ఉందని' మీడియాతో మల్లయోధులు తెలిపారు.



దీక్ష స్థలి వద్ద బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్ నేర చరిత్ర చిట్టా (కేసుల వివరాలు) ప్రదర్శన

మల్లయోధులకు మద్దతు





జంతర్‌మంతర్ వద్ద రెజ్లర్ల నిరసన క్రమశిక్షణ ఉల్లంఘన, దేశ ప్రతిష్టకు భంగకరమని భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధ్యక్షురాలు పి.టి ఉష తీవ్ర వ్యాఖ్యలు చేయగా.. మరోవైపు క్రీడా సమాజం నుంచి మల్లయోధులకు మద్దతు వెల్లువెత్తింది. బిజెపి ఎంపీకి అనుకూల వ్యాఖ్యలతో పి.టి ఉష స్థాయికి తగ్గించుకోగా.. న్యాయ పోరాటం చేస్తున్న మల్లయోధులకు మద్దతు ఇచ్చిన ఇతర క్రీడాకారులు బాధ్యతను చాటుకున్నారు. భారత స్టార్ అథ్లెట్, ఒలింపిక్ గోల్డ్ మెడలిస్ట్ నీరజ్ చోప్రా రెజ్లర్లకు మద్దతుగా సోషల్ మీడియాలో స్పందించాడు. 'అథ్లెట్లు రోడ్డు మీదకు వచ్చి న్యాయం కోసం పోరాటం చేయటం బాధగా ఉంది. దేశానికి ప్రాతినిథ్యం వహించటం కోసం, దేశం గర్వపడే ప్రదర్శన చేయటం కోసం అథ్లెట్లు ఎంతగానో కష్టపడతారు. అటువంటి అథ్లెట్లను కాపాడుకోవటం మన అందరి గౌరవం, బాధ్యత. రెజ్లర్లకు ఇలా జరిగి ఉండాల్సింది కాదు' అని నీరజ్ చోప్రా అన్నాడు. బీజింగ్ ఒలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్, దిగ్గజ షూటర్ అభినవ్ బింద్రా సైతం రెజ్లర్లకు మద్దతు పలికాడు. టెన్నిస్ లెజెండ్ సానియా మీర్జా, క్రికెట్ దిగ్గజాలు కపిల్‌దేవ్, వీరేందర్ సెహ్వాగ్, హర్భజన్ సింగ్, బాక్సింగ్ స్టార్ నిఖత్ జరీన్, హాకీ స్టార్ రాణి రాంపాల్, మాజీ క్రికెటర్, మాజీ మంత్రి నవజోత్ సింగ్ సిద్ధు సహా పలువురు క్రీడాకారులు సోషల్ మీడియా వేదికగా రెజ్లర్లకు మద్దతు పలికారు.



లక్నో సూపర్‌జెయింట్స్ 257/5

- దంచికొట్టిన మేయర్స్, బదాని, స్టోయినిస్, పూరన్
- పంజాబ్ కింగ్స్‌పై లక్నో భారీ విజయం

నవతెలంగాణ-మొహాలి



లక్నో సూపర్‌జెయింట్స్ సూపర్ వేగంతో పరుగులు పిండుకుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలోనే రెండో అత్యధిక స్కోరు సాధించింది. 2013లో రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ బాదిన 263/5 రికార్డు స్కోరుకు 5 పరుగుల దూరంలో నిలిచింది. పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్‌జెయింట్స్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 257 పరుగులు చేసింది. కైల్ మేయర్స్ (54, 24 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సులు), ఆయుశ్ బదాని (43, 24 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సులు) భారీ స్కోరుకు గట్టి పునాది వేయగా.. మార్కస్ స్టోయినిస్ (72, 40 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సులు), నికోలస్ పూరన్ (45, 19 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) రికార్డు స్కోరు అందించారు. రికార్డు ఛేదనలో పంజాబ్ కింగ్స్ 19.5 ఓవర్లలో 201 పరుగులకు కుప్పకూలింది. 56 పరుగుల తేడాతో లక్నో ఘన విజయం సాధించింది.

దంచికొట్టారు : కెప్టెన్ కెఎల్ రాహుల్ (12) త్వరగా నిష్క్రమించినా.. ఆయుశ్ బదాని (43)తో కలిసి ఓపెనర్ కైల్ మేయర్స్ (54) దండెత్తాడు. ఆరు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 20 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించాడు మేయర్స్. మూడు సిక్సర్లు, మూడు ఫోర్లతో బదాని సైతం పోటాపోటీగా బాదాడు. బదాని, మేయర్స్ బాదుడుకు 7.4 ఓవర్లలోనే లక్నో 100 పరుగుల మార్క్ దాటింది. మార్కస్ స్టోయినిస్ (72), నికోలస్ పూరన్ (45) పంజాబ్ బౌలర్లకు చుక్కలు చూపించారు. స్టోయినిస్ సిక్సర్లు, ఫోర్లతో దండయాత్ర చేయగా.. నికోలస్ పూరన్ సహజశైలికి భిన్నంగా బౌండరీలతోనే విశ్వరూపం దాల్చాడు. స్టోయినిస్ 31 బంతుల్లో అర్థ సెంచరీ సాధించినా.. ఆ తర్వాత మెరుపు వేగం అందుకున్నాడు. 15.5 ఓవర్లలో 200, 19.2 ఓవర్లలో 250 పరుగుల మార్క్ దాటిన లక్నో.. ఐపీఎల్ రికార్డు స్కోరు బద్దలు కొట్టేలా కనిపించింది. 14 సిక్సర్లు, 27 ఫోర్లతో 192 పరుగులు పిండుకున్న లక్నో సూపర్‌జెయింట్స్.. ఈ సీజన్లో అత్యధిక స్కోరు రికార్డు సొంతం చేసుకుంది. పంజాబ్ స్పిన్నర్ రాహుల్ చాహర్ (0/29) ఆకట్టుకున్నాడు.

సెమీస్‌లో సాత్విక్, చిరాగ్

- ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్



దుబాయ్ : భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్స్ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి మరో మెరుపు ప్రదర్శన చేశాడు. మూడో సీడ్ ఇండోనేషియా జోడీ మహ్మద్ ఆశాన్, హెంద్రా సెటివన్‌లపై వరుస గేముల్లో గెలుపొంది ఆసియా చాంపియన్‌షిప్స్ సెమీఫైనల్లోకి అడుగుపెట్టారు. శుక్రవారం జరిగిన మెన్స్ డబుల్స్ క్వార్టర్‌ఫైనల్లో 21-11, 21-12తో 30 నిమిషాల లోపే భారత జోడీ విజయం సాధించింది. ఒలింపిక్ మెడలిస్ట్ పి.వి సింధు, హెచ్.ఎస్ ప్రణయ్ క్వార్టర్స్ నుంచే నిష్క్రమించారు. మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో పి.వి సింధు 21-18తో తొలి గేమ్ నెగ్గినా.. 5-21, 9-21తో కొరియా షట్లర్ యంగ్‌కు తలొంచింది. మెన్స్ సింగిల్స్‌లో ప్రణయ్ 11-21, 9-13తో వెనుకంజలో నిలువగా.. గాయంతో పోటీ నుంచి తప్పుకున్నాడు. దీంతో జపాన్ షట్లర్ నేరుగా సెమీఫైనల్ బెర్త్ సొంతం చేసుకున్నాడు.

నవచిత్రం



ఆండ్రియా

సైంధవ్‌లో జాస్మిన్‌గా..

వెంకటేష్ నటిస్తున్న తన 75వ చిత్రం 'సైంధవ్'. శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. బాలీవుడ్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్ధిక్ ఈ చిత్రంతో టాలీవుడ్‌లోకి అరంగేట్రం చేస్తున్నారు. మనోజ్ఞ పాత్రలో శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్‌గా నటిస్తుండగా, ఇటీవలె రుహాని శర్మ పాత్రను డాక్టర్ రేణుగా పరిచయం చేశారు. తాజాగా శుక్రవారం ఈ సినిమాలో మరో కీలక పాత్రను పరిచయం చేశారు మేకర్స్. బ్యూటీఫుల్ అండ్ టాలెంటెడ్ ఆండ్రియా జెర్మియా ఈ చిత్రంలో జాస్మిన్ పాత్రలో నటిస్తున్నారు. బ్లాక్ అండ్ బ్లాక్ అవుట్ ఫిట్‌తో చేతిలో తుపాకీతో ఇంటెన్స్ లుక్‌తో కనిపించింది ఆండ్రియా. పోస్టర్‌లో స్పోర్ట్స్ బైక్ బాగా హైలెట్ అవుతోంది. ప్రధాన తారాగణం పాల్గొంటున్న 'సైంధవ్' షూటింగ్ ప్రస్తుతం వైజాగ్‌లో శరవేగంగా జరుగుతోంది. పాన్ ఇండియా చిత్రంగా దీన్ని దక్షిణాది భాషలు, హిందీలో డిసెంబర్ 22న క్రిస్మస్ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ చిత్రానికి సహ నిర్మాత: కిషోర్ తాళ్లూరు, డీవోపీ: ఎస్.మణికందన్, ఎడిటర్: గ్యారీ బిహెచ్.

అద్భుతమైన ప్రేమకథ..

వైవిధ్యమైన చిత్రాలతో ముఖ్యంగా విమెన్ సెంట్రిక్ మూవీస్‌తోనూ అగ్ర కథానాయిక సమంత అందర్నీ ఆకట్టుకుంటోంది. రీసెంట్‌గా వచ్చిన 'యశోద, శాకుంతలం' చిత్రాల్లోని నటనతోనూ మెప్పించింది. త్వరలోనే 'ఖుషీ' చిత్రంతో ఆమె ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. గత ఏడాదే రావాల్సిన ఈ సినిమా సమంత అనారోగ్య సమస్యల వల్ల ఆలస్యమైంది. విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తోన్న ఈ చిత్రానికి శివ నిర్వాణ దర్శకుడు. మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. సమంత బర్త్ డే సందర్భంగా ఈ చిత్రం నుంచి కొత్త పోస్టర్ విడుదల చేసింది మూవీ టీమ్. చూడగానే ఆకట్టుకునేలా ఉన్న ఈ స్టిల్‌లో సమంత ఐడి కార్డ్ వేసుకుని ఏదో సాఫ్ట్ వేర్ ఆఫీస్‌లోకి వెళుతున్నట్టుగా ఉంది.

తన లుక్ బర్త్ డే మూడ్‌కు తగ్గట్టుగా చాలా జాయ్ ఫుల్‌గా కనిపిస్తోంది. ప్రస్తుతం చివరి షెడ్యూల్ చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని ఈ యేడాది సెప్టెంబర్ 1న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు. 'నిన్ను కోరి, మజిలీ' వంటి అందమైన సకుటుంబ ప్రేమ కథల్ని తెరకెక్కించిన శివ నిర్వాణ మరోసారి సిల్వర్ స్క్రీన్ పై మరో అద్భుతమైన ప్రేమకథని చూపించబోతున్నారు. గతంలో 'మహానటి' చిత్రంలో విజయ్, సమంత కలిసి నటించారు. ఈ చిత్రంలో ఈ జంట పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా రాబోతోంది. కశ్మీర్‌తో పాటు ఎన్నో అందమైన లొకేషన్స్‌లో చిత్రీకరణ జరుపుకున్న ఈ చిత్రంతో విజయ్ దేవరకొండ - సమంత కాంబినేషన్ ప్రతి ఒక్కరి హృదయానికి హత్తుకునేలా, అద్భుతమైన ప్రేమకథ ఇది అని చిత్ర బృందం తెలిపింది.



సమంత

పవర్‌ఫుల్ సాంగ్

'నాంది'తో వంటి విజయవంతమైన చిత్రాన్ని అందించిన అల్లరి నరేష్, విజయ్ కనకమేడల కాంబినేషన్‌లో మరో యూనిక్, ఇంటెన్స్ మూవీ 'ఉగ్రం' రానుంది. శుక్రవారం ఈ చిత్ర టైటిల్ సాంగ్‌ని విడుదల



అల్లరి నరేష్

చేశారు మేకర్స్. శ్రీచరణ్ పాకాల ఈ టైటిల్ ట్రాక్‌ని హైలీ పవర్ ఫుల్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. గూస్ బంప్స్ తెప్పించే ఎమోషన్‌తో ఈ పాటని స్కోర్ చేసి స్వయంగా ఆలపించారు. చైతన్య ప్రసాద్ ఈ పాటకు పవర్ ఫుల్ లిరిక్స్ అందించారు. టైటిల్ ట్రాక్ నరేష్ ఉగ్రరూపాన్ని ప్రజెంట్ చేసింది. పాటలో కనిపించిన విజువల్స్ ఇంటెన్సివ్, గ్రిప్పింగ్, స్టన్నింగ్‌గా ఉన్నాయి. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మించారు. తూమ్ వెంకట్ కథ అందించగా, అబ్బూరి రవి డైలాగ్స్ రాశారు. వేసవి కానుకగా మే 5న ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది.
అల్లరి నరేష్, మిర్నా మీనన జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: విజయ్ కనకమేడల, డీవోపీ: సిద్, ఎడిటర్: ఛోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: బ్రహ్మ కడలి.

భిన్న కథతో భోగి

పీసీ క్రియేషన్స్ పతాకంపై ప్రదీప్ చంద్ర నిర్మాతగా వరుణ్.కె దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'భోగి'. సస్పెన్స్ కథాంశంతో, యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని నిర్మాణానంతర కార్యక్రమాలను శరవేగంగా జరుపుకుంటోంది. త్వరలో విడుదలకు సిద్ధం అవుతున్న ఈ చిత్ర ఫస్ట్ లుక్‌ను హీరోయిన్ హెబ్బా పటేల్, నిర్మాత డీఎస్‌రావు, నటులు, దర్శకుడు అవసరాల శ్రీనివాస్ విడుదల చేశారు.
ఈ సందర్భంగా డైరెక్టర్ వరుణ్ మాట్లాడుతూ,'ఈ రోజుల్లో మహిళలు ఎదుర్కొంటున్న సంఘటలను వివరిస్తూ, సున్నితమైన అంశాలను నలుగురు మహిళలు ఏ విధంగా ఎదుర్కొన్నారు అనే థ్రిల్లర్ కథాంశంతో ఈ చిత్రాన్ని రూపొందించాం' అని తెలిపారు.
'చిన్న చిత్రమైనా మంచి క్వాలిటీలో ఎక్కడా రాజీ పడకుండా నిర్మించాం. ఒక మంచి చిత్రాన్ని చూసిన అనుభూతిని మీకు తప్పకుండా ఈ చిత్రం కలిగిస్తుంది. అతి త్వరలో ట్రైలర్‌ను, ఆ తర్వాత చిత్రాన్ని విడుదల చేస్తాం' అని నిర్మాత ప్రదీప్ చంద్ర అన్నారు.
ప్రార్థన, రాజ్యలక్ష్మి, శృతి, సిరి సిద్దు సతీష్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: కారె సతీష్, సంగీతం: ప్రదీప్ చంద్ర, ఎడిటర్: సూర్య, సుహాస్ రాయుడు, సహ నిర్మాత: కేవీ కనకేశ్వర రావు, సాహిత్యం: స్వాతి కిరణ్, రాజేష్ లోకనాధం, అఫీషియల్ స్పాన్సర్ : లలిత జ్యూవెలరీస్.



'భోగి' చిత్ర ఫస్ట్‌లుక్ ఆవిష్కరణ దృశ్యం

వినోద భరితంగా మెన్ టూ..

నరేష్ అగస్త్య, బ్రహ్మాజీ, హర్ష చెముడు, సుదర్శన్, మౌర్య సిద్ధవరం, కౌశిక్ ఘంటశాల రియా సుమన్, ప్రియాంక శర్మ తదితరులు ప్రధాన తారాగణంగా నటిస్తున్న చిత్రం 'మెన్ టూ'. లాన్‌థ్రెన్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై శ్రీకాంత్ జి.రెడ్డి దర్శకత్వంలో మౌర్య సిద్ధవరం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.
ఈ చిత్రాన్ని మే 26న గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత మౌర్య సిద్ధవరం మాట్లాడుతూ, 'ఈ సినిమా ఫుల్ ఫన్ రైడర్‌లా ఉంటుంది. ఆడియెన్స్‌కు ఎంటర్‌టైన్మెంట్ పరంగా ఫుల్ మీల్స్‌లాంటి సినిమా. మంచి టీమ్ చేసిన ప్రయత్నమిది. ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. మే 26న థియేటర్స్‌లో మిమ్మల్ని పలకరించబోతున్నాం' అని అన్నారు.
'హ్యాష్ ట్యాగ్ మెన్స్ టూ సినిమాతో ఎవరినో బాధ పెట్టాలనే ఉద్దేశం లేదు. ఓ విషయాన్ని ఓ కోణంలోనే కాకుండా మరో కోణంలో కూడా చూడాలని చెబుతూ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా దీన్ని తెరకెక్కించాం. మగవాళ్ళతో ఆడవాళ్ళు ఎదుర్కొన్న సమస్యల మాదిరిగానే ఆడవాళ్ళ నుంచి మగవాళ్ళు ఎదుర్కొన్న సమస్యలను వినోదభరితంగా చూపించాం' అని చిత్ర దర్శకుడు శ్రీకాంత్ జి.రెడ్డి తెలిపారు. ఈ చిత్రానికి కో ప్రొడ్యూసర్: శ్రీమంత్ పాటూరి, దర్శకత్వం: శ్రీకాంత్ జి.రెడ్డి, మ్యూజిక్: ఎలిషా ప్రవీణ్, ఓషో వెంకట్, సినిమాటోగ్రఫీ: పి.సి.మౌళి, ఎడిటర్: కార్తీక్ ఉన్నవ, పాటలు, మాటలు: రాకేందు మౌళి, ఆర్ట్: చంద్రమౌళి.ఇ.



'మెన్ టూ' చిత్రంలోని ఒక దృశ్యం

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.